శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే నమః.

INTRODUCTION.

The author of this little booklet "Veda Vedanga chandrika" has sought to establish within a small compass in clear and readable Telugu, the main principles of the authority on which our Sacred Literature is based and their importance as a useful study in regulating life and conduct with the ideal of Sanatana Dharma. A book like this is most welcome at a time when the ancient Hindu Religion is once again on its trial and is assailed on all sides from within as well as without. The author is a reputed scholar and Pandit and has achieved his task remarkably well. Sanatana Dharma withstood bravely several tempests in the past and none could be more severe than the tornadoes of Jainism and Budhism and even Kapila Sankhya. The relentless logic of these faiths was refuted by the great sages of the past, like the Immortal Sankaracharya and others and the revealed text of the Vedas and the Upanishads stood vindicated in all its glory as the ultimate authority before the minds of all right-thinking men. A little deep reflection, unbiassed by passion or prejudice, on the ultimate Reality of things, cannot fail to carry that conviction to all thinking minds wherein all doubts stand dissolved and

Truth stands revealed in all its Native Effulgence. A reverent study of the ancient Scriptures with a course of life guided by faith and purity, are a necessary preparation for the reception of that Great Truth which can be imparted by the Guru alone. ఆచార్య వాఞ్ పురుషో వేద. The tendency nowadays is to decry Hinduism based on the Vedic and Sastraic texts and to attribute to it all the political, economic and other miseries from which the nation is sufferring; the Orthodox Brahmin as the follower and expounder of those Sacred writings goes in for a lot of unnecessary abuse from others on his devoted head. The socalled Slavery of the Country and even divine visitations like the recent devastating earthquake, are attributed to the Caste system, than which there could be no more mischievous or more sinful invention, in the eyes of the reformers, ever evolved out of the crafty brains of the priestly class. This is no place for the vindication of that system but mention must be made that sociological philosophers and thinkers are not wanting who bestow their unstinted and well-deserved praise on it. The attempts of the modern reformers are therefore chiefly guided towards subverting that system. Extravagant claims are made that reformers far outnumber the Sanatanists. Such ideas can be easily dispelled

by a little reflection that the Sanatanist is by Culture and Temperament not vociferous but seeks to carry on his life in an unobtrusive manner and unobstructed by others. Live and let live is his motto. Even the few of the Avarnas who attained the Sainthood; in India do not seem to have decried the caste system or repudiated the authority of the Vedas. The Metaphysical equality to be attained by the austere Yogin after severe course of penance and rigid discipline, transcending all duality and realising the Universal Self, is sought to be brought down to the plane of practical life by the reformers. Sanatana Dharma itself proclaims that for such an Avadhuta, an Atyasrami there is and need be no caste distinction or rigour of caste discipline. Only everyone cannot attain that position. The slightest touch of self or worldly desire will drag such a sage down. The essential divinity of human nature is recognised by that sastras but at the same time inequalities do exist as hard facts of worldly experience which can only be explained as due to Karma, with-out attributing partiality or prejudice to God in Creation. Even Biological Science recognises that it is the "Gene" which determines the character of the individual life. A mango seed produces a mango tree and if it can produce a different kind of tree, the pheno-

menon can only be described as magic or as the result of the inscru table Sakti of the Iswara. India alone is karma bhumi. The restrictions in our march towards the True Goal are therefore found here alone.

The upadhi is determined by the Karma and it has to be shed, if the Eternal Spirit should shine resplendent in its natural lustre. Fire exists in wood, stone, air and even in water (of the sea.) How difficult it is to extract it from such materials. It also exists in the earth and in the air. Its terrible manifestations in the shape of volcanoes and thunderstorms are experienced by the millions but how many can know and realise that fire is universal and that it exists in terrestial, atmospheric, and celestial, forms as taught in the Veda and that fire is the first among the Gods created by Prjapathi. Modern science following the Nebular theory recognises the fire element as the one out of which the sun, planets, stars etc have evolved and are evolving. అగ్నిందేవతానాంప్రథమం సమసృజత అగ్నిర్దేవానామవమః విష్ణుః పరమః తత్తేజో౽సృజత! తత్తేజ ఐక్షత. etc. The Karma Kanda is based on such religious philosophy, eg., ఆగ్నావైష్ణవ మేకాదశకపాలం నిర్వపతి అగ్నావిష్ణూసజోషసేమావర్ధంతు వాంగిరః ఆగ్నేయ మష్టాకపాలం, వైష్ణవం త్రికపాలం. For Agni 8 Kapalams and Vishnu three, total eleven, so

that between the two ends, the whole hierarchy may be embraced. The Karma Kanda and its relation to the Jnana Kanda is too vast a subject, to be touched upon here. All that need be said is that our ancient Scriptures and institutions deserve a reverant and careful study, not only by individuals but learned associations of Scholars with varied learning, to verify and realise those Eternal Truths. Human reason and Judgment however high and eminent cannot be free from those infirmities errors, and Himalayan blunders, to which it is naturally subject and the ultimate refuge the haven of peace and bliss, must be sought in the Revealed Text. తమేవం విద్వానమృత ఇహభవతి. నాన్యః పంథా అయనాయ విద్యతే This has been clearly emphasised in the Brahmasutra. "తర్కాప్రతిష్ఠానాత్" and the commentaries thereon. Such an insistance is not to dwarf or enslave the individual intellect or judgement as many may eroneously think, but to guide it in its methods of highest reasoning so as to gain the conviction, born of direct realisation, attuning our thoughts with those of the Shining Ones who have gone before and became One with the Enternal Light. If our boys are made to study such books early and imbibe the habits of thought embodied therein, the spectacle of a soulless and denationalised education will not be their heritage ; and

a vigorous nnd youthful generation proud of its past confident of the present and hopeful of the future will certainly arise to uphold and justify Aryan culture before the Enlghtened World.

Prabhala Lakshmi Narasimham,
B. A., B. L.
Advocate.

Dated 5th May 1934,
VIZAGAPATAM.

శ్రీ

అవతారిక.

శ్లో॥ యం పృథ గ్ధర్మచరణాః
పృథగ్ధర్మఫలైషిణః
పృథగ్ధర్మైః సమర్చన్తి
తస్మై ధర్మాత్మనే నమః.

ప్రపంచమునందు సర్వభూతములు నరజన్మమెత్తినందులకుఁ బురుషార్థములను సంపాదించి కృతార్థతఁ జెందుట ముఖ్యమైయున్నది. ఈపురుషార్థములు ధర్మము, అర్థము, కామము, మోక్షములని నాలుగు. వీనికన్నిటికి మూలకారణము ధర్మము. కనుకనే పెద్దలిద్దానిని బ్రథమమునఁ బరిగణించిరి. ఇది ముఖ్యముగా నవలంబింపని యెడలఁ గడమ పురుషార్థములు మూఁడును సిద్ధింపనేరవు. ఇది యైహికాముష్మిక సుఖప్రదంబు. ఇది లోకములను ధరించుట వలనగాని, లోకులచే ధరింపఁబడుట వలన గాని ధర్మమని యనఁబడును. మఱియు ధర్మశబ్దమును గూర్చి యనేకమహర్షు లనేకవిధములుగా నిర్వచించియున్నారు. ఎవరెట్లు చెప్పినను మొత్తముమీఁద నసిష్టమును బరిహరింపఁజేసి యిష్టమును సాధింపఁజేయునది "ధర్మము" లేక "శాస్త్రవిధి" యని తేలును.

దీనికి వ్యతిరేకమగునది యధర్మము. ప్రవృత్తిధర్మము, నివృత్తిధర్మము, సామాన్యధర్మము, విశేషధర్మములను భేద

ములతో ధర్మము పలురకములం జెప్పబడినది. ఈ ధర్మా ధర్మములను నిర్ణయించునవి వేదశాస్త్రంబులు. ఇందువలన ధర్మమును శాస్త్రవిధి యనికూడఁ జెప్పవచ్చును.

ఈ ధర్మము లేక శాస్త్రవిధి నుల్లంఘించి స్వేచ్ఛగా సంచరించువారు కార్యసిద్ధినిగాని సుఖమునుగాని, సద్గతిగాని పొందనేరరని భగవద్గీత నుడువుచున్నది. శాస్త్రములనఁగా ఋక్కు మున్నగు నాల్గువేదములు, శిక్షలోనగు నాఱు వేదాంగములు, న్యాయ, వైశేషిక, సాంఖ్యాది సప్తదర్శనములు, అష్టాదశపురాణములు మున్నగునవియై యున్నవి.

ఈశాస్త్రములందు వైదిక నైతిక యోగిక రాజకీయార్థికాద్యనేక గహనవిషయంబులు గలవు. ఇవి యాంధ్రభాషలో లేక సంస్కృత భాషయం దుండుటంబట్టి సంస్కృత భాష నభ్యసింపని యిక్కాలపువారికి ముఖ్యముగా విద్యార్థులకు దురవగాహంబులుగా నుండె. అందుచే మనయాంధ్ర విద్యార్థులకుఁగూడ నాశాస్త్రములందలి విషయంబులు సులభంబుగా బోధపడుపవలెనను భావముతో "వేదవేదాంగ చంద్రిక" యనెడి యీ చిన్నిగ్రంథమును వ్రాసితి. ఇందు వేదములను గూర్చియు, వేదాంగములను గూర్చియు నందలి విషయము లను గూర్చియు వ్రాయఁబడినది. ఇది యిప్పటి విద్యార్థులకుం జక్కగా నుపకరింపఁ గలదని నాయాశయము. నాయీ ప్రయ

త్నము భాషాభిమానుల యాదరణమునకుఁ బాత్రమగునని "దర్శనదర్పణ" మను పేరంబరగు మరియొక గ్రంథమును గొలది కాలములోఁ బ్రకటింపఁగలను. ఇందు, న్యాయ, వైశేషిక, యోగ, సాంఖ్య, ద్వైత, కర్మ, బ్రహ్మ మీమాంసా దర్శనము లను గూర్చియు వానియందలి విషయములను గూర్చియు వ్రాయఁబడినది.

ఈ పుస్తకమునకు శ్రీకాశీక్షేత్రములోని భారతధర్మ మహామండలి కధ్యక్షులును, సనాతన వర్ణాశ్రమధర్మ ప్రచార కాగ్రగణ్యులును, బహుళగ్రంథ ప్రణేతలును నగు శ్రీశ్రీ స్వామి దయానందజీ మహారాజులు (బి. ఎ.) గారిచే రచింపఁ బడిన "సత్యాసత్యార్థ వివేక" మను హిందీగ్రంథములోని యొకకొంతభాగము మాతృకమై యున్నది.

ఏతన్మాతృకా గ్రంథకర్తలగు శ్రీస్వాములవారికిని, వినా శరీరాస్వాస్థ్యమును గూడ సరకుసేయక చక్కని యుపోద్ఘాతము వ్రాసి యీ గ్రంథము నలంకరించి నాయనోరథమును దీర్చినట్టి వారును, ధార్మికవరేణ్యులును, సంస్కృతాంధ్రభాషా విశారదులును, సుప్రసిద్ధ న్యాయవాదులు నగు బ్ర॥ శ్రీ॥ మల్లాది నరసింహముపంతులు బి. ఎ. బి. ఎల్. గారికిని కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించి యీ గ్రంథరచనకుఁ బ్రోత్సాహకులై యీ ప్రతిని ముద్రణమునకుమాత్రమే సాధి కారము బొందిన శ్రీ ము॥ గా॥ శ్రీ నందా నాగేంద్రశర్మగారి

బ్రాంచి బుక్కుషాపు మానేజరులగు మ॥ శ్రీ॥ నీలా రాజయ్య యను వైశ్యసత్తమునకు, నిం దేదేని సహాయ మొనరించిన మిత్రవరులకును ధర్మరక్షకుఁడగు భగవంతుఁ డాయురారోగ్య భాగ్యముల నొసంగి రక్షించుఁగాక యని ప్రార్థించుచు విరమించుచున్న వాఁడను.

26-5-1934
శికింద్రాబాద్

సుధవిధేయుఁడు
చివుకుల అప్పయ్యశాస్త్రి.

శ్లో॥ "ఉచ్చైర్గతి ర్జగతి సిద్ధ్యతి ధర్మతశ్చ
త్తస్యప్రమాచ వచనైః కృతకేతరైశ్చ
త్తేషాం ప్రకాశన దశాచ మహీసురైశ్చ
త్తానంతరేణ నిపతేత్క్వను మత్ప్రణామః॥

పండితాభిప్రాయములు.

ఆమ్నాయార్థ వాచస్పత్యాది బిరుదాంచితులును, వేద వేదాంగ పండితులు నగు బ్ర॥ ఏపలి లక్ష్మీనారాయణశాస్త్రుల వారు 7-4-34 తేది పిఠాపురమునుండి యిట్లు వ్రాయుచున్నారు.

"యుష్మత్ప్రేషితా వేదవేదాంగచంద్రికా స్థాలీపులాకన్యాయేన దృష్టా హృదయాహ్లాద మజనయత్. యుష్మదైతాదృశాతిగంభీరార్థ ప్రకాశన చాతురీధురీణతా మామతి లయ్య ఈశాన మాశాస్మహే పునఃపునః ప్రబంధరచనాసు నియోజయేతి.

మహామహోపాధ్యాయ, విమర్శకాగ్రేసరాది బిరుదాంకితులును, ధార్మిక మహోపదేశకులు నగు బ్ర॥ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రులవారు.

జగన్నాథపురం, కాకినాడ

12-4-34

పండితవర్యా!

మీరు రచించిన వేదవేదాంగచంద్రికను సమగ్రముగా జదివించి వింటిని. ఈ గ్రంథరాజము చాల మనోహరమగు శైలియును నిర్దుష్టమగు భాషయును విలువయగు ధర్మబోధయు

గలిగి విరాజిల్లుచున్నది. విద్యాశాఖవారిట్టి యుద్గ్ర
ముల విద్వాన్ పరీక్షకు మున్నగువానికిఁ బఠనీయ గ్రంథ
లనుగా నిర్ణయించిన భాషకును దేశమునకును గూడ జ
యుపయోగ మొనరించినవారగుదురని నాతలంపు. ఈ
యుత్తమ కృతుల నొనరించుట కనుకూలముగా నీశ్వరుఁ
మీకు దీర్ఘాయురారోగ్యైశ్వర్యముల నొసంగుఁగాత. జిల్లాబో
వారు గ్రంథాలయములకై దీని నంగీకరించుదురుగాక.

తప్పొప్పుల పట్టి.

పుట.	పంక్తి	తప్పు	ఒప్పు
1	5	శుతి	శ్రుతి
19	7	ిచ్చు	నిచ్చు
32	8	జ్ఞాయజ్ఞ	జ్ఞానయజ్ఞ
33	9	పుషుఁడు	పురుషుఁ
34	17	పూర్ణత్వమును	పూర్ణము
35	20	స్వేచ్ఛగా	స్వేచ్ఛగ
45	7	యగుగు	యగు
50	20	సంబధ	సంబాధ
54	4	దింశతి	వింశతి
61	19	"శాఖల"	"శాకల"
69	4	పరస్వర	పరస్పర
72	18	౧౧౧౩౧	౧౧౩౧
84	14	సర్వాచీనులు	అర్వాచీను
107	14	చూడ	గూడ

ఇంకను స. న ప. వ. ర, ఱ, థ, ధ, ల, ళ, అర్ధానుస్వారాది వ్యత్యయములను మన్నించి వలసినట్లు సవరికొని పఠింపఁ బ్రార్థితులు.

శ్రీ పరబ్రహ్మణే నమః.

వేదవేదాంగచంద్రిక

వేదము.

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం
యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై
తం హ దేవ మాత్మబుద్ధిప్రకాశం
ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే"

వేద మనఁగా నేమి?

విదంత్యనేన ధర్మాధర్మౌ ఇతి వేదః, విద జ్ఞానే, దీనిచేత ధర్మాధర్మములను దెలిసికొందురు గాన వేదమని చెప్పఁబడును. ఈ వేదమునకు శ్రుతి, ఆమ్నాయము అను పేరులను ప్రధానంబుగా వాడుచుందురు. "శ్రూయంతే ధర్మాధర్మౌ అనేనేతి శ్రుతిః" "శ్రు శ్రవణే" ధర్మము, అధర్మము, దీనిచే వినఁబడుచున్నవి గాన శ్రుతి యనఁబడును, ఆమ్నాయమనఁగా పారంపర్యేణ త్వామ్నాయతః, మ్నా అభ్యాసే, పూర్వికులను నుండి పరంపరగా నభ్యసింపఁబడుచున్నది గాన "ఆమ్నాయ ము" అని విజ్ఞులు విశదీకరించియున్నారు.

వేదస్వరూపము. వేదోత్పత్తి.

ఇది యపౌరుషేయంబు, ననాదియు, నిత్యము, స్వతః ప్రమాణప్రమితము, సల్లక్షణలక్షితము, నత్యంతానుభవగమ్యము, ననధిగతార్థగామి, సందేహవిపర్యయాదిదోషరహితము, పరమేశ్వర దేవర్షిక్రమాదాగతము నై ధర్మార్థకామమోక్షప్రదంబై తనరారుచున్నది. ఈ పూర్వోక్త లక్షణంబులు క్రమంబుగా విస్తరింపబడును. వేదము జ్ఞానమునకు భాండారమై యున్నది. మఱియు నితరశాస్త్రంబులన్నియు, నీ వేదమునుండియే జనించినవి. వేదమే స్కంధము. తదితరశాస్త్రములన్నియు దానికి శాఖాప్రశాఖలై యున్నవి. వేదము ప్రధానంబుగా రెండుప్రకారములుగా నున్నది. 1. కంఠోక్తము 2. కల్ప్యము ఏ శ్రుతి ఋషులచే ప్రత్యక్షముగా గని పెట్టబడినదో యది కంఠోక్తము. ఏ శ్రుతి, స్మృతిద్వారమునగాని, శిష్టాచారద్వారమునగాని ఋషులచే ననుమానింపబడినదో యది కల్ప్యమని చెప్పబడుచున్నది. కంఠోక్త శ్రుతి మంత్రభేదము ననుసరించి మూడువిధములుగా విభాగింపబడినది. 1. ఋక్కు, 2. యజుస్సు, 3. సామము. ఈమూడింటికిని "త్రయి" యని మఱియొకపేరు గలదు. ఈకంఠోక్త శ్రుతులే వేదోక్తప్రమాణము ననుసరించి నాలుగుభాగములుగా విభజింపబడినవి

1. ఋక్కు, 2. యజుస్సు, 3. సామము 4. అథర్వము అని. లోకమున భాషయందుఁ బద్యము, గద్యము గీతము (పాట) లను మూఁడుభాగములే విధముగాఁ గన్పడుచున్నవో యట్లే వేదమునందుఁ బద్యరూపముగా ఋక్కు గద్యరూపకముగా యజుస్సు గీతరూపముగా సామమును గన్పట్టుచున్నవి. మిగిలిన యథర్వవేదంబు పద్య గద్య గీతముల మిశ్రితముగా నుండును. వేదమును విభాగించినవారిం గూర్చి రెండువిధములగు నభిప్రాయంబులు గలవు. వ్యాసభగవానులవారే, వేదము మూఁడువిధములుగాను, నాలుగువిధములుగాను విభజించి రని కొందఱును, యజ్ఞక్రియాసౌకర్యమునకై యథర్వుఁడను ఋషి వేదవిభాగముఁ జేసె ననియు నా ఋషియే యజ్ఞకార్యమున నుపయోగించు సూక్తసమూహములను వేదత్రయములోఁ జేర్చి శాంతికపౌష్టికాభిచారికాదికసూక్తములను వేఱుగాఁ జేసెననియు మఱికొందఱు అభిప్రాయపడుచున్నారు. మొదటి పక్షమువారు విశిష్టసూక్తసమూహము "అథర్వవేద" మను నామముతోఁ బ్రకాశింపఁబడిన దనియు రెండవపక్షమువారా యథర్వమహర్షి పేరిటి నామముతోఁ జనే యథర్వవేద మను సంజ్ఞ కలిగిన దనియుఁ జెప్పుచున్నారు. ఈ ద్వివిధాభిప్రాయములకును ప్రమాణములు శ్రుతియందుఁ జిక్కుచున్నవి. శతపథబ్రాహ్మణములో నిట్లు చెప్పఁబడియున్నది.

"అగ్నేర్వా ఋగ్వేదో జాయతే వాయోర్యజుర్వేదః
సూర్యాత్సామవేదః"

అగ్నివలన ఋగ్వేదము, వాయువువలన యజుర్వేదము, సూర్యునివలన సామవేదము ప్రాప్తమైనవి.

"ఋచో యజూంషి చాన్యాని సామాని వివిధాని చ
ఏష జ్ఞేయ స్త్రివృద్వేదః । యో వేదైనం స వేదవిత్॥

మనుస్మృతి"

ఋగ్వేదము, యజుర్వేదము, నానావిధములగు సామములు, వీనియొక్క సమంత్రములకుఁ త్రివృద్వేదమని పేరు. ఎవఁడిద్దానిని దెలిసికొనునో వాఁడు వేదవిదుఁడని చెప్పఁబడును. ఇఁక నాలుగువిధములుగా వేదము విభాగింపఁబడినదని చెప్పుటకుఁ గల ప్రమాణములు చెప్పఁబడుచున్నవి.

"తత్రాఽపరా ఋగ్వేదో యజుర్వేద స్సామవేదోఽథర్వవేదః
ఇత్యాది"

ఋక్కులనఁబడు నాలుగువేదములు "అపరవిద్య" యని ముండకోపనిషత్తు చెప్పుచున్నది.

ఋగ్వేదో యజుర్వేదస్సామవేదోఽథర్వాంగిరస ఇతిహాసః పురాణం
విద్యా ఉపనిషదః" ఇత్యాది.

ఋగ్యజుస్సామాథర్వవేదములు, ఇతిహాసము, పురాణములు మున్నగునవి "అపరవిద్య" యని వాజసనేయబ్రాహ్మణోపనిషత్తునందుఁ గలదు. కాఁబట్టి వేఱువేఱుగు ప్రమాణభేదముల ననుసరించి వేదమును ద్వివిధముగా విభాగించుట

యోగ్యమై యున్నది. సమస్తజ్ఞానముల కాధారము లైన యీవేదములనుండియే సర్వశాస్త్రములు జనించినవి.

జ్ఞానము నిత్యవస్తువు. ఈ కారణముచేఁ బ్రళయసమయమునందును జ్ఞానరూపమైన వేదము ప్రణవ (ఓంకార) రూపమున ననశ్వరమై నిలిచియుండును. ఈవిషయమును శ్రీవేదవ్యాసభగవానులవారు.

"అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా,
ఆదౌ వేదమయీ విద్యా యతః సర్వాః ప్రవృత్తయః"

స్వయంభువగు భగవంతుని వాక్యరూపమైన వేదమనాదియు, నాశరహితమైనదియు, నిత్యమునై యున్నది. వేదమే సృష్టికిఁ బ్రథమావస్థయందుఁ బ్రకాశింపఁబడిన యొక విద్యయై యున్నది. ఈవేదమువలననే సకలప్రపంచము విస్తరింపఁబడుచున్నది. "ప్రళయకాలేపి సూక్ష్మరూపేణ పరమాత్మని వేదరాశి స్థితః" ప్రళయకాలమునందుఁ గూడఁ బరమాత్మయందు వేదరాశి, సూక్ష్మరూపముతో నిలిచియున్నదని కుల్లూకభట్టాచార్యులవారు వ్రాసియున్నారు. ఇట్లే మేధాతిథి, యను మహామహుఁడును

"నైవ వేదాః ప్రలీయన్తే మహాప్రలయేఽపి"

మహాప్రళయమునందుఁ గూడ వేదములు నశింపనేరవు. వేదములు మనుష్యులచే రచింపఁబడినవి గావు. అందువలన అపౌరుషేయములు. పరమేశ్వరావిర్భూతములు. జ్ఞానము

నిత్యమును బ్రహ్మయొక్క స్వరూపమునై యున్నది. అట్టి జ్ఞానము యొక్క వికాసరూపమే వేదము. ఇందువలన వేదములకు భగవంతుని నిశ్వాసరూపము వర్ణింపఁబడినది. వాజసనేయబ్రాహ్మణోపనిషత్తులో

"అస్య మహతో భూతస్య నిశ్వసిత మేతత్ య దృగ్వేదో యజుర్వేద స్సామవేదో౽థర్వాంగిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః ఇత్యాది"

అని చెప్పఁబడియున్నది. సమస్త వేదములు భగవంతుని నుండి స్వాభావికనిశ్వాసరూపముగాఁ బ్రకటింపఁబడినవి. కృష్ణయజుర్వేదీయ శ్వేతాశ్వతరోపనిషత్తులో

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై"

పరమాత్మ తొలుత బ్రహ్మను బుట్టించి యతనికి శ్రుతు లొసంగె ననియు, మఱియొక శ్రుతిలో

"దిశ శ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః"

ఆ విరాట్పురుషునికి దిక్కులు చెవులు, వేదములు వాక్యములు అని చెప్పఁబడినది. శ్రీగీతాశాస్త్రమందు

"కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవం"

కర్మము వేదమువలన జనించినది. వేద మక్షరబ్రహ్మము నుండి పుట్టినది. మహర్షులు వేదకర్తలు గారు. కాని ద్రష్టలు మాత్రము గాఁగలరు. వేదము నిత్యవస్తువు. అది మహర్షుల

యొక్క సమాధిచే నిర్మలములగు నంతఃకరణములందు మాత్రమే ప్రకాశమును బొందును.

“బ్రహ్మాద్యా ఋషిపర్యంతాః స్మారకాః న తు కారకాః ”

బ్రహ్మ మొదలుకొని ఋషులవఱకు నుండు వా రెవ్వరై నను వేదమును రచించిన కర్తలుగాక వేదమును స్మరించినవారు మాత్రమైయున్నారు. మఱియు,

“యుగాన్తేఽన్తర్హితాన్వేదాన్ సేతిహాసాన్ మహర్షయః
లేభిరే తపసా పూర్వం అనుజ్ఞాతా స్స్వయంభువా ”

ప్రలయసమయమందు నితిహాసములతోఁ గూడ నంతర్హితములై యున్న వేదములను సృష్టియొక్క యారంభమునందు బ్రహ్మయనుమతిని బొందిన మహర్షులు తప స్సొనరించి పొందిరి.

“సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్ సిసృక్షు ర్వివిధాః ప్రజాః
అప ఏవ ససర్జాదౌ తాసు బీజ మవాసృజత్
తదండ మభవ ద్ధైమం సహస్రాంశు సమప్రభం
తస్మిన్ జజ్ఞే స్వయం బ్రహ్మా సర్వలోకపితామహః ”

(మనుస్మృతి.)

పరమాత్మయొక్క హృదయమునందు సృష్టింపవలెనను కోరిక గలిగినవెంటనే యతఁడు దొలుత కారణజలములో నిజశక్తిరూపమైన బీజము నుంచెను. ఆ బీజము సూర్యునితో సమానమైన కాంతిగలదియు, బంగారు రంగుగల

దియును నై (గుడ్డువలెనిరి మారినది. ఆ యండమునందు సర్వ లోకములకుఁ బితామహుండగు బ్రహ్మ పుట్టెను. అందువలన బ్రహ్మదేవుఁడే యన్నిటికంటె మొట్టమొదటఁ బుట్టినవాఁడని మనము నిస్సందేహముగాఁ దెలిసికొనఁగలము

"బ్రహ్మా దేవానాం ప్రథమ స్సంబభూవ
విశ్వస్య కర్తా భువనస్య గోప్తా"

(ముండకోపనిషత్తు.)

ప్రపంచమును సృష్టించువాఁడును, జగత్తును సంరక్షించువాఁడు నగు బ్రహ్మ యెల్లవేల్పులలోఁదొల్లొల్త జనించె. మఱియు,

"హిరణ్యగర్భం జనయామాస పూర్వం"

పరమాత్మసృష్టియొక్క యాదియందు హిరణ్యగర్భు (బ్రహ్మ) ని సృజించెనని శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పుచున్నది. తరువాత బ్రహ్మదేవుఁడా యండమునందు నివసించి పరమాత్మను ధ్యానించి తద్బలమున రెండువిధములుగా విభజించి యూర్ధ్వాధస్సమస్తలోకములనుసృష్టించి దేవ మనుష్యాదులను నిందిరియాదులు మున్నగువానిని బుట్టించెను. మనువు, బ్రహ్మదేవుఁడు కర్మదేవతల నింద్రాదిదేవతలను సాధ్యులను వెండియు సర్వవిధదేవతలను సృష్టించె నని వ్రాసి యింక నిట్లు వ్రాయుచున్నాఁడు.

« అగ్ని వాయు రవిభ్యస్తు త్రయం బ్రహ్మ సనాతనం
దుదోహ యజ్ఞసిద్ధ్యర్థ మృగ్యజు స్సామలక్షణం "

బ్రహ్మ యజ్ఞక్రియను సంపాదించుటకై యగ్ని వాయు, సూర్యులవల్లన, ఋక్కు, యజుస్సు, సామము అను వేదములను క్రమముగాఁ బితికెను. (ప్రకటించెను) ఈ రీతిగాఁ బరమాత్మ యొక్క నిశ్వాసరూపముతో స్వభావముగాఁ బ్రవహించిన వేదములు బ్రహ్మయొక్క హృదయమునందు నిగిడి దేవతల యొక్కయు, మహర్షులయొక్కయు సమాధిచే నిష్కళంకమైన యంతఃకరణమునందు వికాసభావమును బొంది సకలశ్రేయంబులను సాధించునవియై తనరారుచున్నవి

వేదము లపౌరుషేయములా?

వేదోత్పత్తి విషయమునందుఁ బరమేశ్వరుని మొదలుకొని దేవతలు, ఋషులవఱకుఁగల సంబంధమును జూచి చాలమంది హృదయములం దనేకసందేహములుఁ బొందుచున్నారు. ఎప్పుడు ఋషులచే వేదములు ప్రకాశపరుపఁబడిన వని చెప్పుచున్నారో యప్పుడా వేదములకు రచయితలు వారేల కారు? ఈ రీతిగా కర్తలేర్పడినప్పుడు వేదము లపౌరుషేయము లెట్లు కాఁగలవు? ఎందుల కనఁగా వేదములయందు రచయితలుగా నున్న ట్లనేక మహర్షుల నామములు కన్పడుచున్నవి. దృష్టాంతమునకై

ఋగ్వేదము గ్రహింపఁబడుచున్నది. ఋగ్వేదమునందలి స్తోత్ర
సమూహము పదిమండలములుగా విభజింపఁబడినది. వానిలో
మొదటిమండలమునకును, పదిమండలమునకును రచయితలనేక
మహర్షులున్నారు. మిగిలిన తొమ్మిది మండలములకు నే
మంత్రకర్త మహర్షులు రచయితలుగా నున్నట్లు వారినామము
లేఁబడియున్నవి. ఎట్లంటే రెండవమండలమునకుఁ గర్త గృత్స
మదుఁడును, మూఁడవ మండలముయొక్క రచయిత విశ్వా
మిత్రుండును, నాల్గవదానికి వామదేవుఁడును, ఐదవదానికిన
యును, ఆఱవదానికి భరద్వాజుండును, ఏడవదానికి వశిష్ఠు
డును, ఎనిమిదవదానికిఁ గణ్వుండును, తొమ్మిదవ మండలము
నకుఁ గర్త యంగిరసుండునని తెలియనగును. ఇట్లు స్పష్టముగా
ఋషుల నామములు లిఖింపఁబడియున్నప్పుడు వేదము ల
మహర్షుల రచనమే యని యేల చెప్పఁగూడదు? ఇంకొక కా
రణముఁబట్టి చూచెదము. ఒకవేదమే భగవంతుని నిశ్వాసరూ
పముగా వచ్చినదని యొకచోటను, బ్రహ్మయొక్క ముఖమునుఁ
బయలు వెడలినదని మఱియొకచోటను అగ్ని, వాయు, ప్రభృ
తులవలన బయలుదేరినదని యింకొకచోటను మహర్షు
హృదయములందుఁ బ్రకటితములైనవని వేఱొకచోట
వ్రాయఁబడినది. దీనిలో సత్యమేది? యేదిగాదు? ఈ ప్రశ్న
ముగా వేలకొలఁది సంశయములు ప్రస్తుతసమయమునఁ గలు

చున్నవి. ఇందువలన యథార్థముగా వేదావిర్భావముయొక్క తత్త్వమును బ్రకాశపఱచి సర్వ సంశయములను నివర్తింపఁ జేయఁబడుచున్నవి.

నవీనుల సందేహములకు సమాధానములు

సూక్ష్మదృష్టితో విచారించిన మీఁదఁ బరమాత్మ మొదలుకొని ఋషులవఱకు వారి యంతఃకరణంబులందు వేదములు జనించిన వనుటకే విధి యీ వఱకుఁ జూపఁబడినదో యదియు నంతయు నొకటియే యని వివేకులగు వారికిఁ దెలియఁ గలదు. జ్ఞానము నిత్యము. జ్ఞానరూపమే వేదము. ఇందువలన వేదము గూడ నిత్యమైనది. పరమేశ్వరుఁడు జ్ఞానరూపుఁడు. ఈ కారణముఁబట్టి జ్ఞానరూపమైన వేదము ప్రళయసమయమునఁ బరమాత్మహృదయమందు జ్ఞానరూపముతో నుండఁ జేయుచున్నది. ప్రళయము సృష్టిపనులుగూడ లేనట్టి కాలము. ఆ కారణముచేతఁ బరమేశ్వరుఁడా సమయమునందు శ్వాసములు విడి యోగనిద్రయందు శయనించుచున్నాఁడు

> "యదా స దేవో జాగర్తి, త దేదం చేష్టతే జగత్
> యదా స్వపితి శాంతాత్మా, తదా సర్వం నిమీలతి
> ఏవం స జాగ్రత్స్వప్నాభ్యాం, ఇదం సర్వం చరాచరం
> సంజీవయతి చాజస్రం, ప్రమాపయతి చావ్యయః"

పరమేశ్వరుఁ డెప్పుడు మేలుకొనుచున్నాఁడో యప్పుడే జగముగూడఁ బ్రవర్తించుచుండును. ఎప్పుడు శాంతుఁడై

నిద్రించుచున్నాఁడో యప్పు డిదంతయుఁ బ్రహ్మమును బొందుచున్నది. ఈరీతిగా నవ్యక్తముండును, పరమపురుషుండు నగు భగవంతుఁడు జాగ్రత్స్వప్నదశల మూలమునఁ జరాచరరూపమగు నీ విశ్వమును బుట్టించుచున్నాఁడు, గిట్టించుచున్నాఁడు. ప్రళయమైనపిదప ప్రళయములో లీనమైయున్న జీవులసంస్కారము క్రియోన్ముఖ మెప్పుడగునో యప్పుడు భగవంతుడు స్వయముగా యోగనిద్రనుండి మేల్కొని జగమును సృష్టించుటకు సంకల్పించును. జ్ఞానము లేని యోగనిద్రాదశ యనంతరమే జ్ఞానముతోఁ గూడిన యా పరాత్పరుని మేల్కొని యీ సృష్టి జేసెడి యవస్థ (అనఁగా సిసృక్ష) యగును. పురాణాదులయం దీ విషయమును గూర్చి యనేకరీతులుగా వర్ణించి యున్నారు. ఈ యవస్థయే వేదములందు వర్ణింపఁబడినది.

"ఏకోఽహం బహుస్యాం ప్రజాయేయ"

నే నేకము నుండి యనేక విధుడను గాక! ప్రజలను సృష్టించెదనుగాక! భగవంతుని యీ సిసృక్షారూపమైన మొదటి భావమును బ్రహ్మకుఁ గలిగించి పూర్వకల్పము ననుసరించి సృష్టిని విస్తరింపఁ జేయ మొదలిడె. ఈ సృష్టిక్రియాదశలో వచ్చిన నిశ్వాసమే వేదరాశిని ప్రకటించుచున్నది. అందువలన నిష్క్రియుండగు భగవంతునియందలి ప్రథమక్రియాసూచనయే క్రియాశక్తి కధిష్ఠాతగా నున్న బ్రహ్మమును గ్రియతోడనే

కూడిన స్వాభావిక జ్ఞానముయొక్క వికాసమే నిశ్శ్వాసరూపముతో వెడలిన వేదముల వికాసమై యున్నది. ఎందులకనగా? భగవంతునిలో జ్ఞానబలక్రియలు స్వాభావికములై యున్నవి. ఇవియే పరమాత్మవలన వేదము వికసించుటకును, బ్రహ్మహృదయమునందు వేదము లుండుటకును హేతుభూతము లైనవి. కాన నివి యపౌరుషేయములు. ఇందు సందియమేమియు లేదు. ఇట్టి గంభీరవిజ్ఞానము మనుస్మృతిలో బ్రహ్మోత్పత్తితోఁ గూడఁ జెప్పఁబడినది. పరమాత్మ తన తనువునుండి వివిధప్రజాసృష్టిఁ జేయవలెనని తలఁచి తొలుత జలమును గలిగించినాఁడని మనువు చెప్పిన శ్లోకమిదివఱకే చెప్పియున్నాము. ఈ జలము సాధారణజలముగాదు. సృష్టి మహత్తత్త్వము మొదలగువానినుండి క్రమముగాఁ గలుగును. మొట్టమొదటనే పంచభూతాత్మక మైన జల మేర్పడుటకు వీలు లేదు. దీని వృత్తాంతము శ్రుతియందు స్పష్టీకరింపఁ బడియున్నది.

"తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతం సలిలం సర్వమా ఇదం"

(ఋగ్వేదము)

దీని భాష్యమునఁ సాయణాచార్యులవారిట్లు చెప్పుచున్నారు.

"సలిలం, సల్ గతౌ, ఔణాదిక ఇలచ్ ఇదం దృశ్యమానం సర్వం జగత్ సలిలం కారణేన సంగత మవిభాగాపన్న మాసీత్"

కారణములో లీన మైన సమష్టిరూపమైన సంస్కార మే యీ సలిలము. దీనికే "అప్" లేక "కారణవారి" యని చెప్పఁబడినది. పరమాత్మ సృష్టిఁజేయఁ దలఁచి తొలుత నీ సంస్కారరాశుల నుద్బోధనము జేయుచున్నాఁడు. ఇదియే మనుస్మృతిలోని కారణవారి రూపజలవిజ్ఞానము. ఈ ప్రకారముగా మనువు వచించినట్లు సంస్కారరాశి యవ్యాకృతదశలో మెలఁకువఁ బొందిన పిమ్మట బరమాత్మ దానియందుఁ దన క్రియాశక్తిరూప మైన బీజము నుంచును.

ఈ క్రియాశక్తియే వృద్ధిని బొంది మిక్కిలి కాంతి గలిగిన మహాసూర్యునివలెఁ బ్రకాశించుచున్నది. దీనినుండి బ్రహ్మదేవుఁ డావిర్భవించెను. దీనివలనఁ దెలిసిన సారాంశ మేమనఁగా, భగవంతునకు సృష్టించెడి కోర్కె గలిగిన మీఁదఁ బొత్తుగా వికారములు లేని ప్రకృతియం దతని క్రియాశక్తి గలిసెను. దానినుండి బ్రహ్మ బయలుదేరినాఁ డని తెలియుచున్నది. ఈ సృష్టియొక్క ప్రారంభదశ మనోవాచా మగోచరము. ఇదియే జ్యోతిష్మతియగు కారణవారియందుఁ గ్రియాశాలినియును, సమష్టిప్రాణశక్తియు నైన బ్రహ్మకు సూక్ష్మశరీరమై యున్నది ఈ విషయముఁ గూర్చి యథర్వవేదములోని ముండకోపనిషత్తులో నొక చక్కని మంత్రము లభించుచున్నది

"తపసా చీయతే బ్రహ్మ, తతో௨న్న మభిజాయతే
అన్నాత్ ప్రాణో మనస్సత్యం లోకాః కర్మసుచామృతం"

దీనికి శ్రీజగద్గురు శంకరభగవత్పాదాచార్యులవారు తమభాష్యమున నం దిట్లు వ్రాయుచున్నారు.

"తపసా జ్ఞానేన ఉత్పత్తి విధిజ్ఞతయా భూతయోన్యక్షరం బ్రహ్మ చీయతే ఉపచీయతే ఉత్పిపాదయిష దిదం జగ దంకుర మివబీజ ముచ్ఛూనతాం గచ్ఛతి పుత్ర మివ పితా హర్షేణ ఏవం సర్వజ్ఞతయా సృష్టిస్థితిసంహారశక్తి విజ్ఞానవత్తయా ఉపచితాత్ తతో బ్రహ్మణః అన్నం అద్యతే భుజ్యతేత్యన్న మవ్యాకృతం సాధారణం కారణం సంసారిణాం వ్యాచికీర్షితావస్థారూపేణ అభిజాయతే ఉత్పద్యతే తతశ్చ అవ్యాకృతా ద్వ్యాచికీర్షితావస్థా దన్నా త్ప్రాణో హిరణ్యగర్భో బ్రహ్మణో జ్ఞానక్రియాశక్త్యధిష్ఠితో జగత్సాధారణో౽ విద్యా కామ కర్మభూత సముదాయ బీజాంకురో జగదాత్మా అభిజాయతే ఇత్యనుషంగః ఇత్యాది"

దీని భావార్థ మేమన, భూతములకుఁ గారణుండగు బ్రహ్మ తపోద్యోగమున వృద్ధి బొందుచున్నాఁడు. పిమ్మట నతని వలన నన్నము (అనఁగా నవ్యాకృతమగు ప్రకృతి) వ్యాకృత ప్రాయ మగు దశకు వచ్చి ప్రకటన మగుచున్నది. ఈ భావ మునే "అపఏవ ససర్జాదౌ" అను దానితో మనువు వర్ణించి యున్నాఁడు. తరువాతఁ బరమాత్మ యొక్క తపశ్శక్తిచేఁ బొందఁబడిన యావికారము లేని ప్రకృతివలన సమష్టిప్రాణ రూపి యైన హిరణ్యగర్భ ముద్భవించెను. ఇదియే "హిరణ్య గర్భ స్సమవర్తతాగ్రే" యున్నగు శ్రుతులచే వర్ణింపఁబడిన బ్రహ్మకు సూక్ష్మశరీరమై యున్నది. భాష్యకారులగు శ్రీశంకర భగవత్పాదాచార్యులవారిచే హిరణ్యగర్భుఁడు.

"బ్రహ్మణో జ్ఞానక్రియాశక్త్యధిష్ఠితో జగదాత్మా"

యని వర్ణింపఁబడెను. మనస్సు, సత్త్వము, లోకములు నున్నగునది దేనిచే సృజింపఁబడుచున్నదో యాక్రియాశక్తి, సృష్టికారిణియును నిం దీవలకే వర్ణింపఁబడియున్న జ్ఞానశక్తి, భగవంతుని నిశ్వాసరూపముగా బయలువెడలిన వేదరాశియునై యున్నది. ఈ రీతిగా సృష్టికిఁ బూర్వమే స్వయముగాఁ బరమాత్మనుండి బ్రహ్మకో వేదోదయ మగుచున్నది, అకారణమున నవేదమున కపౌరుషేయత్వము చెప్పుటలో శంకింపవలసిన యవసర మేమియు లేదు. ఇఁక ఋషుల యంతఃకరణములం దేరీతిగా నే యవస్థలో వేదములు బయలువెడలినవో దేనివలన నపౌరుషేయత్వమున కే హానియు రానేరదో యది చూపఁబడఁబోవుచున్నది. ఏ ప్రకారముగా సమష్టిప్రాణము (అనఁగా బ్రహ్మాండ ప్రకృతిగతమైనదియు, వ్యాపకమైనదియు నగు ప్రాణమే) బ్రహ్మకు సూక్ష్మశరీరమో, యే వ్యాపకప్రాణము వలన వేఱువేఱు జీవులయొక్క శరీరమునందుఁ బ్రాణశక్తి విభజింపఁబడుచున్నదో యారీతిగానే సమష్టిగా నుండు నంతఃకరణము (అనఁగా బ్రహ్మాండప్రకృతిలో వ్యాపింపఁబడిన యంతఃకరణమే) చతుర్ముఖబ్రహ్మకు స్వరూపమై యున్నది. ఈ వ్యాపక మైన యంతఃకరణమువలననే వ్యష్టిరూపముతో భిన్నభిన్నజీవుల కేంద్రమునందు భిన్నభిన్నములగు నంతఃకర

ణములుగాఁ జిక్కుచున్నవి. ఇందలి మనశ్శబ్ద మంతఃకరణమును జెప్పునది. ఆయంతఃకరణము, మనోబుద్ధిచిత్తాహంకారములు లను నాల్గుతత్త్వములతోఁ గూడికొనినది. ఇదియే సమష్టిగా విచారించినచో బ్రహ్మకు నాల్గుమొగములు గలిగినవి. ఇప్పుడు దీని వలనఁ బ్రత్యేకమైన యంతఃకరణమునకుఁ గూడ జతుర్ముఖ బ్రహ్మసంబంధ మున్నదని సిద్ధాంతమగుచున్నది, కావున నేమన ప్రత్యేకవ్యష్ట్యంతఃకరణము సమష్ట్యంతఃకరణమనెడి ద్వయము చతుర్ముఖబ్రహ్మయొక్క యంశమైయున్నది. ఇప్పుడు విచారణీయాంశ మేమనఁగా ఋషులు తపస్సులలో వేదమంత్రములను జూచి రనునది. ఋషులు తమ యోగమహిమలవలన సమాధి యందున్న సమయములో వేదమంత్రములఁ జూడఁగల్గినారు. అట్టిదశలో నీ సర్వమంత్రములు వారి దివ్యదృష్టికి స్పష్టముగా గోచరించును. ఆ దశ యెట్టిదో విచారించవలయుచున్నది. ఆ యంతఃకరణము సమష్టినుండి తన యింద్రియములవలనఁ జిక్కుకొని యుండుట జీవభావలక్షణమగును. ఇందువలన వ్యాపకమైన యంతఃకరణమునుండి వేఱుపడినందువలన జీవుఁ డనఁబడు చున్నాఁడు. అయితే జితేంద్రియుఁడగు యోగి తన యంతఃకరణమును నింద్రియములనుండి వేఱుగాఁ జేసి వ్యాపకమైన సమష్ట్యంతఃకరణముతోఁ గూడ గలిపినప్పుడే యాతనికి సమాధ్య

యగును. ఋషు లీసమాధిదశయందే వేదముసు జూచుచున్నారు. అందువలన నీ దశయందు వ్యాపకాంతఃకరణము (అనఁగాఁజతుర్ముఖబ్రహ్మతోఁగూడ సూక్ష్మరాజ్యము) నందు ఋషులకుఁ దాదాత్మ్యము గల్గుచుండును. దీనిఁబట్టి బ్రహ్మ మూలమున వేదములు పొందుటయు సమాధిలో నున్న ఋషుల యంతఃకరణమునందు వేదములు ప్రకటమగుటయు నొకటే. పరమాత్ముని యొక్క భావములో వేదములు స్వయముగాఁ బ్రకటమైనందువలన నపౌరుషేయము లని చెప్పఁబడుచున్నవి. యాభావము ఋషులకు సమాధిదశలోని భావము మూలమున లభ్యమై యున్నది. కారణ మేమనఁగ? జీవుఁడును బ్రహ్మము నొకటి యగుటం బట్టియే. కేవల మవిద్యనుబట్టి జీవుఁడు, దేశము, కాలము, వస్తువుల మూలముస స్థూలముగాను సూక్ష్మముగాను పరిచ్ఛిన్నుఁడు. ఇఁకఁ బరమాత్మయో దేశ కాల పాత్రముల మూలమునఁ బరిచ్ఛిన్నుఁడు గాఁడు. విషయములం దపేక్షగలిగిన జీవుని యంతఃకరణ మింద్రియపర మగుటచే దానియందుఁ బరిచ్ఛిన్నభావ మగుచుండును. సమాధిదశయందు వ్యష్టిగానుండు నంతఃకరణమింద్రియములనుండి వేఱయి వ్యాపకాంతఃకరణమునందుఁ గలిసినందున దానికిఁ బరిచ్ఛిన్న భావము నశించి బ్రహ్మభావముతోఁ గూడ సూక్ష్మరాజ్యము నందు నొకరూపమే కలుగుచున్నది. ఈ యోగాకారిత్వము

యొక్క ఫలమే వేదము. ఇందువలన నాసదాసీయసూక్తమందు దేవుం టలు చూడఁబడునో యామాటలన్నియు భగవద్వాక్యములుగ, నపౌరుషేయములు, నగుటకే సందియమును లేదు. అందు వలన వేద మపౌరుషేయమైనది. కాబట్టి వేదము భగవంతుని యొక్క నిశ్వాసరూపమైన దనియును, బ్రహ్మసూత్రాదులు నా దన్న దనియును, దేవర్షిబ్రహ్మర్షుల యంతఃకరణమునఁ బ్రకాశిత మైనదన్నను నొకయర్థము నిచ్చు సిద్ధాంతములే సుమీ

— { వేదమీశ్వరాభివ్యాప్తమగుటయును
బూర్ణమగుటకును గారణము లేమి ? }

వేద మపౌరుషేయము. వేద మీశ్వరాభివ్యాప్తము. ఈ విష యమునందు వైజ్ఞానికాలోచన మవసరము లేదు. అపరిచ్ఛిన్నుఁ డగు నే పురుషుని నిర్మలాంతఃకరణమున వేదజ్ఞానజ్యోతి ప్రతిఫలించినదో యతఁడే, యుపాధిరహితముగా భావములతోఁ భాష ములతో, మఱియుఁ బూర్ణత్వముతోఁ గూడినదాని గ్రంథము పరిచ్ఛిన్నమగు ప్రకృతిగల మనుష్యుని మూలమున నిర్మింప బడు శక్యమగునా? కాదా? యను విషయము స్వయముగా దెలిసికొనఁగలరు. వైదికభాషనుగుఱించి యిచట నెట్టి స్పష్టీకర మఱల్చి చెప్పఁ గానము. మనుష్యనిర్మితమగు నే భాషను బ్రకాశింపఁజాలునో యమ్మానవనిర్మితమైన సంస్కృతభాష యొక వైలక్షణ్యము గల్గియున్నది. ఇఁక వేదము ప్రకాశమును

యింతింత యని చెప్పఁగలమా! సర్వశక్తిసంపన్నుఁడును, సనంతుఁడును, నగు పరమేశ్వరుని ముఖమునుండి బయలువెడలిన యొక్కొక్క మంత్రమునందు ననంతమైనశక్తి యిమిడియున్నది. ఈ మంత్రములను సరియైనయుచ్చారణముతో సిద్ధి చేసికొనిన వారికి సకలమనోరథములు ఫలింపఁగలవు. ఇట్టి యీమంత్రముల సపస్వరములతోడను. సప్రయోగములతోడను నుపయోగించినచో హానులుగూడఁ గలుగఁగలవు, ఇవన్నియు వేదాపౌరుషేయత్వము దెలియఁబరచు బలవల్లక్షణములై యున్నవి. ఇవియే కాక పూర్ణుండగు భగవంతుని వాక్యరూపమైన వేద మెల్లవిధములఁ బూర్ణ మని చెప్పుట ప్రధానలక్షణమై యున్నది. మనుష్యుని బుద్ధిపరిపాకమును బట్టి విరచింపఁబడిన యే పుస్తకమైనఁ గాని మనుష్యబుద్ధిపరిమితికి లోఁబడినదియుఁ బూర్ణముగానిదియు నగుటం జేసి యాగ్రంథమునకు సర్వాంగీణపూర్ణత్వ మెన్నటికిని గలుగ నేరదు. వేదము మాత్ర మట్లుగాదు. వేదమునందు జీవుఁ డభ్యుదయము, నిశ్శ్రేయసములను సాధించు విషయముయొక్క పూర్ణత్వమును, జీవునకుఁ ద్రివిధశుద్ధిని సంపాదించి ముక్తిని బొందించెడి యజ్ఞము, కర్మమునుపాసనము మఱియు జ్ఞానముయొక్క పూర్ణత్వమును, సాధకునకు సత్వరజస్తమోగుణమయమైన ప్రకృతియొక్క ప్రత్యేకమగు స్తరమును నిరీక్షణము జేయించి ముక్తినొసంగెడి గుణ

ముల పూర్ణత్వమును, గలదు. ప్రపంచము భావమయ
మైనది. భావమయుఁడైన భగవంతుని సత్తా గూడ ప్రపంచ
మునందు నిండి నిబిడీకృతమై యున్నది. కాఁబట్టి భావములను
జక్కఁగాఁ దెలిసికొనెడి జ్ఞానముచేత భావములను గ్రహించు
భగవంతునిఁగూడఁ బొందవచ్చును. దీనిఁబట్టి వేదములను
మూఁడురీతులుగా నుండు భావములయొక్క పూర్ణత్వమును
గలదు. ఈప్రకారముగా నన్నివిధముల విచారించినను వేదము
యొక్క సర్వాంగీణపూర్ణత మనకుఁ దెలియును. నపౌరుషేయ
త్వము తెన్నఁగా సిద్ధించుచున్నది. ఇందు సందియ మిసుమాత్ర
మును లేదు. ఇఁకమీఁదఁ జెప్పఁబడిన విషయములు
ప్రత్యేకప్రత్యేకముగా విచారింపఁబడఁబోవుచున్నవి. మనుష్యుల
బుద్ధి తరతమ యోగ్యతల ననుసరించి యిహలోకమునకు
సంబంధించిన యభివృద్ధిని బరలోకమునకు సంబంధించిన స్వర్గా
దులయందలిసుఖభోగములఁ బొందుటను మఱియు నిత్యానందమయ
మైన మోక్షపదమును గోరుచున్నది. ఈ మూఁడువిషయము
లగు నున్నతుల యందే మానవునకు నగు నున్నతియొక్క
పూర్ణత గలదు. అపౌరుషేయము నగు వేదము సాటిలేనట్టి
మంచియుక్తులమూలమున మూఁడువిధములగు నున్నతులమార్గమును
జూపియున్నది. నేఁటికాలమున సమస్తపదార్థవిద్య (సైన్సు)
యభివృద్ధినిఁ జూచి మనుష్యులు ముగ్ధులగుచున్నారు. నాఁడు

తమ ప్రాచీన వేదవిద్యయొక్క గంభీరభావమును మఱచి "కృషి కులగానము" అని చెప్పుటకుంగూడ వెనుదీయకున్నారు. కాని దీర్ఘముగా విచారించిచూచినయెడల వేదములయొక్క మహిమ, గంభీరము, వారికి బాగుగాఁ దెలియఁగలవు. ఋగ్వేదముయొక్క నాల్గవమండలమునందును, పదియవమండలము నందును కృషియున్నతివిషయమై స్తోత్రాదికము గనుపడును. ఇవన్నియు వ్యవసాయమునందలి పనులు, దానికిఁ బనికివచ్చు యంత్రములు, గోవులు, మహిషములు, మున్నగుగృహపశువుల యభివృద్ధికై భగవంతునింగూర్చి చేయఁబడిన ప్రార్థనలై యున్నవి. నవీనపదార్థవిద్య (సైన్సు) యున్నతి కనులకుఁ జిత్రము గొల్పఁగలదు. బుద్ధికిఁ బ్రమోదములను గల్గింపఁగలదు. అయితే దూరదర్శులును, పరిణామదర్శులును నుదారస్వభావులును, గరుణాళువులు నగు మహర్షులు సైన్సు (నవీనపదార్థ విద్య) యున్నతిచేతఁ బ్రపంచమున నొకవైపునందలిమనుష్యులు సుఖులును ధనులును నగుచున్నారనియు మఱియొక భాగమందలి మనుష్యులు మిక్కిలిదరిద్రులును దుఃఖభాగులును నగుదురనియుఁ దెలిసికొనియుండిరి. ప్రస్తుతకాలమున నే దేశములందు "సైన్సు" అభివృద్ధిఁ బొందియున్నదో యాదేశములందలి యవస్థ చూడఁదగును. వెండియు వానిగాలి భరతఖండమందు వీచుటచేత భారతదేశపు ప్రాచీనస్థితి నవీనస్థితి రెంటిని

గలిసి విచారించిన పిమ్మటంగూడఁ దొలుత భారతదేశము యొక్క యార్థికస్థితి యెట్లుండినదో యిప్పుడెట్లున్నదో తెలియఁ గలదు. ఈ విషయమంతయు మహర్షిశ్రేణ్యుల దివ్యబుద్ధికి గోచరముకాకుండ నుండలేదు. ఇందువలననే సమత్వముగోరు మహర్షులు స్థూలములైన సాంపత్తు సుఖములకుఁ గృషి, గోరక్షణము, మొదలగు నానావిషయము లెక్కువెక్కువగాఁ జెప్పుచుండిరి. దీనివలన సమస్తదేశములును సమానముగా సుఖముతోడను, శాంతితోడను, విరాజిల్లినవి. ఇది భగవంతుని కోరికయై యుండినందువలన వేదములందు స్వదేశాభివృద్ధికై భగవంతునింగూర్చి చేయఁబడిన స్తోత్రములు గలవు. రెండవది వేదములందు "సైన్య" విషయముగూడఁ దక్కువగా లేదు. ఋగ్వేదమునందు సముద్రయానము, బృహన్నావికము మున్నగు యుద్ధాస్త్రములు పక్కరకములు యాగ్నేయాస్త్రములు, రణవిద్య మొదలగువానినిఁగూడఁ బ్రమాణములు దొరుకుచున్నవి. నేఁడు ప్రాచీనమైన మిశ్ర (Egypt) దేశ బాబిలను (Babylon) యొక్క శాలికంబమును జూచి జన మాశ్చర్యపడుచున్నది. కాని యార్యులైన హిందువులు శిల్పకార్యములం దెట్టి నేర్పరులైరో యని ఋగ్వేదముయొక్క రెండవ, యైదవమండలములం దున్న ప్రమాణములవలనఁ దెలియుచున్నది. అందు వెయ్యిస్తంభములతోఁ గూడిన విశాలమైన

యట్టాలికవర్ణన మున్నది. ఇదియుఁగాక యనేకరీతుల నుండు నేతపనులయు, శిల్పకళలయు, ధాతుద్రవ్యములయు నిర్మాణము మున్నగువాని మూలమున భారతదేశము వాస్తవముగా బంగారు గనెడి భారతమే యై యుండెను. ఇందులకుఁ బ్రమాణములు ఋగ్వేదములో ప్రథమ చతుర్థమండలములం దుఁ బెక్కుతెన్నులఁ జిక్కుచున్నవి. ఐహికములగు సుఖము ఐశ్వర్యములకై వేదమునందు సకలవిధముల నుండు సాధనములు నిస్సంశయముగా దొరుకుచున్నవి.

> "ప్రత్యక్షేణానుమిత్యావా, యస్తూపాయో న బుధ్యతే
> ఏనం విదంతి వేదేన తస్మా ద్వేదస్య వేదతా॥

లౌకికమగు ప్రత్యక్షప్రమాణముచేఁ గాని యనుమాన ప్రమాణముచేఁ గాని యేది బోధింపఁబడఁజాలదో యట్టి యలౌకికవిషయమ్ముపై సాధకుని నేర్పరచి దివ్యమగు సుఖమును నెడతెగనియానందము నొసంగుటయే వేదమునకు వేదత్వమై యున్నదని స్మృతి వక్కాణించుచున్నది. వేదమునందు జ్యోతిష్టోమము, దర్శపూర్ణమాసాది బహువిధయజ్ఞములవిధులు విశదీకరింపఁబడినవి. ఇవి యాచరించినందువలనఁ గోరికలు గల సాధకులు స్వర్గమునకు సంబంధించిన యనేకసుఖము లనుభవింపఁజాలుదురు.

> త్రైవిద్యా మాం సోమపాః పూతపాపాః
> యజ్ఞై రిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే

తే పుణ్య మాసాద్య సురేంద్రలోక
మశ్నంతి దివ్యా న్దివి దేవభోగాన్॥

వైదికకర్మము నాచరించువాఁడు యజ్ఞద్వారమున భగవంతునకుఁ బూజ గావించి యజ్ఞమునందు మిగిలిన సోమరసమును ద్రాగి పాపరహితుఁడై స్వర్గలోకమును గోరుచున్నాఁడు. ఇట్టి జనుఁడు పుణ్యవిపాకమైన స్థానము నింద్రలోకమును బొంది యందలి దేవత లనుభవించు నుత్తమసుఖము ననుభవించుచున్నాఁడు. అథర్వవేదీయముండకోపనిషత్తులో "ఏహ్యేహీతి తమాహుతయస్సువర్చసస్సూర్యస్య రశ్మిభిర్యజమానం వహంతి ప్రియాంవాచమభివదన్త్యోర్చయన్త్య ఏషవః పుణ్యస్సుకృతో బ్రహ్మలోకః॥"

ప్రకాశమానము లైన యాహుతులు యజమానుని "రమ్ము రమ్ము" అని పిలుచుచు సూర్యకిరణములద్వారమున పుణ్యమయము లైన బ్రహ్మలోకమునకుఁ దీసికొనిపోవుచున్నవి మంచిమాటలు, పూజలు మొదలగువానితో నతనిని సేవించుచున్నవి. "అపామసోమమమృతా అభూమ" అను నీ సోమపానముఁ జేసి యమరుల మైతిమి. ఈమొదలగు పద్యము లెన్నిగలవు. మున్న దేవలోకములయందలి సాటిలేని సుఖభోగములు వేదకృతకర్మలచేతనే సాధింపఁదగినవై యున్నవి.

మూఁడవది ప్రకృతిపారావార పారంగతమును, మనో వాచామగోచరము నగు బ్రహ్మవర్ణనము వేదమునం దున్నది.

"న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం
నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః
తమేవ భాన్త మనుభాతి సర్వం
తస్య భాసా సర్వ మిదం విభాతి"

ఎందు సూర్యుండు గాని, చంద్రుండుగాని, నక్షత్రములు గాని, విద్యుత్తు గాని, యగ్నిగాని ప్రవేశింపంజాలదో, యేది సర్వాతీతమైయున్నదో, దేనియొక్క తేజస్సుచేతను, జ్యోతిచేతను సర్వప్రపంచములు ప్రకాశించుచున్నవో యట్టియానందమయుండైన పరమపురుషుని సాక్షాత్కారముం జేసికొనుటవలన సాధకునకుం గలిగెడియవస్థ యీరీతిగా వర్ణింపంబడుచున్నది.

"భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే"

పరమాత్మదర్శన మైనపుడు హృదయమునం గున్న యవిద్యాగ్రంధి విడిపోవును. సమస్త సంశయములు నశించును. సంచితములును క్రియమాణములు నగు కర్మములు క్షయమై పోవును. మఱియు

"యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ
ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన"

వాక్కులు దేనిని ప్రకటించుటకై బయలుదేరి యసమర్థములై వెనుకకు మరలినవో, దేనిపై మనోగతికూడం బ్రసరింపంజాలదో యట్టి యానందమయ మైన పరమపదము నెఱుంగుట

వలన సంసారభయము నష్టమయి పోవుచున్నది. ఇట్టి విషయము నందు "సైన్సు" ఒకలెక్కయా? ప్లేటో (Plato) మఱియు "కాంటు"(Kant)మహాశయులపరిశోధనములును బాలభాషలు లైనవి. సాక్రటిస్ (Socratis)యను పండితుఁడుగూడ వాని ముక్కలమాత్రమే యెఱుఁగుచున్నాఁడు. ఇట్టి బ్రహ్మానందమును బొందించి నిశ్శ్రేయసలాభము గలిగించఁదగిన శక్తి దేనియందు నున్నచో నది యెల్లగీతులను బూర్ణముగను భగవంతుని నిశ్శ్వాస రూపమైన వేదమునందే యున్నది. ఇదియే వేదము లపౌరు షేయము లనుటకుఁ బ్రబలప్రమాణము. ఇందునందు సందియమేమి యు లేదు.

పరమాత్మ పూర్ణుఁడు. జీవుఁడపూర్ణుఁడు. అయితే జీవుని యందుఁ బూర్ణత్వముయొక్క బీజ మున్నది. ఆ బీజమును వృద్ధిపరచి పూర్ణముగాఁ బ్రకటించి పూర్ణుఁడగుటయే సర్వసాధ నములయొక్కయు సకలశాస్త్రములయొక్కయు లక్ష్యము. ఏ శాస్త్ర మపూర్ణుండైన జీవునిఁ బూర్ణునిగాఁ జేసి బ్రహ్మసాక్షాత్కారి గావించుచున్నదో యా శాస్త్రమే సంపూర్ణమైనది. మనుష్యు లచే రచింపఁబడిన శాస్త్రము లన్నియుఁ బరిమితములైనవి. ప్రకృతిలో నొకయంశమును బట్టి పరిమితములగు విశేషములను పురు షులు తెలిసికొనఁగలరు. కొందఱొకయంశమునుగూర్చియుఁ గొందఱు మఱియొక యంశమునుగూర్చియుఁ, గావున ఆ

యంశములో నొక విషయమును ప్రధానముగాను, రెండవ విషయమును గౌణముగాఁ జేకొని వర్ణించుచున్నారు. కాని యపౌరుషేయ మగు వేదములో నేవిషయమునందు సంపూర్ణత యేమాత్రమును లేదు. ఈప్రకారముగా సంపూర్ణత్వమేయుండుచున్న యెడల వేదము భగవద్వాక్యమే. గాకపోయెడిది పూర్ణమైన ప్రకృతియే పూర్ణుఁడైన బ్రహ్మను బ్రకటింపఁగలదనునీమాటయే విజ్ఞానసిద్ధము. భారతదేశము పూర్ణప్రకృతితోఁ గూడికొని నది. అందువలన మోక్షభూమియని చెప్పఁబడుచున్నది. ఎప్పుడు జీవునకు సంబంధించిన ప్రకృతి పూర్ణత్వమును బొందునో యప్పుడే యట్టి యపూర్ణుఁడైన జీవునకుఁ బూర్ణత్వమును బ్రహ్మభావమును బొందుట మూలమున ముక్తి గలుగును. ప్రకృతి, స్థూలము, సూక్ష్మము, కారణము, లేక అధిభూత, అధిదైవ అధ్యాత్మము లను మూఁడు భాగములతోఁ గలిసియున్నది. మనుష్యునియం దీమూఁడుపర్వము లపూర్ణముగాఁ గలవు. అందువలన ఆధిభౌతికపూర్ణత, ఆధిదైవికపూర్ణత, ఆధ్యాత్మిక పూర్ణత మనుష్యులకు సంభవించిన తరువాత జీవుఁ (మనుష్య జీవు) డు బ్రహ్మరూపుఁడు గాఁగలఁడు. ఇందులకై యాధిభౌతికాధిదైవి, కాధ్యాత్మిక త్రివిధశుద్ధిఁ జేయుటకై యుపాయము లేశాస్త్రమునందుఁ బూర్ణముగాఁ జూపఁబడినవో యట్టిశాస్త్రము పూర్ణము, భగవద్వాక్యమును గాఁగలదు. జీవునకు శరీర

మాధిభౌతికము, మన మాధిదైవికము బుద్ధి యాధ్యాత్మికము నై యున్నది. శరీరశుద్ధి కర్మమూలమునను, మనశ్శుద్ధి యుపాసనాద్వారమునను, బుద్ధిశుద్ధి జ్ఞానమూలమునఁగాఁగలదు. అందువలన నేశాస్త్రమునందు సమానముగాఁ గర్మము, నుపాసనము జ్ఞానము లనెడి మూఁటియొక్క యుపదేశము సంపూర్ణముగా నుండునో యదియే భగవద్వాక్య మగును. భగవద్గీతలోని పదునెనిమిది యధ్యాయములందును గర్మము, నుపాసనము, జ్ఞానములను మూఁడింటి యుపదేశము సమానరూపముగా నున్నది. మొదటి యాఱధ్యాయములలో విశేషించి కర్మవిషయమును దరువాతి యాఱధ్యాయములలో విశేషించి యుపాసనావిషయమును, మిగత యాఱధ్యాయములలో విశేషరూపముగా జ్ఞానవిషయమును వర్ణింపఁబడియున్నది. ఏదియు నేమాత్రమును బక్షపాతముచూపఁబడలేదు. ఎందులకనఁగా భగవద్గీత సాక్షాద్భగవంతుని ముఖకమలమునుండి వచ్చిన వాక్యామృతమై యున్నది. ఈ గుణమే వేదమునందుఁగూడఁ గనుపడుచున్నది. వేదము, సంహిత, బ్రాహ్మణము, మఱియు ఆరణ్యకము లేక వానికి విస్తారరూపములైన యుపనిషత్తు లని మూఁడుభాగము లుగా విభాగింపఁబడినది. ఇందు నీరీతిగ మూఁడుభాగములందును గర్మము, నుపాసనము, జ్ఞానములు వర్ణింపఁబడియున్నను సంహితాభాగమందుఁ బ్రధానముగాఁ నుపాసనాకాండము

యొక్కయు, బ్రాహ్మణభాగమందుఁ బ్రధానముగాఁగర్మకాండము యొక్కయు, నుపనిషద్భాగమునందుఁ బ్రధానముగా జ్ఞానకాండముయొక్కయు వర్ణనమున్నది. పరమాత్మ 'సచ్చిదానంద రూపుఁడు.

అతని సత్సత్తతోఁ గూడఁగర్మమునకు, ఆనందసత్తతోఁ గూడ నుపాసనమునకు, చిత్సత్తతోఁగూడ జ్ఞానమునకును సంబంధమున్నది. ఈ విషయము లన్నియుఁ బ్రథమసముల్లాసమందుఁ జెప్పఁబడినవి. వేదము, తన సంహిత బ్రాహ్మణము ఉపనిషత్తు లనెడి రూపములతో నున్న మూఁడు భాగముల మూలమునఁ గర్మము,నుపాసనము జ్ఞానములకుఁబూర్ణసాధనములనుజూపించి జీవునకు సచ్చిదానందముల లభింపఁజేసి యతనిని బూర్ణబ్రహ్మ భావమునందుఁ బ్రతిష్ఠించుచున్నది. ఇదియే వేదాపౌరుషేయత్వము. ఇందు సందియము లేదు. అంగిరోమహర్షులవారు ప్రతీ మీమాంస యం దీక్రిందివిధముగా వచించియున్నారు.

"గుణభావమయత్వా ద్భగవద్వాక్యం వేదః"

వేదమునందు గుణములయు భావములయు పూర్ణత్వము గలదు. దీనివలన వేదము భగవంతుని వాక్యమైనది. గుణమయమైనప్రకృతికిఁ ద్రిగుణభేదము ననుసరించి ముఖ్యముగా మూఁడు స్తరములు గలవు. దీనింబట్టి ప్రపంచమునందు సాత్త్విక, రాజసిక, తామసికు లను నీ మూఁడురీతులుగా నుండు జీవులు

దొరకుదురు. సంసార మనెడి రోగమునకు వైద్యుఁడుగా నుండు వేదముచే మూఁడురీతులుగా నున్న యధికారులకొఱకు నాత్మో న్నతికరము లగు నుపాయములు చూపఁబడినందున దానికి వేదత్వము, నపౌరుషేయత్వమును గలిగినవి. లౌకికశాస్త్రముల లక్షణ మేమన? వానిలో నొకానొక గుణమునకుఁ బ్రాధాన్య మిచ్చి యుపదేశింపఁబడినది. ఒక గ్రంథము సాత్త్వికగుణమునకే యాధిక్య మిచ్చి యుపదేశించును. మఱియొకటి రజోగుణవిశే షతను లక్ష్యముగా నుంచుకొని యుపదేశించును. ఇంకొకటి తామసగుణమునే ప్రధానముగాఁ జేసి చెప్పుచుండును. ప్రకృతి యం దొకగుణమే యున్నయెడల యందఱకు నొకవిధముగానే యుపదేశించి యొకవిధినే చూపుటకు వీలుండెడిది. ప్రకృతియం దు మూఁడుగుణములు నుండుటంబట్టి దేనియందు సర్వగుణము లుగలజీవుల మేలుకొఱకు యుక్తులు చూపఁబడినవో యది పూర్ణగ్రంథమగును. ఎవనిదగ్గర నెల్లతెఱంగులుగా నుండు రోగములను బోఁగొట్టెడి చికిత్సలు గలవో వాఁడే పూర్ణ వైద్యుఁడు. వేదము పూర్ణమును భగవంతునివాక్యము నై యున్నది. ఇందువలననే వేదమునందు మూఁడుప్రకారములుగా నుండు నధికారులకు నుపదేశ మీఁబడియున్నది. వేదమునందు సాత్త్వికుఁడగు నధికారి యాత్మోన్నతికై జ్ఞానయజ్ఞమును, రాజసికుఁడగు నధికారి యాత్మోన్నతికై రాజసికములగు

సోమాది యజ్ఞములను తామసికుఁడగు నధికారి శ్యేన యజ్ఞము లోనగు తామసికయజ్ఞములను జేయవలసినదిగా విధింపఁబడినది. ఇది వేదమునకు దూషణము గాదు. పైపెచ్చు దానిభూషణమే యై యున్నది. పూర్ణగాంభీర్య . ..దార్యమును సర్వోత్తమమైన దాని యుదారభావమును నై యున్నది. ఇట్టి దానిని బరిచ్ఛిన్నబుద్ధిగల నేఁటికాలపువారు తెలిసికొనలే వివిధవిధముల నాక్షేపించుచున్నారు. ప్రపంచమం దందఱు సాత్వికులైనచో వేద మందఱికొఱకు జ్ఞానయజ్ఞమునే యుపదే శించెడిది. జగమునందు రాజసికులు తామసికులు నగు జనులు హెచ్చుగా నున్నారు. అట్టివారిని గూడఁ గనికరించి వారికో కాలోన్నతిని గలిగించెడి భిన్నభిన్నోపాయములను జూపించి యున్నందుననే యీ వేదమునకుఁ బూర్ణతయు సర్వజగములకుఁ గల్యాణమును గలిగించు సమర్థతయు, నసారుపేయతయు సిద్ధిం చును. అట్లుగాక రాజసికులు, తామసికులు నగు నధికారులకు గూడ సాత్వికమైన జ్ఞానయజ్ఞ ముపదేశము జేయుటవలన వారి బుద్ధిభేదము గల్గించు ననధికారచర్చయుఁ గాఁగలదు. దీనివలఁ వారికి మేలులేకపోవుటయేకాక యనిష్టముగూడ సంభవించును భగవంతుఁడు గీతలలో నీ రీతి లిఖించియున్నాఁడు.

" న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినాం
యోజయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్"

ప్రకృతే ర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు
తా నకృత్స్నవిదో మన్దాన్ కృత్స్నవి న్న విచాలయేత్.

అజ్ఞులును గర్మమార్గమున నుం డాసక్తులును గోరికలుగల వారు నగు పురుషులకు బుద్ధిభేదము గలిగింపఁగూడదు. విద్వాంసుఁడు యోగ్యుఁడునగు పురుషుఁడు స్వయముగా ననుష్ఠించుచు వారి నామార్గమునందు నడిచెడివారలనుగా నొనరింపవలెను. మందమతియు, నల్పజ్ఞుఁడు నగు జనుఁడు ప్రకృతిగుణముల యందుఁ జిక్కి గుణములచేతను గర్మములచేతను లిప్తుఁడగుచున్నాఁడు. విచారశీలుఁడును విశేషదర్శియు నగు పురుషుఁడు వారిని దటాలున నాగుణములనుండి దప్పింపఁగూడదు. కాని మిక్కిలి నేర్పుగలిగిన యధికారమునకుఁదగినట్టి యుపాయమును జూపి తిన్నతిన్నగా వారిని నున్నతిగలవారినిగాఁ జేయవలెను. ఇదియే గీతయందలి భగవదాజ్ఞ. ఈ విజ్ఞానము వేదమునందు సంపూర్ణముగాఁ బ్రకటింపఁబడినది. వేదమునందుఁ బశుహింస మున్నగు కొన్ని విషయములను విధించెడి మంత్రములను జూచి జను లనేకులు గజిబిజిపడుచున్నారు. ఇంకను జాలమంది నిజవైదుష్య మహోన్నత్తులై యో లేక సంప్రదాయము ననుసరించిన యనుదారభావములవారలై యో తమసిద్ధాంతముల ననుసరించు నట్లామంత్రముల కర్థములను జేయ మొదలిడినారు.

కాని యిదంతయు వేదమునందలి మర్మము గుర్తెఱుంగ
ఫలమై యున్నది. వేదమునం దెచ్చటనైనను పశుహింసను సంబ
ధించినమాత్రము చిక్కినచో దీనినుండి భగవంతుఁడు జీవహింస
చేయుట కుపదేశమొసగుచున్నాఁ డను సిద్ధాంత మున్నటికి
దీయఁగూడదు. ఇట్టివిచారము భ్రమతోఁగూడినది. దీనితాత్ప
ర్యము నింకను దీనికిసంబంధించిన విషయమును నీక్రింద వ్రాయఁ
బడుచున్నది.

సత్వరజస్తమో గుణములతోఁ గూడిన యీ
ప్రపంచమందు సర్వప్రకారముల నుండు మనుష్యులు గల ర
యీవఱకే చెప్పఁబడియున్నది. మఱియు గుణముల తారతమ్య
ము ననుసరించి రుచిలోను స్వభావములోను పెక్కుభేదములు
గలుగుచున్నవి. సాత్వికుఁడగు మనుష్యుఁడు స్వభావముగా
నహింసాపరుఁ డగుచున్నాఁడు. రజోగుణముగలజనుఁ డీరీతిగా
నుండఁడు. ఇఁకఁ దమోగుణముగలపురుషుఁడో యీరీతికిఁ బూర్తి
గా విపరీతముగానే యుండును. ఈకారణముచేత నందఱకు
సాత్వికవిధియొకటియే సరిపడనేరదు. అందఱికిని వేఱువేఱుగ
విధముల నేర్పరుపఁజాలనియెడల వేదము ప్రామాణ్యమును, భగ
వద్వాక్యమును గానేరదు. అందువలన నీవిషయమును విచారిం
చుట యోగ్యమై యుండును. రాజసికములును, తామసికములు
నగు యజ్ఞములం దెంతు హింసయొక్కవిధి యున్నదో యచట

విధి హింసను వృద్ధిజేయు తలంపుతో లేదు. ఇంకనేమన? తగ్గించుటకొఱకై యున్నది. ఏలయన? జనులు చాలవఱకు రాజసికులుగాని తామసికులుగాని గౌ యుందురు. వారి ప్రకృతి పుట్టుకనుండియే హింసయం దాసక్తిగలదై యుండును. అవ్వారు సాధారణముగా మాంసమును భుజించుట కిచ్ఛగించుటఁగలదు. వారినిఁ దటాలున నాబుద్ధినుండి తప్పించి సాత్వికులను గాఁజేయుటకై యుపదేశించుట, మూర్ఖత్వమును, ననధికార చర్చయుఁగాఁగలదు. అందువలన వారు దేనిచే నట్టి బుద్ధిని విడుచుచుఁ దుదకు సంపూర్ణముగా వదలిపెట్టఁగలరో యీ యపాయ రహితోపాయము వారికిఁ గావలసియున్నది. ఇదియే వేదమునందు వర్ణాశ్రమధర్మ నియమయుతముగాఁ జూపఁబడినది. మఱియు వేదచోదితమును లోకహితకరమునగు యజ్ఞమును శేయఁదలఁచినవారు ముందుగాఁ గొన్ని యోగ్యతలు గలవారుగా నుండవలెను. వారద్దానిని ధర్మబద్ధులై కావించి వివిధవిధపూజలఁ గావించి బ్రాహ్మణులను సంతృప్తులం జేసి దేవతాప్రసాదరూపముగా యజ్ఞశేషమును భుజింపవలసినదని యం దాదేశింపఁ బడినది.

ఈ యజ్ఞమందు విధివిహితముగాఁ జేయు హింస, హింస గానేరదనియు, నద్దానిని భక్తిశ్రద్ధలతో సక్రమముగా నాచరించి యజ్ఞశేషమును భుజించినవారు సమస్తపాపములనుండి విముక్తులగుదురనియు శాస్త్రములు చెప్పుచున్నవి.

" యా వేద విహితా హింసా, నసాహింసేతి కథ్యతే "

" యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యంతే సర్వకిల్బిషైః "

[భగవద్గీత

ఈ మున్నగు ప్రమాణములు గలవు. ఇట్టి యజ్ఞ మొన రింప సంకల్పించినవారికి ముందుగా వందలకొలఁది ననుష్ఠాన ములను, నితర సత్కార్యములను జేయవలసినవిధి గలదు. దీనివలన వారి కధికధనవ్యయమును, విశేషశ్రమయు నగును. దీనివలన ధనాదులయందు విరాగబుద్ధియు, దమము, శమ మును గలుగఁ గలదు. మఱియుఁ గ్రమముగాఁ జిత్తమునందు సాత్త్విక భావమును గలుగును. ఇందువలన హింసాకార్యము లందుఁ బ్రీతి తగ్గును. ఈ విధివిహితమగు యజ్ఞశేషమును దేవతాప్రసాదరూపముగా గ్రహించుటకు బుద్ధిపుట్టుటవలన దానితత్త్వ మెఱుంగుటకుఁ బ్రయత్నింతురు. తరువాత స్వధర్మ మును నిర్వర్తించి కృతార్థులైన వీరే రాజసికములును, తామ సికములు నగు క్రతువులందు విరాగమును బొంది సాత్త్వికమగు జ్ఞానయజ్ఞమున కధికారులగుట చిట్టచివరఫలమై యున్నది. ఇదియే వేదోదారత, ఇదియే వేదపూర్ణత, దీనిపై విచారించిన బుద్ధిమంతులు, దేనివలన నెల్లప్రకారముల నుండు నధికారులకు మేలును, నాత్మోన్నతి గలుగుచున్నదో యట్టి భగవద్వాక్య రూప మైన వేదమునందే యిట్టి నిష్పక్షపాతమగు నుదారభావ మున్నదని తప్పక తెలిసికొనుచున్నారు. అదియుఁగాక వేదము నందుఁ జెప్పఁబడిన కర్మవిజ్ఞానము ననుసరించి "స్వర్గకామోయ జేత" యను నీప్రమాణమువలన వైదికమును, రాజసికమునగు యజ్ఞముయొక్క ప్రభావముచేత నాతనికిఁ బరలోకమునందు

స్వర్గము మున్నగు లోకముల ప్రాప్తి కాఁగలదు. ఇదియే వేద గుణమును విచారించుటవలనఁ గలిగిన పూర్ణమాహాత్మ్యము. వేదముయొక్క యపౌరుషేయత్వ మింకను భావపూర్ణత్వము నందుఁగలదు. ఈవిషయము మొదటిసముల్లాసమునందుఁ బరమాత్మకుఁ గల త్రివిధభావములు ప్రకృతివిలాసము లేక ప్రకృతిలయము ననుసరించి సాధకునకు లభించుచున్న వని నిరూపింపఁబడియున్నది. అతని యధ్యాత్మభావము మాయాసంగరహితంబు శాశ్వతంబును, మనోవాచామగోచరమును నిర్గుణంబును, నిష్క్రియమునగు పరబ్రహ్మంబు, అతని యధిదైవభావము మాయగల చైతన్యంబును, సృష్టి, స్థితి, లయములకుఁ గర్తయగు నీశ్వరుఁడు. ఇఁక నతని యధిభూతభావ మనంతకోటి బ్రహ్మాండమయుండగు విరాట్పురుషుండు, ఇందులకై సర్వకారణుఁడైన పరమాత్మయందు మూఁడుభావము లున్నట్లు కార్యబ్రహ్మరూపియగు నీప్రపంచమునఁ గూడ మూఁడుభావములు గావలయును. ఎందులకన, ఎప్పుడు కార్యము కారణముయొక్క విస్తారమాత్రమై యున్నదో యప్పుడు కారణమునం దున్న భావములన్నియు నాకార్యమునందుఁగూడ నవశ్య ముండును ఇదియే ప్రపంచమందలి యెల్లవస్తువులలో మూఁడేసి మూఁడేసి భావములు గనుపడుచుండుటకుఁ గారణమై యున్నది. కార్యబ్రహ్మమందుఁ బ్రకృతిపురుషులలీల యాగుణభావలీలామాత్రము

గా ముగింపఁబడినది. ఇందుకొఱకై యీ మహాత్మ్యమున ప్రకృతి పురుషులతత్త్వమునుగుఱించి ముక్తుఁడగుటకై కోరునో యా నికిఁ బ్రతివస్తువునందు త్రిగుణములుఁ ద్రివిధభావములునుఁ గూడ దగియుండును. లేనిచో ముక్తి కలుగనేరదు. జగత్తునం దనేక గ్రంథము లున్నవి. కాని యీపుస్తకములన్నియుఁ బ్రకృతి మాతయొక్క గ్రంథములను జదువుటకు సహాయముగను జేయు నవి మాత్రమే, ప్రకృతియే వాస్తవముగ గ్రంథము. దీని నేకదా మహర్షిజనులు యథార్థముగా గుఱ్తెఱింగి నిశ్శ్రేయసలాభమును జెందుచుండిరి. దీని నెల్లచోటుల, నెల్లవస్తువులయందును త్రిగుణ విలాసము త్రిగుణతారతమ్యము, మఱియుఁ ద్రిభావలీల యెప్పుడు చూచెదరో యప్పుడేఁ బూర్తిగాఁ దెలిసికొన నగును. దృష్టాం తముపై విశదీకరించెదను. మన మధ్యాత్మము, మంతవ్యము (ఆలోచింపఁదగినది) అధిభూతము. చంద్రుఁ డధిదైవము ఈ విషయమునుగుఱించి యీవఱకుఁ బ్రథమసముల్లాసమునందు వివరి విగాఁ బ్రమాణము లీఁబడియుండెను తిరిగి యిచట నిచ్చుట యనవసరము. భగవంతుఁడు గీతలలోఁగూడ “కింతద్బ్రహ్మ కిమ ధ్యాత్మం” యీ మొదలగు ప్రశ్నముల కుత్తరము లిచ్చు నవ సరమందుమూఁడుభావములలీల పూర్ణముగాఁ జూపియున్నాఁడు. ఏది సర్వపదార్థములందుఁ ద్రివిధభావములఁ గనుచున్నదో యదియే పూర్ణదృష్టి. ప్రస్తుతము దీవిషయమునుఁ జాల గంభీర

గోచరమగుచున్నది. తరుచుగా మనుష్యులొకభావమునో రెండు భావములనుమాత్రమో చూచి విచారించెదరు. లేక యొకభావమునుమాత్రమే యొప్పికొని రెండవభావమును ద్రోసివేయుదురు. ఇదంతయుఁ దప్పు. ప్రతివస్తువున కధ్యాత్మభావము నిజమో దాని యధిదైవభావము, నధిభూతభావముఁగూడ నిజములుగాఁగలవు. ఎట్లంటివేని? మనస్సు సత్యమైనయెడల మనస్తత్త్వమును, జంద్రుండును, సత్యములైనవి. నేత్రములు సత్యములైనయెడల రూపతన్మాత్రయు సూర్యుఁడుగూడ సత్యములు. ఎవనికి మూఁడుభావములుఁగూడఁ గనుపడుచున్నవో వాఁడే పూర్ణద్రష్ట. (పూర్తిగాఁజూచువాఁడు) కానివాఁడు బూర్ణదృష్టిలేనివాఁడగుచున్నాఁడు. ఈప్రకారముగా దేని యొక్కొక్క యుపదేశమునందు మూఁడేసిమూఁడేసి భావములుండునో యదియే పూర్ణగ్రంథ మని చెప్పఁబడును. అట్టి యాసమగ్రభావములతోఁ గూడికొనినగ్రంథమే భగవంతునివాక్యము గాఁగలదు. లౌకిక పుస్తకములం దీపూర్ణత రాఁజాలదు. గీతలో నొక్కొక్కశ్లోకమందు మూఁడేసిభావములు నిండియున్నవి. ఏలయన! గీత భగవద్వాక్యము. దీనిని బరిశోధింప సపేటుగలవారు నంతర్దృష్టిసంపన్నులైన జనులును దెలిసికొనఁజాలుదురు. ఈవిధముగా వేదమునొక్క ప్రతిమంత్రమునందును మూఁడేసిభావములు(అధ్యాత్మాధి దైవాధిభూతములు,) నిండియున్నవి. కేవలమొక

భావమే కాని కేవలము రెండుభావములే కాని యున్నట్టి మంత్ర మొకటిగూడ నీవేదమునందు లేదనను. "త్రయోర్థా స్సర్వవేదేషు" ఎల్లవేదములందు నాధ్యాత్మికాధిదైవికాధిభౌతికము లను మూఁడుభావార్థము లున్న వని శ్రుతులయందు వచింపఁబడినది. స్మృతులలోఁగూడ

"యథా దుగ్ధంచ భక్తంచ శర్కరాభి స్సమిశ్రితం కల్పితం దేవ భోగాయ పరమాన్నం సుధోపమం తథా త్రైవిధ్య మాపన్నా శ్రుతిశ్శేవ సుఖాత్మికా నయతే బ్రాహ్మణం నిత్యం బ్రహ్మానందం పరాత్పరం"

అని చెప్పఁబడినది. ఏప్రకారము పాలు బియ్యము, చక్కెర యీ మూఁడిటిని గలుపుటచే నెక్కుడు మధురము, దేవభోగమునకుఁ దగినదియు నగు పరమాన్న మగుచున్నదో యట్లే యాధ్యాత్మము, ఆధిదైవము, ఆధిభౌతికములను నీమూఁడుభావములతోఁ గూడినదియు, నమృతమయము నగు వేదము జ్ఞానియగు పురుషునకు బ్రహ్మానందమును గల్గించుచున్నది. దీనింబట్టి వేదమునందలి ప్రతిమంత్రమునకు మూఁడుగతుల నుండు భావములు, మూఁడువిధములుగా నుండు నర్థములు గల వని స్పష్టమగుచున్నది. ఈమూఁడుభావములు మనుష్యులకు సాధారణముగా బుద్ధికి గోచరించునవి గావు. నవీనకాలమున వేదముల యథార్థస్థితిని దెలిసికొనలేక జను లీవిషయమున

శేషముగా భ్రమపడుచున్నారు.

కొందఱు యూపస్తు శ్రుతులను స్థూలముగు సధిభూత భావమునం దర్థముచేయుచున్నారు. కొందఱుక్లిష్టముగాఁగల్పిన మొనరించి సర్వమంత్రములు నాధ్యాత్మిక భావమునం దర్థముచేయుచున్నారు, ఇదంతయుఁ బూర్ణముగా నిదియు మానవసంబంధమైనదియునగు బుద్ధిలక్షణము. వేదము మనుష్యకృతమైనచో నిట్టికల్పనము సత్యముగాఁగలదు. వేద మహోదధియము పరమేశ్వరకృతమైనందువలన నిట్టికల్పన మిట్టిరీతుల నసత్యము. మఱియుఁ ద్రివిధ భావపూర్ణవిలాసమే సత్యమైయున్నది. ఒకదృష్టాంతముతో బోధింపఁబడుచున్నది.

ద్వయా హ ప్రాజాపత్యా దేవాశ్చాసురాశ్చ తత్ర కానీయసా
ఏవ దేవా జ్యాయసా అసురా స్త ఏషు లోకేష్వస్పర్ధంత॥
(ఇత్యాది బృహదారణ్యకోపనిషత్తు.)

ప్రజాపతినుండి దేవతలును, రాక్షసులును నిరువురును జన్మించిరి. వారియందు దేవతలు తమ్ములుగాను రాక్షసులన్నలుగానున్నారు. వీరిరువురు నీలోకములందు. బరస్పరము స్పర్థతోనుందురు. ఈ మంత్రమునందు సురలయు నసురులయు సంగ్రామము వర్ణింపఁబడియున్నది. దీనిని కేవల మొకభావమునందే గ్రహించుటవలన సంపూర్ణమైన యర్థముగానేరదు. ఈ మంత్రమును మూఁడుప్రకారములుగానుండు భావములందును

సమన్వయింపవలయును. ఈ భౌతికప్రపంచమున దా
లలోఁ జెప్పఁబడిన దైవీసంపత్తిగల జీవులును, అసురీ
గల జీవులకును నిరంతరము కలహమగుచునే యుండును
దీని కధిభూతార్థము. సరిగా నీప్రకారముగానే దేవల
దా తమోగుణము నశింపించిన మనుసులను సత్త్వమునఁ బ్రతి
ష్ఠించినదేవతలకును బరస్పరము జగడము జరుగుచు
అనఁగా నీరెండువిధములగు చేతనశక్తులకయ్యెడు, య
మగు దేవాసురసంగ్రామమని గ్రహింపవలెను.

ఇఁక మూఁడవభాగ మేమనఁ? అధ్యాత్మము (స్వ
జ్యము) నందుదేనిచే జనులొకప్పుడు కుమతిచక్రములోఁజి
పాపముఁ జేయుచున్నారో మఱియొకప్పుడు సుమతిమూ
నఁ బ్రేరేపింపఁబడి చేసినపాపములకుఁ బశ్చాత్తాపముఁ
చున్నారో, యట్టికుమతికిని, సుమతికిని ద్వంద్వయుద్ధ
మును జరుగుచునేయుండును. ఈ కలహ మధ్యాత్మరాజ్య
దేవాసురయుద్ధమైయున్నది. ఈప్రకారముగా మూఁడే
ములు చూచినప్పుడు వేదమంత్రములకుసంపూర్ణముగా
గాఁగలదు. కాని-చోఁగాదు. పూర్ణుఁడును భావమయుండు
భగవంతుని నిశ్వాసరూపమైన వేదమునందంతటఁ నిత్యత్రి
వములనుగాంచి భక్తజనులహృదయము చక్కఁగా విక
చున్నది. తేలినసారాంశ మేమనఁగా? ఇంతవఱకుఁ జర్చి

చర్చననుసరించి వేదములందుఁ త్రిగుణపూర్ణతయుఁ ద్రిభావ పూర్ణతయు నగుటవలన వేదమున కపౌరుషేయత్వము సిద్ధించినది.

— { వేదములందలి యింద్రవరుణాదిదేవతల విషయమునందుఁ దాత్పర్యమేమి? } —

ఇట్టింత గంభీరముగా నుండు వైదిక తత్త్వమును దెలిసికొనుటకుఁ దా మెంత వఱకు శక్తిఁ బొందవలయునో యది యీదిగువ వ్రాయుచున్నాను. మొట్టమొదట, శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందము, జ్యోతిషమునను షడంగములను మిక్కిలిశ్రద్ధతో నధ్యయనమొనర్చి తర్వాత వేదార్థములను దెలిసికొనుటకు శక్తిని సంపాదింపవలసియుండును. ఈషడంగములలో నొక యంగమందైనను గొంతతప్పినచో నట్టి విద్వాంసునిశక్తి పూర్ణముగానేరదు. ఈషడంగజ్ఞానలాభము పొందిన యనంతరమున షడ్దర్శన (శాస్త్రము) ములయొక్క జ్ఞానము చక్కగా గడింపవలసియుండును. వేదముచేఁ జెప్పఁబడిన యీషడ్దర్శనములు పరదేశీయులదర్శనములవలె నాకాశరమ్యహర్మ్యములు గావు. ఈయాఱుదర్శనములు జ్ఞానభూమియందు వసింపగాఁ బ్రవేశింపఁజేసెడి సప్తాధికారములనుండి పుట్టినవి. ఈప్రకారముగా షడంగములయు షడ్దర్శనములయు రహస్యములను బరిపూ

ర్ణముగా హృదయమందు నాటింపఁజేసికొనినపిమ్మటను, గర్వ
ము, నుపాసనము, యోగము మున్నగువాని తోడ్పాటుచే
చిత్తము నిర్మలమైన తరువాతను సత్పురుషసహవాసములతోఁ గూడి
కొనిన వేదములు లభింపఁగలవు. అట్టికాదేని పరిశోధనము, సం
తులేని గంభీరముగల వేదసముద్రమునఁ బడి మునుఁగుట యను
నదేమి? దానియందుఁ బ్రవేశించుటకు గూడ సందేహించెదను.

వేదమునందు ఋషులయు, ఛందస్సులయు, దేవ
తలయు వర్ణనము వచ్చియున్నందువలన నేర్పడు తాత్పర్యమిది
యైయున్నది. ఏయే త్రికాలదర్శులగు మహర్షుల చిత్తమునందు
స్వతంత్రములగు శ్రుతులు ఆవిర్భవించినవో
అనఁగా నే యే మహాత్ముల మూలమున నా మంత్రములు
ప్రకాశపరుపఁబడినవో వారే యా మంత్రములకు ఋషులుగాఁ
జెప్పఁబడుచున్నారు. ఏయే ఛందస్సులందు శ్రుతులు రచింపఁబడి
నవో యవి యవి యా యా వేదమంత్రములకు ఛందస్సులుగాఁ
బలుకఁబడినవి. మఱియు నేయే శ్రుతులద్వారమున నేయేభగవ
చ్ఛక్తుల యుపాసనమగునో యాయా యుపాసింపఁదగిన శక్తులు ఆ
యా శ్రుతులకు దేవతలుగాఁ జెప్పఁబడెను. కనుక మనము నను
సరించి యొక్కొక్క మంత్రమునకుఁ గూడ ఋషులను, దేవత
లను ఛందస్సుల నుచ్చరింపవలసిన విధి వేదమునందుఁ గల్పింపఁబడియున్నది.
దీనిప్రయోజనమేదన? ఛందస్సుల నెఱింగినవాఁ డనుటవల

నానా [illegible] నున్నది. [illegible] ప్రత్యేక ప్రత్యేకముగా నున్నది. [illegible] స్వతంత్రముగా [illegible], [illegible] నున్నది. దేవతలను [illegible], ఋషుల [illegible] నున్నది. [illegible] [illegible], [illegible], [illegible] నున్నది. [illegible] [illegible]. [illegible]. [illegible] [illegible]

త్రిమున వేదమునందలి జ్ఞానము నర్థముచేసికొనెను. వేదమును దెలిసికొనుటకు యోగముతోఁగూడిన బుద్ధిగావలెను. దాని యత్యంతగంభీరప్రదేశమందలి రహస్యమును నిర్ధారించినవాఁడను.

“ఉత త్వః పశ్యన్న దదర్శ వాచ
ముత త్వః శృణ్వన్ న శృణోత్యేనాం
ఉతో త్వస్మై తన్వం విసస్రే
జాయేవ పత్య ఉశతీ సువాసాః॥ [ఋగ్వే॥ దశమమండలము.]

చాలమంది వేదమును జూచియు సరిగాఁ జూచుటలేదు. అనేకులు దానినివినియు సరిగావినుటలేదు. వానివారిలో నొకనికి యంగ మాధుర్యముతో మాతృత్వపూర్వకముగా వేద ముప్పుటెల్లను ధార్థాధికారినిగాఁదలఁచునో యట్టిభాగ్యశాలికే నిజస్వరూపమును జూపును. అట్టివాఁడే శ్రుతితాత్పర్యమును జక్కఁగాఁ దెలిసికొన నేడివాఁడు. ఇతరుఁడు గాఁజాలఁడు. ఇప్పుడు సర్వవేల్పులను శ్రేష్ఠ యీశ్వరునినామమేదైనచో వేలువేలుపేరులతో స్తుతించినం దువలన లాభమేమి? యనిధీరులును నిష్పక్షపాతులును విచారింపఁదగిన విషయమైయున్నది. అంగములకుఁ గల ముఖ్యమగు నామమును దద్వాచకములగు కొన్నివిశేషణములతో బూజనీయ మగును. మఱియుఁ బ్రత్యేకమగునామమును దేనికొఱకు పెట్టిన కుచున్నదో దానిని విపరీతరీతిని దాఁచుముసుగువేసి క్లిష్టమగు కల్పనతో దానికర్థములను చేయుటగూడ నవసర

మగును. యోగతత్త్వజ్ఞులు కేవలము జ్ఞానకాండము ప్రతి పాదించునదియైయున్నదో వేదమంత్రములలోను జాలదక్కువయై యొప్పును. మఱియు సన్నికటముగా నెక్కువగా నున్నకర్మకాండ విస్తారముగానుండుట సంభవించును. జగమున కాదికారణుండగు పరమేశ్వరుఁడు త్రిగుణాత్మకమైన ప్రకృతికంటెఁ బరుఁడైనవాఁ డనియు నతనిశక్తి నీశ్వరించి యే దేవతలు, ఋషులు, పితరులు, నీప్రపంచమును రక్షించుచున్నారో వారందఱు ప్రకృతియందే కలరనియు వేదరహస్యమెఱింగిన విద్వాంసులకుఁదప్పక తెలి యుఁగలదు. ఇంతియగాక, స్వర్గము మున్నగువానిని గోరు సకా మసాధకులకెల్లను దేవతలను బ్రసన్నులుగాఁ జేయుట మిక్కిలి సహాయకమైయున్నది. ఎవనిచిత్త మిహలోకమందుఁగాని పరలోక మందుఁగాని భోగములను, సుఖములను, సంపత్తినిఁ గోరుచు న్నదో యట్టిపురుషునకు దేని మిక్కిలి సరళమైనదియో యెందుఁగష్ట మెక్కువ లేదో, దేనియందు సిద్ధిగూడ నెక్కువో యట్టి యుపా యమే మానవుని గ్రహించుననుమాట నిశ్చయము. భగవం తుఁడు గీతలలో నీరీతిగా వ్రాయుచున్నాఁడు.

“ కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః॥
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా॥
కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః॥
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా॥

అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసాం
దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి॥

సకామకర్మయందు నిష్ఠనింగోరు ప్రకృతియం దాసక్తిగల జనులు దేవతలను సంతుష్టిపరచుటకై యజ్ఞము చేయుచున్నారు. ఏలయన ఈయుపాసనమువలన నాకర్షణ శీఘ్రముగా ఫలసిద్ధి నగును. ఈరీతిగానే కోరికలతోడను, భావములతోడను గూడికొనిన ప్రకృతియొక్క ప్రేరణచేత ముగ్ధులైన యా జనులు దేవతాసాధనము చేయుచున్నారు. కాని యిట్టియుపాసనాఫలము నాశము గలదగును. ఎందుకనిన దేవ యజ్ఞముఁ జేయువారు దేవలోకమునకుఁ బోవుచున్నారు. నాభక్తజనులు నాపరమధామమునకే వచ్చుచున్నారు. ప్రధానముగా సిరిసంపదలను గోరెడిజనులు రాజుకడ నొక చిన్నకొలువునందున్న పురుషుని నాశ్రయించియే తమకార్యమును నెరవేర్చుకొనుచున్నారో వారికెట్టి చక్రవర్తికడకుఁ బోవలసిన యవసరము లేదో యతనిను బోఁజాలరో యాప్రకారముగానే క్షుద్రవాసనగల తక్కువ రకపు సకామసాధకులకు భగవదుపాసనకంటె దేవతలయుపాసనయే తగినదియై శీఘ్రముగా ఫలమును గలిగించునదియు నై యున్నది. ఇట్లంగీకరింపవలసియే యుండును. కారణమేమన? వేదమునం దింద్రుండు మున్నగు దేవతలను సంతుష్టిపరచి కోరికలీడేర్చుకొనుట కేయుక్తులు చూపఁబడియున్నవో

యా యుక్తులనూ [illegible] ప్రకృతిశక్తులు ప్రసన్నములు [illegible] దని యనుభవపూర్వకముగ [illegible] తెలుపుచున్నారు. ఆది భగవంతుని దృష్టి [illegible]. [illegible] నానాప్రకృతము లన్నిటిని భగవంతుఁడీనాఁడు [illegible] గల్పించి [illegible] సమస్తమునకు ప్రేరకుఁడు [illegible]. [illegible]. నీరుఁ బ్రకృతిశక్తి [illegible] యెల్లవిధము ములను జూపుచు [illegible]? [illegible]శక్తి విద్యుచ్ఛక్తి [illegible] జనుల బుద్ధి [illegible] పాశ్చాత్యవిద్యా (సైన్సు) [illegible] మున్నవి, భౌతికశక్తి యొకటే యింత [illegible] ప్రకృతిశక్తి [illegible] కింత సామర్థ్యము [illegible] దానిని [illegible] జనుఁడే గ్రహింపఁగలఁడు. [illegible] భౌతికశక్తి [illegible] సూక్ష్మ జగమునందు ప్రకృతిశక్తి [illegible] కీర్తిని [illegible] [illegible] చూచితిమి. మనుష్యుఁడు [illegible] నాశక్తులను ప్రసన్నము చేసికొని సుఖమును, సంపత్తిని, మనోరథమును బొందఁగలఁడు. [illegible] యుక్తి నిరూపించినది. కాఁబట్టి

ఋగ్నామములన్నియు దేవతలవి. అందుచే మంత్రములందలి దేవతలను దృష్టియందుంచుకొని చేయబడుచున్నవి. ఎవరి యజ్ఞ జ్ఞమును సాధించుటకు మనుష్యులకు ఎవ్విధ జ్ఞాన ధికారము లేక యథార్థ్యజ్ఞానమార్గములు, అద్వైతమును స్పష్టము యగుచున్న, నింద్రాదినామములు లుపలక్షణములుగ యుండుట నింద్రాదిశబ్దములు పరమాత్మవాచకములై యుపాధివశ కాఁగలవు. సందియము కలదేమియు లేదు. ఎట్లనఁగా నీరీతి?

ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే॥

ఈ మంత్రమునందున్న యింద్రశబ్దము స్పష్టముగనే యథార్థో మాయాసహితుండై యనేకరూపములు ధరించుచున్న బ్రహ్మను గూర్చి చెప్పబడినదియై యున్నది. కావున మంత్రములన్నియు సృష్టి జ్ఞానములకు సంబంధించినవిగా యున్నవి గాని నిత్య సృష్టి నది, సకామములగు నైమిత్తికములు మాత్రమే నిత్య కానేరవు,

వేదభాష సాధారణముగ సంస్కృతభాషకంటె నానా విధమైన యపూర్వతయు విలక్షణత్వమును గలిగియున్నది. దీనిపై విచారణ చేసిన యూరోపీయ భాషావేత్తలో కవిలక్షణత్వమును, భావగాంభీర్యమును స్వయముగనే ప్రమాణీకరించుచున్నారు. మహామహోపాధ్యాయులు వారి విచారణమునుబట్టి సృష్టిమొదలుకొని యున్నదని సంబంధ మంగీకరింపఁబడుచున్నది.

"[illegible]
[illegible]"

[illegible] బ్రహ్మదేవుని [illegible] గాని సృష్టికిఁ బూర్వమునఁ [illegible] (మహాయుగవర్ణ[illegible]) [illegible] వేద[illegible] [illegible] వేదము [illegible] [illegible] [illegible] క్రింద [illegible] సిద్ధాంతము [illegible] [illegible] వేదము [illegible] [illegible] [illegible] విజ్ఞానము [illegible] [illegible] విజ్ఞానములు [illegible] [illegible] (శబ్దప్రమాణ[illegible]

తోపింపుమాయు) ను విలాసస్థలమును, ననంతత్వమునుయూచిన తోడను, గ్రహములు, నక్షత్రములు మొదలగువాని లోనివ తోడను బాగుగా విరాజిల్లుచున్నదియు నగు నీబాహ్య ప్రపంచము అంతములేనిదియో యెంతటిదిగా వేన్నవనుటకుగూడ వీలు లేనిదియే. కేవల మొకజ్ఞానదృష్టితోడనే మన మా ప్రపంచము ననంతముగాఁ జూచుచున్నాము. ఆ జ్ఞానవిజ్ఞానములు నిష్ఠూలజగత్తే యనంతమైనచో, ఇట్టి జ్ఞానముతోడ నమన్వయ యున్న యధ్యాత్మరాజ్య మీబాహ్యజగత్తుకంటె నిజముగా విస్త తముగా నుండుట సంభవమగును. ఇంతటి యనన్యమగు వే ములందు జ్ఞానవిజ్ఞానముల నెంతవఱకు నిక్షిప్త మొనర్చె యప్పుడు వేదవాఙ్మయము శిష్టబ్రహ్మ మొదలగువాని కింత గాఁగలదో విచారశీలుఁడగు పురుషుఁడు మాత్రము నాసించి కొనఁగలఁడు. ఇందులకు సూత్రము లున్నవి యిదియిదివఱకు.

—(*) వేదవిభాగవ్యాఖ్యానము (*)—

"అనంతా వై వేదాః" వేదము లనంతములు. వేదము లనంతము లైనప్పటికిని కల్పమునకు వేదములసంఖ్య గలవై చున్నది. ఆసంఖ్యావిషయమునందు ప్రసిద్ధమగు వేదములను గలిపి మహాభాష్యమునం దిట్లు వ్రాయబడియున్నది.

"[illegible]
[illegible]
[illegible]"

ఈ గ్రంథములలోనేకాక పురాణములలోను గూడ వేదము నాలుగువేదములుగా [illegible] విభాగింపఁబడినవి. ఎట్లనగా ఋగ్వేదమునకు [illegible] శాఖలును, సామవేదమునకు [illegible] శాఖలును, యజుర్వేదమునకు [illegible] శాఖలును [illegible] శాఖలునుగలవు. స్కాందపురాణమున చెప్పఁబడినది.

"[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]"

దీనిననుసరించి యొకటిగానున్న వేదము [illegible] వ్యాసులవారిచే నాలుగుభాగములుగా విభాగింపఁబడినది. తరువాత [illegible] భాగము (శాఖ) [illegible]. ఎట్లన ఋగ్వేదమున కిరువదినాల్గు శాఖలును, యజుర్వేదమునకు [illegible] శాఖలును, సామవేదమునకు

వేయి శాఖలు అథర్వవేదమునకుఁ [illegible] శాఖలును నున్నవి. ముక్తికోపనిషత్తులో వేదమునకు [illegible] బది శాఖలున్నట్లు ప్రమాణము కనుపడుచున్నది.

ఋగ్వేదస్య తు శాఖాః స్యురేకవింశతిసంఖ్యకాః ।
నవాధికశతం శాఖా యజుషో మారుతాత్మజ ॥
సహస్రసంఖ్యయా జాతాః శాఖాః సామ్నః [illegible]
అథర్వస్యతు శాఖాః స్యుః [illegible]

ఋగ్వేదమునకు ఇరువది యొకటి శాఖలును, [illegible] దమునకు నూటతొమ్మిది సామవేదమునకు వేయి శాఖలును అథర్వవేదమున కేబది శాఖలును గలవు. [illegible] కాలేయకాలమహిమచే వేదముల కిన్ని శాఖ లున్నప్పటికి [illegible] కాలమునఁ గేవల మొకటి రెండు శాఖలు గ[illegible] పుట మిగుల విషాదకరవిషయముగా నున్నది. [illegible] యావిర్భావ, తిరోభావములు [illegible] గును. ఇది మనపాపము యొక్కయు, [illegible] యొక్కయు ఫలమై యున్నది. [illegible] వేదములకిన్ని శాఖలున్నప్పటికి [illegible] తక్కువగా నున్నవి శాఖలు చిన్న [illegible] మిక్కిలి చక్కగా బోధపరచుకొనుటకుఁ [illegible] హాస్యమెఱుఁగఁబడి వెంటియు, వేదవిద్యకు [illegible] బూర్తిగాఁ బ్రచారముగలిగిన [illegible] తిరిగి పూర్వకాలముల

[illegible] వేదమును [illegible]గాను. ఇంకా [illegible] బ్రాహ్మణ సృష్టిలోని [illegible]ల్పములు నన్ని [illegible] వేదము విస్తృ[illegible] వియుగించినది [illegible] మంత్రభాగము, బ్రాహ్మణభాగము, ఆరణ్యక (ఉపనిషత్) భాగమును వేదాంగములు [illegible] భేదమును బట్టియు విభాగములుగా [illegible] వేదమునకెంత గొప్ప [illegible]. ఇప్పటికి హిందువులు గతి [illegible] వేదభాగమ[illegible] సారము [illegible] గాంభీర్యమును మరియు వైజ్ఞానిక [illegible] సాధారణముగ బుద్ధికి [illegible]. [illegible] యల్పజ్ఞులగుటవల్ల [illegible] అనేకగతులుగా విపరీత [illegible] మతభేదములు నవీనసంప్రదాయములు [illegible] ప్రముఖాలైనవి. కాని శాస్త్రసమ్మతమగు [illegible] వేదము సాక్షాత్కార [illegible]. ప్రకారముగా నీతము, సద్వ్రతీయము [illegible] త్రిగుణభేదమునుసరించి బ్రహ్మ, విష్ణు, శివ

లను త్రిదేవతలరూపమునుధరించి సృష్టిస్థితిలయములనెడి కార్యములను జేయుచుండునో యాత్రిపదార్థముగా నెరిఁగించు మగు వేదమునందు, ఉపాసనము, కర్మము, మరియు జ్ఞానము లను బ్రకాశపరచుటకు సంహితా, బ్రాహ్మణోపనిషద్రూప ములైన త్రిమూర్తులఁదాల్చి యావత్ప్రపంచమునకు సుఖము గల్గించుటకుఁ బ్రవర్తించుచున్నది

వేదము త్రిభాగములుగా విభాగింపఁబడినది. మంత్రభాగము బ్రాహ్మణభాగము నారణ్యకభాగములని. ఆరణ్యకములే యుపనిషత్తులకు మూలములు. ఆరణ్యకభాగములందు బ్రహ్మాత్మైకత్వమును దెలియఁబరచుటకే మూలసూత్రములుగలవు. వాని విపులీకరణమే యుపనిషత్తులుగాఁ జేయఁబడినది. ఉపనిషత్తులు నివృత్తిమార్గము నవలంబించువారలకును వానప్రస్థులకును, సన్యాసులకును, సంగ్రహింపఁబడినవి. దేనిద్వారమున బ్రహ్మ సామీప్యలాభమగునో యద్దానికి "ఉపనిషత్తు" అనిపేరు. దీనికి మూలముగానున్న యారణ్యకభాగమునకు ఆరణ్యకమను పేరెందులకు వచ్చినదనఁగా పురాతనకాలమందు నేకతపోవనము లుగలవు. వానప్రస్థులావనములందే నివసించుచుండిరి. నేఁడియు సన్యాసులుగూడ సంచరించుచుండెడివారు. అందుచే నది యరణ్యమునందే ప్రకాశపరుపఁబడినది. కాన దానికి 'ఆరణ్యక' మని పేరువచ్చినది. పరమపవిత్రములైన యుపనిషత్తుల సమూ

నాలుగు వేదములయందును ముఖ్యముగా బ్రాహ్మణభాగములు న్నవి. బ్రాహ్మణభాగము, సంహితాభాగమనునవి ముఖ్యముగాఁ గర్భస్థములను, మూలపదములను బట్టియున్నవి. యజుర్వేదమునకు ... . అర్థమును గ్రంథభేదముచేత నిదివరకుఁ జెప్పినట్టి సంహిత (...) ... ఋక్కు, యజుస్సు, సామము, అథర్వములను నాలుగు నా యా పేరులతోఁ జెప్పఁబడు నాలుగుప్రకారములుగా నున్న స్వతంత్రములగు గ్రంథములను విభాగించుటచేఁ జతుర్వేదము లని చెప్పఁబడుచున్నవి. ... మంత్రభాగముల తో డను, బ్రాహ్మణభాగములతో డను గూడి కొనిన వేదమునకే ... ఋక్కు, యజుస్సు సామము, అథర్వములనునవి శాఖలకే నామములని వఱకుఁ జెప్పఁబడియున్నది కాని ప్రత్యేకశాఖనుఁ బ్రత్యే కప్రత్యేకముగా మంత్రభాగము, బ్రాహ్మణభాగము, నారణ్య కభాగమును గలవి. కాని యిట్టి వేదము ప్రకటింపఁ బడినను ... సర్వప్రపంచమునకుఁ దెలియ లేదు. మనజాతీయుల దౌర్భాగ్యముచేతను విదేశీయుల దండయాత్రలచేతను దుర్ఘటనములచేతను. వేదములలోని ప్రధానాంశములు లోపించి పోయినవి. ఇట్లయినప్పటికిని నిప్పుడున్న యంశములు చిక్కుడు

స్తులో యదిగూడ [illegible] విశేష కల్యాణప్రదంబులై యున్నవి.

ప్రస్తుతము దొరకు వేదము [illegible] గాఁ దెలుపఁబడుచున్నది. ఋగ్వేదసంహిత పది మండలము లుగా విభజింపఁబడినది. ఆ మండలములందు ౮౫ అనువాకములు గలవు. అనువాకసమూహమునందు ౧౦౨౮ సూక్తములు గనుపడుచున్నవి. నేటికాలమునఁ బ్రచారమునందున్న గ్రంథములందు ఖండము, పరిచ్ఛేదము, [illegible] లిట్లు చెప్పఁబడుచున్నట్లే దానికి మండలము, అనువాకము, సూక్తములనునవి సమానములై యున్నవి. ఋగ్వేదము యొక్క ప్రథమమండలమునందు ౨౪ ద్వితీయమునందు ౪ తృతీయమునందు ౫, చతుర్థమునందు, ౫, పంచమ, షష్ఠ, సప్తమములలో నొక్కొక్కదానియందు ౬, అష్టమమునందు ౧౦ నవమమునందు ౭ మరియు పదియవమండలమునందు ౧౨ అను వాకములు గలవు. ఒక్కొక్క మండలమందలి సూక్తసంఖ్య చెప్పఁబడుచున్నది. మొదటి మండలము ౧౯౧, రెండవదాని యందు ౪౩ మూఁడవదానియందు ౬౨, నాల్గవదానియందు ౫౮ ఐదవదానియందు ౮౭, ఆఱవదానియందు ౭౫, ఏడవ దానియందు ౧౦౪, ఎనిమిదవదానియందు ౧౦౩, తొమ్మిదవ దానియందు ౧౧౪, వెండియు, పదియవ మండలమునందు

౧౭౦ సూత్రములున్ను [illegible] సూత్రములు [illegible] ము. మహాసూక్తి [illegible] సూక్తి, [illegible] సూక్తి, [illegible] సూక్తి, వ్యాపసూక్తి, దే [illegible] సూక్తములును [illegible] నామములు. [illegible] లము, [illegible], [illegible] గ్రంథముల [illegible] శాస్త్రము [illegible] సాఖ్యము [illegible]. [illegible] ఋగ్వేద [illegible] కూడిన ఋగ్వేదము [illegible]. ఋగ్వేదము [illegible] సనేకవ [illegible]. [illegible] నుండి [illegible] శబ్దము [illegible] గానుగలవు. [illegible] వేదవ్యాస [illegible] కీర్తను [illegible] డనుమ [illegible] సంహితను [illegible] రామ [illegible] పైలుడను [illegible] ఋగ్వేదసంహిత [illegible] తనశిష్యులగు [illegible] గాను [illegible],

వాష్కలుఁడను వానికి రెండవ భాగము నిచ్చియుండెను. బౌధ్యుఁడు, అగ్నిమాతురుఁడు, జాతుకర్ణ్యుఁడు, పరాశరుఁడు వీరు నలువురును వాష్కలమహర్షికి శిష్యులైయుండిరి. ఆమహర్షి, తాను నేర్చిన వేదసంహితను నాల్గుభాగములుగా విభజించి తనశిష్యులకు నలుగురకు నేర్పెను. ఇంద్రప్రమతియుఁ, దా నభ్యసనముఁ జేసిన వేదమును దనపుత్రుఁడగు మాండూకేయునిచే నభ్యయనము జేయించెను. పిదప మాండూకేయుఁడు తనసుతుఁడగు శాకల్యునకును, నిజశిష్యులగు, వేదమిత్రుఁడు, సౌభరి మొదలగువారలకు నుపదేశించె. తిరిగి శాకల్యుఁడుగూడ దాను నేర్చినదానిని వైదసంహితలనుగాఁ జేసి ముద్గల, గాలవ, వాత్స్య శాలీయ, శైశిరులను నామములుగల తన యైదుగురుశిష్యులకు నుపదేశించెను. ఈరీతిని ఋగ్వేదము, వివిధవిధములుగా ననేక శాఖలయందు విభజింపఁబడినది. శాఖలనుసరించి మండలము అనువాకము, మున్నగువానికిఁగూడ బహు నామములున్నవి. శౌనకమునిచే రచింపఁబడిన "చరణవ్యూహ" మను గ్రంథము నందు ఋగ్వేద మెనిమిదిభాగములుగా నున్నట్లు లిఖింపఁబడి నది. శ్రావక, చర్చక, శ్రవణీయపార, క్రమపార. క్రమరథ, క్రమజటా, క్రమశట, క్రమదండములని వానినామధేయములు. ఈ సర్వభేదములు నాల్గుపారాయణములుగా విభజింపఁబడినవి. ఋగ్వేదమున నైదుశాఖలు. ఆశ్వలాయన, సాంఖ్యాయన,

శాకల, బాష్కల, మాండూకేయములని వాని నామములు. వాని యందు ౮ అష్టకములును ౧౦ మండలములును ౨౦౦౬ వర్గములును, ౧౦౧౭ సూక్తములునున్నవి. ౧౫,౨౧౫౮ పద క్రమ వాసిష్ఠములుగను: [illegible] పదతతులును, ౧౦౫౮౦ ఋక్కు లోనిపదములును, "బాలాయణ" మను పేరితో పఠింపబడి నవి. మొదటి యష్టకమునందలి వర్గములు, [illegible] ఋక్కులును, రెండవ యష్టకమునందలి [illegible] వర్గములును [illegible] ఋక్కులును, మూడవ యష్టకమునందు [illegible] ఋక్కులును నాల్గవదానియందు ౧౭౬ ఋక్కులు, ఐదవదానియందు ౧౨౫౯ ఋక్కులు ఆరవదానియందు ౯౦౧ ఋక్కులు, ఏడవదానియందు ౨౧ ఋక్కులు ఎనిమిదవదానియందు ౫౫ ఋక్కులును గలవు. వేదమంతటి యందు [illegible] ఋక్కులనియు [illegible] జరతుష్ట్రుడు [illegible] ప్రామాణపడినది. మహాభాష్యము ననుసరించి ౨౧ శాఖలు ఋగ్వేదమునకు గలవు. అయితే ౨౧ శాఖలమాట యెట్లున్నను. ఇప్పుడైతే (౫) శాఖలుగూడ లేవు. ప్రస్తుతకాలమున కేవలము "శాకల" శాఖమాత్రమే ప్రచారమందున్నదని [illegible] విశ్వసించుచున్నారు. "బాష్కల" శాఖను ౧౦౨౭ కవితా సంఖ్యయు, "శాఖా" శాఖను ౧౫౩౦౧ కవితాసంఖ్యయు గలదు. [illegible] మతభేదమున్నది. భారతీయుల

నారదదృష్టమువలన, నేడను చాలమట్టుకుగాని యున్నదో యిట్టిమతభేదములకుఁ బ్రధానకారణమ్మై యున్నవి. ఋగ్వేదములోని బ్రాహ్మణము రెండువిధములుగా నున్నవి. 1 ఐతరేయము. 2 కౌషీతకి (సాంఖ్యాయనము) యను. ఐతరేయబ్రాహ్మణము ఎనిమిదిపఞ్చికలుగా విభాగింపఁబడినది. కౌషీతకిబ్రాహ్మణము ౩౦ అధ్యాయములుగా, నాలుగు... విభజింపఁబడినది. ఋగ్వేదములోని యారణ్యకమును "ఐతరేయారణ్యక" మనిరి. దీనియందు ౫ ఆరణ్యకములును, ౧౮ అధ్యాయము లున్నవి.

యజుర్వేదము, ముఖ్యముగా రెండుభాగములుగా విభక్తమైనది. శుక్లము, కృష్ణములని. కృష్ణయజుర్వేదసంహితను "తైత్తిరీయసంహిత" యని మారుపేరుగలదు. చరణవ్యూహమతానుసారముగాఁ గృష్ణయజుర్వేదమునకు ౮౬ శాఖలు గలవు. మహాభాష్యమతానుసారముగా యజుస్సునకు ౧౦౧ శాఖలును, ముక్తికోపనిషన్మతానుసారముగా ౧౦౯ శాఖలున్నవి. కాని యిప్పుడు యజుర్వేదమునకుఁ గలుగు ౧౨ శాఖలయు, ౧౪ ఉపశాఖలయు నామములుమాత్రము లభించుచున్నవి. చరక, ఆహారక, కఠ, ప్రాచ్యకఠ, కపిష్ఠలకఠ, ఔపమన్యవ, ఆష్టలకఠ, చారాయణీయ, వారాయణీయ, వార్తాంతవేయ, శ్వేతాశ్వతర, మైత్రాయణీయములని యా శాఖలనామములు. తైత్తి

రీయశాఖను రెండుపశాఖలుగలవు. ఔఖ్యము, ఖాండికేయము, అని. ఖాండికేయమున మహాశాఖప్రశాఖలున్నవి, ఆపస్తంబీ, బోధాయనీ, సత్యాషాఢీ, హైరణ్యకేశీ, ఔధేయము అని. మైత్రాయణీయశాఖ కేడు ఉపశాఖలుగలవు. మానవ, వారాహ, ఛాగేయ, హారిద్రవ, దుందుభ, శ్యామ, శ్యామాయనీయము అని. ఈ ఉపశాఖలు, ప్రశాఖలున్నియుఁ గలిపినచోఁ బదునాలు గగును. మంత్ర, బ్రాహ్మణాత్మకమగు కృష్ణయజుర్వేదమునఁ బహువిధములైనమంత్రములుగలవు. ఇందలి మంత్రభాగము తైత్తిరీయసంహితగా సప్తకాండములుగానున్నవి, ఒక్కొక్క-యష్టకము పెక్కుప్రపాఠకములుగలదిగానుండును. అనువాకములను బ్రశ్నములనియు, అష్టకములను ప్రపాఠకములనియు నందురు. ఒక్కొక్క యనువాకమునందుఁ బెక్కను వాకములుగలవు. ఈ గ్రంథమునందలి యనువాకముల మొత్తము ౨౧౨. వీనికిఁ బ్రజాపతి, సోముఁడు మున్నగుదేవతలు ఋషులైయున్నారు. వీనియం దశ్వమేధము, అగ్నిష్టోమము, జ్యోతిష్టోమము, రాజసూయము, అతిరాత్రము, మున్నగు క్రతువులవర్ణనమున్నది. కృష్ణయజుర్వేదమునందలి బ్రాహ్మణమునకుఁ దైత్తిరీయబ్రాహ్మణమనియు నారణ్యకమునకుఁ దైత్తిరీయారణ్యకమనియుఁ బేరు. జ్ఞానకాండమునకుఁ దైత్తిరీయోపనిషత్తుగాక శాఖలననుసరించి మైత్రాయణీయశాఖను మైత్రా

యణీయోపనిషత్తు, కఠశాఖయగు గర్భోపనిషత్తు, శ్వేతాశ్వతరోపనిషత్తు, నారాయణోపనిషత్తు మొదలగునవి యిమిడియున్నవి.

శుక్లయజుర్వేదమునకు "వాజసనేయ సంహిత" యని మఱియొకపేరుగలదు. దీనికి ఋషి యాజ్ఞవల్క్యుఁడు. దీనియందు బందొమ్మిదివందలు (౧౯౦౦)ను, దీని బ్రాహ్మణభాగమందు దేడువేలయేనూఱునందలు (౭౫౦౦) మంత్రములును గలవు. శుక్లయజుర్వేదమునకు పదునేను (౧౫) శాఖలున్నవి. జాబాల, బౌధేయ, కణ్వ, మాధ్యందిన, శాపేయ, తాపాయనీయ, కాపాల, పౌండ్రవత్స, ఆవటిక, పరమావటిక, పారాశరీయ, వైధేయ, వైనేయ, బౌధేయ, గాలవ, వైజవ, కాత్యాయనీయములని వానినామములు. వాజసనేయసంహిత, నలుబది (౪౦) యధ్యాయములుగా రెండువందలతొంబది (౨౯౦) అను వాకములుగా మఱియు ననేకకాండములుగా విభజింపఁబడినది. దర్శపౌర్ణమాస, అగ్నిష్టోమ, వాజపేయ, అగ్నిహోత్ర, చాతుర్మాస్య, షోడశీ, అశ్వమేధ, పురుషమేధము మున్నగుయజ్ఞముల వర్ణనమిందున్నది. దీనియందు వైదికయుగమునందలి సాంఘిక రీతినీతులుగూడ నున్నవి. ప్రసిద్ధమైన "శతపథబ్రాహ్మణ" మిద్దానిమాధ్యందినశాఖ కంతర్గతమైనది. దీనిబ్రాహ్మణభాగములలోఁ బదునాల్గుకాండలు గలవు. బృహదారణ్యకోపనిషత్తి కాండలలో నంతర్గతమై యున్నది. సామవేదమునకు వేయి

శాఖలుగానుండెను. వానిలో కౌథుమీయము, రాణాయనీయము, సాత్యముగ్రేయము, ప్రాంజలము, వైనభృతీయము, ప్రాచీనయోగ్య, జ్ఞానయోగ్య. కాని యిప్పుడు సంహితలును సిద్ధాంతములు మాత్రము లభించును. వానిలో రాణాయనీయ సంహిత భాగమునందుం దొమ్మిది భేదములుగలవు. రాణాయనీయము, శాట్యము, సాత్యముద్గల, ఖల్వల, మహాఖల్వల, లాంగల, కౌథుమ, గౌతమ, జైమినీయము లని వాని నామములు. ఇప్పుడు సామవేదమునకు కౌథుమశాఖ మాత్రము వాడుకయందున్నది. సామవేదమునందలి భాగములు 1 పూర్వసామము, 2 ఉత్తరసామము. పూర్వసామమునందాఱు ప్రపాఠకములుగలవు. దీనికి “ఛందార్చిక” అను పేరుగలిగియున్నది. సామవేదీయులకు ముఖ్యమగు గ్రంథమిదియే. సమస్త సామములకును దీనికి మూలభూతముగనున్నది. సామవేదము యొక్క యుత్తరభాగమును ఉత్తరార్చిక, లేక ఆరణ్యగాన మనిపేరు. సామవేదమునకు బ్రాహ్మణభాగమునందు “ఆర్షేయము” దేవతాధ్యాయము, ఉపనిషత్, వంశము, సంహితోపనిషద్బ్రాహ్మణము, సామవిధానము మున్నగు నెనిమిది బ్రాహ్మణములుగలవు. ఇక నీవేదపు ఉపనిషత్తులు ప్రసిద్ధములైనవి. ఛాందోగ్యోపనిషత్తు కేనోపనిషత్తు.

ఇక నిప్పుడు ప్రసిద్ధములగు నాల్గు వేదములలోని మంత్ర సంఖ్యను గురించి యోచింతము.

ద్వాదశానాం సహస్రాణి మంత్రాణాం త్రిశతాని:

అథర్వవేదమునందు పండ్రెండువేల మున్నూరుగల (౧౨౩౦౦) మంత్రములున్నవి. కాని ప్రస్తుతకాలమున నిరత కంటె జాలతక్కువగా మంత్రములు లభించుచున్నవి. దీనికి తొమ్మిదిశాఖలుగలవు. పైప్పల, దాంత, ప్రదాంత, స్నాత, సౌత్న, బ్రహ్మదావల, శౌనక, దేవదర్శి, చరణవిద్యా యని వానినామధేయములు. తొలుత దీనికి శాఖలనేకములుండెడివి. అయితే ప్రస్తుతకాలమందు కేవలము శౌనకశాఖ మాత్రమున్నది. శౌనకశాఖ యిరువది కాండములుగా విభజింపబడినది. అథర్వవేదమందు శత్రుపీడనము, ఆత్మరక్ష, ఆపన్నివృత్తి మొదలగు కార్యములనుగురించి యనేకమంత్రములు గలవు. వర్తమానకాలమందున్న తంత్రశాస్త్రమంతయు నథర్వవేదము నుండియే జనించినట్లు తెలియుచున్నది. అథర్వవేదములోని బ్రాహ్మణమునకు "గోపథబ్రాహ్మణ"మని పేరు. దీనిజ్ఞానకాండమందు జాలయుపనిషత్తులుండినవి. ఇప్పటికిని జాబాల, కైవల్య, ఆనందవల్లి, ఆరుణేయ, తేజోబిందు, ధ్యానబిందు, అమృతబిందు, బ్రహ్మబిందు, నాదబిందు, ప్రశ్న, ముండక, అథర్వశిరస, గర్భ, మాండూక్య, నృసింహతాపనములోనగు చాల యుపనిషత్తులు దొరకుచున్నవి.

అథర్వవేదమును గూర్చినవారివిషయమై మూడభిప్రాయములుగలవు. అథర్వుడు, అంగిరసుడను ఋషులవంశము

మంచు జన్మించిన మహర్షులచే విభాగింపబడినదని కొంద రును, భృగువంశీయులచే నిది సంకలితమైనదని మఱికొందఱును జెప్పుచున్నారు. ఇంకొందఱు అథర్వమహర్షిచేత యజ్ఞము జరిగెడి సమయమున అథర్వవేదము కూర్పబడినదని పలుకుచున్నారు. ఋక్సామయజుస్సామములు మూడు గ్రంథములును నాలుగు వేదముల నుండియే విశేషముగా సంగ్రహణసూక్తములు బయల్పడెను. దీని వలన వేదవ్యాసుడు వీటిని వరుసగా నాలుగు వేదములు విభా గింపబడినవని తెలియుచున్నది. పురాణమునందిట్లు చెప్ప బడియున్నది.

స పృథగ్వేదవృక్షస్య ప్రసాదా త్సంయతాత్మకః
సంక్షిప్య సకలాన్ వేదాం శ్చతుర్ధా వ్యభజా త్ప్రభుః॥
ఋగ్వేదః ప్రథమః ప్రోక్తో యజుర్వేద స్తతః పరః
తృతీయ స్సామవేదాఖ్య శ్చతుర్థో ఽథర్వ సంజ్ఞితః॥
ఏకవింశతిభేదేన ఋగ్వేదో భేదితో మునా
యజుర్వేదో ద్విధా ఏకశతభేదేన భేదితః॥
నవధా భేదితో ఽథర్వవేదః సామ సహస్రధా
వ్యస్త వేదతయా వ్యాస ఇతి లోకే ప్రథితో మునిః॥

వేదవ్యాసమహర్షులవారు వేదదేవుండగు సుమంతుని స్మరించి ఏకమైయున్న వేదమును నాలుగు భాగములుగా విభా గించెను. 1 ఋగ్వేదము 2 యజుర్వేదము 3 సామవేదము 4 అథర్వవేదమునైయున్నది. వానిలో నతనిచేతనే ఋగ్వేదము ౨౧ భాగములుగా, యజుర్వేదము ౧౦౧ భాగములుగా, సా

ర్వవేదము భిన్నవిభాగములుగా నొక శాఖను ఇరువది భాగ ములుగా విభాగింపబడినది. ఈ యిరువది భాగములుగా వేదమునకు శాఖలైనవి. వేదములను విభాగించినవాడగుటచే నీ మహామునికే వేద వ్యాసుడను నామము గాంచెను. ఒక్క వేదమును చతుర్విభాగము లుగా విభజించుటకు ప్రయోజనమును గనిన యెట్లనగా? యజ్ఞార్థ ముఖ్యోపయుక్తములగు వేదములోని మంత్రసమూహములను యజ్ఞ మునకు సంబంధించిన హౌత్రప్రయోగమును, యజుస్సునాధ్వ ర్యవముగ యజ్ఞీయమగు ఆధ్వర్యవ ప్రయోగమును, సామముల మున నుద్గాత్ర (దీనిలో బ్రహ్మ, యజమాన ప్రయోగముగూడ సంగతమగును) ప్రయోగమునను. ఇది అథర్వ వేదమందు శాంతిక, పౌష్టిక, ఆభిచారకాది యజ్ఞములను కర్మములను దేవ తోపాసనా రహస్యములను జ్ఞానమును బోధించుమంత్రములు నుండుటంబట్టి యొకటిగానుండు వేదమును నాల్గుభాగములుగా విభాగించుట యెల్లవిధముల యుక్తముగనే యున్నది. ఇదిగాక శాఖాభేదమునందు మతభేదమున్నది. పతంజలి మహాభాష్యము సూత్రసంహితలనుబట్టి వేదమునకు ౧౧౩౧ శాఖలును ముక్తికో పనిషత్తునుబట్టి ౧౧౨౦ శాఖలును, స్కందపురాణమును బట్టి ౧౧౩౭ శాఖలును, గలవని తెలియుచున్నది. ఇట్లు మతభేదముం డుటకు దార్శనిక కారణమంతగా నేమియు లేదు. కేవలము గ్రంథసమూహములు కొన్ని శాఖల నష్టశాఖలయినను నంతమాత్ర

ముఖ్యమైన [illegible] [illegible] ఇది. కొందఱు [illegible] [illegible]
[illegible] [illegible] సంఖ్యను [illegible] చెప్పిరి. [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] మహా
[illegible] [illegible] [illegible] [illegible]
వలయును.

భగవానుడగు శ్రీ [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
మొత్తమువలె [illegible] చెప్పబడినది. సంహితాభాగము మంత్రము,
బ్రాహ్మణము, [illegible] [illegible] ఆరణ్యకములు లేక
ఉపనిషత్తులని [illegible] వేదములను [illegible] భాగము
లైనవి. [illegible] [illegible] [illegible] భాగము [illegible]
గద్యము, పద్యము, గానము [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] భాగము [illegible] ఉపాసనాకాండ
మును బ్రాహ్మణభాగము [illegible] [illegible] కర్మకాండమును
ఉపనిషద్భాగము [illegible] ముఖ్యముగా జ్ఞానకాండమును [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible]
[illegible] భాగము [illegible] ఉపనిషద్భాగము [illegible] [illegible]
[illegible] [illegible]. ఆరణ్యకములు(ఉపనిషత్తులు)సంహితా
బ్రాహ్మణములలో [illegible] [illegible] [illegible] వేదము
నకు [illegible] భాగములు [illegible] [illegible] మంత్రము, బ్రాహ్మణ

ములను నీ రెండుభాగములతో యున్నట్లు చెప్పిరి. ఆపస్తంబమహ ర్షులవారిట్లు వ్రాయుచున్నారు.

మన్త్రబ్రాహ్మణయో ర్వేదనామధేయం॥

మంత్రమునకు, బ్రాహ్మణమునకు వేదమని పేరు. జైమినిమహర్షులవారు మంత్రము, బ్రాహ్మణములు నని రెండింటికి వేదమని వచించి లక్షణములు నిర్ణయించియున్నారు. పూర్వ మీమాంస, రెండవ అధ్యాయమునందు

“తచ్చోదకేషు మన్త్రాఖ్యా శేషే బ్రాహ్మణశబ్దః”

అని సూత్రించియున్నారు. చోదనా (ప్రేరణాలక్షణ) శ్రుతియే మంత్రము. మంత్రముకంటె మిగిలిన వేదభాగము బ్రాహ్మణము. అభిధానముయొక్క ప్రేరక విషయమును వేదము నుపదేశము చేయుచున్నదో యనగా “మన్త్రానధీష్వ” మంత్రములను జదివెదము. “మన్త్రానధ్యాపయామః” మంత్రములను జదివించెదము. అనుమున్నగునవి చోదనాలక్షణ శ్రుతి మంత్రములున్నవి. దీనినే నిష్కర్షించి యిట్లు చెప్పుచున్నారు.

యాజ్ఞికానాం సమాఖ్యానం లక్షణం దోషవర్జితం
తేఽనుష్ఠానస్మారకాదౌ, మన్త్రశబ్దం ప్రయుంజతే.

ఏ యే శ్రుతులయందు యాజ్ఞికుల సమాఖ్యానత్వము ననుష్ఠానస్మారకత్వమును, స్తుతిరూపత్వము, ఆమంత్రణోపేతత్వము లోనగు భావములు వెలుగుచున్నవో యవి మంత్రములని గ్రహింపవలసినది. దీనికంటె నితరమగు శ్రుతి బ్రాహ్మణమని

తెలిసికొనవలయును. ఎట్లనగా [illegible] వేదమంత్రములు: యజ్ఞీయా
నుష్ఠానసమయమందు [illegible] చేయవలసిన [illegible]
యున్నవి [illegible] మంత్రములని వచింపబడును. ఇంక
[illegible] ఉపయోగపడవలెనో
దానిని [illegible] బహు
విధములగా [illegible] చెప్పబడెను. [illegible] భాగము
గూడ [illegible], [illegible], [illegible] విలక్షణ
వాదము లను భేదములచే నాలుగు ప్రకారములుగా నున్నవి.
[illegible] ప్రయోగము
గలది [illegible] చెప్పబడును. [illegible] నానా శబ్దములను
భావించుటయు, [illegible] ప్రయోగించుటయు
నుండునో [illegible] తెలుపబడెను. "ఇష్టసాధనతా
విధిః" ఇష్టమును సాధించునది విధియని శాస్త్రజ్ఞులు మున్నగు
వారు [illegible]. ఎట్లనగా, ఉత్పత్తి, అధికార, వినియోగ
ప్రయోగములను భేదములచే నాలుగు ప్రకారములుగానున్నవి.
స్తుతినిందాపరవాక్యములు, విధినిషేధశేషభూతములునగు వాక్యసమూ
హం అర్థవాదమనబడును. ఈ యర్థవాదముగూడ, గుణవాదము,
అనువాదము, భూతార్థవాదము లను భేదములచే మూడు రీతు
లుగా నున్నవి. [illegible] అర్థవాదములకు చేరియున్నవి
వేదాంతవాక్యములు. ఇవి తెలియనివిషయములను తెలియు

చేసినప్పటికి సమష్టానము [illegible] నిశ్చయించుటకుఁగాని గదు. మఱియు సర్వర్షిభులు సాంఖ్యశాస్త్ర [illegible] దాని యుండెడి సమాప్తి యగుటంబట్టి [illegible] శాఖాం [illegible] గా నర్థవాదమునుగూర్చి [illegible] గానిగాను. [illegible] యున్నది.

— { బ్రాహ్మణభాగము స్వతఃప్రమాణమా?
పరతఃప్రమాణమా? }

ఇటీవలివారగు కొందఱు వేదములలోని బ్రాహ్మణభాగము పరతఃప్రమాణమనియు, సంహితలు స్వతఃప్రమాణమగు సంహితా (మంత్ర) భాగములు వేదములనియు [illegible] నైనదనియు వచించి [illegible] గోలాహలము బుట్టించియున్నారు. వేదములనఁగా నేమి? వానియొక్క వేదత్వమేమి వేదప్రామాణ్యత్వము, ప్రామాణికమగు భగవంతుని నిశ్వాసము లేక వాక్యసమూహత్వము, [illegible] జీవకల్యాణ కారిత్వము మొదలగు [illegible] నై యున్నవో యీ విషయముల నన్నిటిని నిష్పక్షపాతముగను నుదారభావముతోడను విచారించియుండినచో వారు [illegible] పాటులఁబడకుందురు. [illegible] ౧౧౩౧ లేక ౧౧౮౦ వేదశాఖలనుండి ౪ శాఖలమాత్రమే మిగిలినవి యీ నాలుగింటినే సంహిత అనఁగా స్వతఃప్రమాణమగు వేదముని

చెప్పి మిగిలినవాని [illegible] పరతఃప్రమాణములుగ శాఖలు రూపమని [illegible] వప్పుకొన్నగాఁ దెలియుచున్నది. [illegible] సిద్ధాంతము. వేదమనునది వేఱు. శాఖ [illegible] లేదు. ఇదిగాక శాఖలు పరతఃప్రమాణములని [illegible] పై నాలుగు [illegible]. ఈ నాలుగుశాఖలు స్వతఃప్రమాణము లెట్లు కాఁగలవు? సర్వశాఖలు స్వతఃప్రమాణములైనఁ గావలె. లేదా పరతఃప్రమాణములైనను గావలె. ఒకశాఖను బరతఃప్రమాణమని, మఱియొకశాఖను స్వతఃప్రమాణ మని చెప్పుట యసంబద్ధముగా నున్నది. యజుర్వేదమునకు ౧౦౧ శాఖలయందొక్క [illegible], బ్రాహ్మణ [illegible] లన్నియు వేదము. [illegible] అసంగతమగు వేదము, కల్పసూత్రముల [illegible] విరాజిల్లెను. దానిని శ్రీవేదవ్యాసులవారు నాలుగు భాగములుగా విభాగించిరి. మంత్ర, బ్రాహ్మణ, [illegible]ముగాను, నాలుగువిధములుగాను విభజింపఁబడిన యావేదమే తిరిగియనేక శాఖలయందు విభాగింపఁబడినది. ఇందులకుఁ బ్రమాణ మితః పూర్వమే యొసంగఁబడినది. ఇదియే శాస్త్రానుమోదితమైనది. మఱియొకటి యేదియు శాస్త్రసమ్మతము గానేరదు. ఎందుల

కందురా? ఈకాలమున ఋగ్వేదసంహిత, యజుస్సంహిత, సామసంహిత, అథర్వసంహితయను పేరులతో నేఁడు ప్రపంచములో నున్నవో వాటి యన్నియుఁ గలిపి ౧౧౩౧, లేక ౧౧౮౦ వేదశాఖలగును. ఏశాఖయైనను పైవానిలో నేదో యొకదానికిఁ జెందియుండుననుట ప్రత్యక్షసిద్ధమగును. ఋగ్వేదసంహిత, శాకలశాఖయనియు, అథర్వవేదసంహిత, శౌనకశాఖయనియు, యజుర్వేదసంహిత, తైత్తిరీయశాఖయనియు, మాధ్యందినశాఖ మొదలగునవి యన్నియుఁ బ్రశాఖలలోఁ జేరుననియు నీవఱకే చెప్పఁబడినది. ఆమంత్రములను మాత్రమే, బ్రాహ్మణములను చేర్చితోనున్న వేదము ౧౧౩౧ లేక ౧౧౮౦ శాఖలుగా గలదియని తేలును. వీనిలోఁ గొన్ని శాఖాసంహితలు దొరకుచున్నవి. అనేకశాఖలు లోపించినవి. అన్ని శాఖలు, సంప్రదాయములు, భగవద్వాక్యములు, స్వతఃప్రమాణములుగ నున్నవి. వేద మనంతము, వేదరత్నాకరముయొక్క గాంభీర్యమును నిర్ణయించుట యెవనికి శక్యమగును? అట్టియెడ శక్తికొలఁది విచారించినంతవఱకెప్పుడు వేదము మంత్రబ్రాహ్మణాత్మక మని యనుచున్నపుడే యొక్కొక్క శాఖామాత్రములోఁ బహుభాగమునకు బ్రాహ్మణముగూడఁ దప్పక యుండుననుట సిద్ధాంతితమగుచున్నది. సంహితాభాగమందలి మంత్రము క్రియలయొక్క ప్రయోగముగా నేరీతిగా వ్యవహరింపవలయునో దానివర్ణనముచేయు బ్రాహ్మణభాగ

మనమందఱము సంఘమునందున్నచో సమష్టిగా నిన్ని నా ప్రశ్నలకుఁ జవాబిచ్చిన విద్యార్థులకు సత్యము బ్రహ్మ మనుచు నమ్మ సిద్ధమగును. వైరాగ్యము, ఉపాసనము, జ్ఞానము వీనినన్నిటినిఁ బునాదిగాఁ జేసి. ఇది బోధించు నీవు గ్రహించిన నేను సర్వము, ఋషిత్వమును, ... ప్రత్యక్షానుభవము ను ... చెప్పి. ప్రత్యక్షయంతయు వేదాంత ... గురు ... ఇట్టి ... కాథిన్యాదిక ... సాధనము ... వేదాంత శాస్త్రము సాధనమునకు ... వలన నేను గ్రంథములకు ... దానిని ... ప్రత్యక్ష ... నా గ్రంథము, ప్రశ్నోత్తరములలోఁ ... మన ... సత్యసత్యములు (...) అనునది ... యగును. ముక్తికి ... మార్గము ...

"ఏకం సద్విప్రా బహుధా వదన్తి ..."

... వేదాంతముగా ... అయినదానిని ...

ఈ విధముగా ప్రశ్నోత్తరములు ప్రాచీనములను ... వాల యంతరములు ... భాగములు ... మార్గములైనను యున్నది. ఇట్టి సమాధానముగా మన ప్రబుద్ధులు కొందఱు వేదమునకు రహస్యములను ... దాని ... రాలినిగాఁ జేయు ... ముసుగును ... యున్నారు. కాబట్టి

యార్యావర్తమందుఁ బుట్టిన ప్రాచీనమనుష్యులను స్థితిగతు ములనెల్లఁ బట్టుదలతో విచారించి మనుస్మృతిని జాగ్రత్తగఁ జూడ వలసియున్నది.

పాపము! బ్రాహ్మణభాగ మనునదేమియు నున్నది? ఎంతపాతదది భగవద్వాక్యము గాదనియుఁ బరిశిష్టమాత్ర మనియుఁ జెప్పఁబడుచున్నది. బ్రాహ్మణము, మంత్రభాగమం దలివిషయముల క్రియానుష్ఠానమునో యుపాఖ్యానమునో యదార్థవ్యాఖ్యానమో, దాని టీకయో యైనప్పుడది వేదముగా నొప్పకుండుటకు సందేహమేమి? మంత్రభాగము నీశ్వరుని ముఖముననుండి బయలు దేరినదియో యతని నిశ్వాసముల మూలమునఁ బ్రవహించి నదియో యైనప్పుడు దాని క్రియావిధి (బ్రాహ్మణభాగము) గూడ నట్లు బయలుదేరుటగాని ప్రవహించుటగాని యెందులకు సంభవింపఁగూడదు? ఇట్లు వ్యర్థముగా లేనిపోని సంశయము లను లేవఁదీసి భగవదీయగు శ్రుతిని నంగీకరింపరానిదిగాఁ జేయుట కేవలము పక్షపాతముతో నిండిన దుర్బుద్ధికల్పనామాత్ర మైయున్నది. ఇట్టి తుచ్ఛమైన యుక్తులయందు యథార్థస్థితి యొంతమాత్రమును లేదు. కారణ మేమందురా? బ్రాహ్మణ భాగము వేదమా? కాదా? యను విషయమును నిశ్చయించు కొనుట కేరీతిగో నాలుగో పన్నెండో పన్నిసంతమాత్రమున గాని, తమ పక్షమున కనుకూలించునట్లు పెద్దయుగ్రములఁ జేసి

యేదో నాలుగవ ప్రమాణములను బాధింపని ప్రమాణముగాని యున్నప్పుడు గాని యగును. కనుక వేదమునకు వేదత్వ మెట్టిది? వేద లక్షణమేమి? ఏయే విషయము లున్నచో నది వేద మనుశ్శ్రు ముచేఁ జెప్పఁబడును? ఏయే విషయములు లేనిచో వేద మున కపౌరుషేయత్వము నశింపదు గాదు? ఇట్టి సంగతులన్ని యు బ్రాహ్మణభాగమును వేదములనుండి తీసివేయుటను ముందుగా విచారింపవలసియున్నది. ఇట్లే యెవ్వరును ప్రత్యక్ష ప్రమాణముచే గాని యనుమాన ప్రమాణముచే గాని దొరకని యట్టి వస్తువు వేదముచేతఁ దెల్పఁబడుచున్నది. ఇదియే వేదమునకు వేదత్వమని యందురనుటయే యుక్తిసహముఁ గానున్నది. ఇప్పుడు నిష్పక్షముగా విచారించినచో, ఈ శిష్టప్రత్యక్షానుమాన ములను మించినట్టి యే యాధ్యాత్మిక ప్రత్యక్షద ప్రాప్తి గలదో దానికి బ్రాహ్మణభాగము మిక్కిలి తోడ్పడుట యనేకముగాఁ గన్పడుచున్నదని యందుకే చెప్పఁగలము. కనుక, బ్రాహ్మణత్వమును సమగ్రముగా నిరూపించెడి యుపనిషత్తులు బ్రాహ్మణభాగమునందు నంతర్గతములై యున్నవి. ఇందు సంబంధించిన యాగాది వినియోగము, కర్మము, ఉపాసనము, జ్ఞానము లను నీ మూఁడింటికి పూర్ణత యుండుటవలన వేదమునకుఁ బూర్ణత్వము, సమగ్రతయు నున్నది. కనుక, ఎప్పుడైనాని యున్నట్టి బ్రహ్మభావమును బోధించు శక్తి యుండునో

యప్పుడే యావేదము పూర్ణమైన భాగము తెలియవచ్చును గాఁ గలదు. ఎప్పుడు సద్వ్యాస విద్యాసంపాదనములు పూర్ణముగా లభించబడునో యప్పుడే బ్రహ్మభావప్రాప్తి సాధ్యమగును న్నది. కర్మమూలమున సంపాదనమును, సుజ్ఞానమును, నానందభావమును, జ్ఞానమునందు భావమునుగలుగగలదు. ఈ మూడును వేదమునకుమూఁడు కాండములున్నవి. (1) మంత్రభాగమను కర్మోపాసనాకాండము 2 బ్రాహ్మణభాగము మిశ్రకాండము. 3 ఉపనిషత్ (ఉపనిషత్) భాగము జ్ఞానకాండము. ఇప్పుడు వేదములను బ్రాహ్మణభాగమును దానిలోఁ జేరిన యారణ్యకములు (ఉపనిషత్తులును) లేకుండనున్నవో తదుపరిగు వేదత్వమును సంపూర్ణత్వమును సర్వవిధముల ఖండింపబడుగలదు. "భాగ" యను పదము పలుకుటచేతనే కేవలము మంత్రము వేదముగాదను విషయమును తెలుపుచున్నది. ఎందులకంటారా? "భాగ" శబ్దము భాగాంతరమును సూచించుచున్నది. కేవలము మంత్రము వేదమయినయెడల "మంత్రభాగ" మని చెప్పుటకే మంత్రమని మాత్రము చెప్పఁబడును. ఇట్లు చెప్పఁబడినప్పుడు వీరిమాట మంత్రభాగమేకాక వేదమునకు బ్రాహ్మణము, తదంతర్భాగములగు నారణ్యకములు (నుపనిషత్తు)లనెడి భాగములుగూడ నున్నవనియు, నివన్నియుఁ గలియుటచేతనే యన్నిభాగములతో గూడిన సంపూర్ణమగు వేదమగుట సయుక్తమనునట్లు సాధకు

లను [illegible] గ్రంథము [illegible] సర్వదా
[illegible] యున్నా [illegible] నిశ్చయ
[illegible] బ్రాహ్మణము, నారణ్యకము
లను [illegible] సమ్మతములనును
[illegible]
మును. [illegible], [illegible] ప్రతిపాదింగ
[illegible] ప్రతి [illegible] యని
[illegible] గమ్ము
[illegible] బ్రాహ్మణ
భాగము [illegible] (మంత్ర) భాగమునందు
[illegible] బ్రాహ్మణభాగాం
తర్గతములు [illegible] ఈప్రకారమే
స్పష్టము [illegible] స్పష్టముగా నా
బ్రాహ్మణభాగము [illegible] యున్నవి. అందువలన
దీని [illegible] బ్రాహ్మణ [illegible] యు
[illegible] దీనిబట్టి యుక్తి విస్తారము [illegible] యు
విశేష [illegible] బ్రాహ్మణభాగమునకు భూమ
[illegible] అందువలన నిది పరతః
ప్రమాణ [illegible]. ఇదిగాక గుణ, భావ, విష
యము [illegible] నాం [illegible] బ్రాహ్మణ

భాగ మనియు వేదము మనకు నేఁడు లభ్యమగు భాగమేనని
గుణ, భావ, విషయములనుగూర్చి యుపనిషత్తు లెన్నియో చెప్పఁ
జెప్పఁబడినందునఁ దిరిగి యుపన్యసించుట యనవసరమనుచున్నాను.
త్రిగుణములయొక్కయు త్రిభావములయొక్కయు నెట్టి పూర్ణత్వ
ముండుటచేత వేదము భగవద్వాక్యమని చెప్పఁబడినదో యట్టి
లక్షణమంతయు బ్రాహ్మణభాగమునందే నిండియున్నది.
బ్రాహ్మణమునందు సాత్విక, రాజసిక, తామసగుణములకు సంబంధించిన
యభివృద్ధి కొఱకు నుపయోగపడు మార్గములు చెప్పఁ
బడినది. బ్రాహ్మణభాగమునందలి యజ్ఞకర్మలు ప్రయోగ
మూఁడేసి మూఁడేసి భావములు నిండియున్నవి. కావున పరి
శోధకులగు పండితులు దెలిసికొనఁగలరు. ఈ సంగతులన్నిఁ
టిని విచారణయందు బెట్టికొని యే భాగము స్వతఃప్రమాణము?
ఏ భాగముగాదు? అని విమర్శించుకొనవలయును. కేవలము
ప్రమాణములని చెప్పి యే నాలుగుశ్లోకములో యొసూత్రమో
చూపి వానికిఁ దప్పుడర్థములఁ జెప్పి సమన్వయించినంతమాత్ర
మున దత్త్వనిర్ణయముగాదు. కాని పాండిత్యప్రదర్శనము మాత్రమే
కాఁగలదు. శబ్దముపై శాస్త్రార్థముచేయుట యొకటి, జ్ఞానరాజ్య
మునందును భావరాజ్యమునందును బ్రవేశించుట మఱియొకటి.
ఈ రెంటికి సంబంధము లేదు. వేదము శబ్దరాజ్యమునందలి
వస్తువుగాదు. కాని జ్ఞాన, భావ, రాజ్యములందలి వస్తువై

యున్నది. [illegible] ములైన [illegible] బ్రాహ్మణభాగ [illegible] [illegible] బ్రాహ్మణభాగ [illegible]. ఈ [illegible] బ్రాహ్మణ [illegible] బ్రాహ్మణభాగమునకు ప్రామాణ్యము [illegible] చెప్పుచున్నారు.

"ఆమ్నాయస్య క్రియార్థత్వా దానర్థక్య మతదర్థానాం
తస్మాదనిత్యముచ్యతే"

(మీమాంసాశాస్త్రము అ 1 సూ 1)

ఈ సూత్రమునందు వాదిచే క్రియార్థకశ్రుతి (బ్రాహ్మణభాగము) కే వేదమని చెప్పఁబడి యితర శ్రుతి క్రియార్థకము గాదని దానికి స్వప్రామాణ్యము ప్రతిపాదింపఁబడి యున్నది. ఈ ప్రకార మీమాంసకులు పూర్వపక్షమునందు బ్రాహ్మణభాగమునకు శ్రేష్ఠతను బ్రతిపాదించి తరువాత సూత్రగతములో మంత్ర భాగమునకుఁగూడ వేదమని చెప్పి రెంటినిగూడ సమర్థించు కొనుచున్నారు.

"విధినా త్వేకవాక్యత్వాత్ స్తుత్యర్థేన విధీనాం స్యుః"

[మీమాంస, అ ౧, పా ౨, సూ ౭.]

మంత్రభాగము క్రియను సంబంధించినది గాకపోయినను విధి

యజుర్వేదములయొక్క కొన్ని భాగములచేత స్వతఃప్రమాణమగు టకుం దానికిగా నున్నది, ఎటులనగ, మంత్రభాగము స్మృతి మూలకము. స్మృతులు శాస్త్రము నిమిత్తము సుమారు ప్రామాణ్య మగుచున్నది. స్మృతులు లౌకికములగు మంత్రములు ప్రమాణ బోధించి యనుష్ఠించువారలు మనుజులగు సృష్టి యగుచున్నది. ఈ కారణముచే మంత్రములతో వేదములు స్వతఃప్రమాణమగుచున్నది. ఇట్లు బ్రహ్మవిమర్శకులగు బ్రాహ్మణములు, మంత్రములను రెండింటిని గూడ వేదమని చెప్పి బ్రాహ్మణభాగమునకుం బ్రాధాన్య మిచ్చియున్నారు.

రెండవది:— కేవలము స్వతఃప్రమాణమగుటచే సాంఖ్యాదుల సర్వదికిని బ్రాహ్మణభాగమునకుం బాహ్యప్రమాణము సిద్ధి పదు. కారణమేమనగా? అనేక ప్రమాణగ్రంథములందుం గూడ నిది యపౌరుషేయ వేదాంతర్గతమని చెప్పబడియున్నది. అందువలన దీనికి స్వతఃప్రమాణత్వము సిద్ధించబడినది.

"విధిర్విధేయస్తర్కశ్చ వేదః"

[కాత్యాయనశ్రౌతసూత్రము]

ఈసూత్రము విధి, నిషేధాత్మకస్తుతిని స్పష్టశబ్దములతో వేదమని చెప్పినది. బ్రాహ్మణభాగము విధిని నిషేధాత్మకముగానున్నది. కారణమేమన, దీనియందు జ్యోతిష్టోమము, గర్భాధానాదివిధుల వర్ణనముండుటయే మంత్రభాగము విధేయము. ఆ కారణము

[illegible] (సూత్ర (బాహ్యసాధనములు) [illegible] తెలియుచున్నది. [illegible] మనుభగవానులవారు గూడ [illegible] శాస్త్రములో నిట్లు చెప్పియున్నారు,

“[illegible]
[illegible]
[illegible]
[illegible]”

[illegible] దీనికి దృష్టాంతముగా [illegible] [illegible] [illegible] ఇదియే [illegible] భగవానుని [illegible]

యున్నారు. ఈ యజ్ఞములన్నియు బ్రాహ్మణభాగములోనివి. కాఁబట్టి బ్రాహ్మణభాగమునందు స్వార్థప్రధానములగు వేదములో సంతర్గతమైనదని యేమియునున్నది. హింసాయుక్తమగు స్థానము గూడ బ్రమాణోక్తమైనది.

అర్వాచీనులగు వారి సిద్ధాంతము ఏమనఁగా:- బ్రాహ్మణ భాగమందు బహు ప్రకారములుగా ఋషులు, మునులు రాజులు, మున్నగువారి యితిహాసములును, పురాణ గ్రంథములలోని కథలును వ్రాయఁబడియున్నవి. ఇందువలన బ్రాహ్మణభాగము వేదము గానేరదు. మఱియు: ఇతిహాస మెవనిదైయుండునో వాఁడు పుట్టినతరువాత నది వ్రాయఁబడును. గాని వాఁడు పుట్టకముందు వ్రాయుటలు లేదుగదా. మఱియు బ్రాహ్మణభాగమే యితిహాసపురాణము, గాథయునియు దీనికంటెఁ బ్రత్యేకముగా నితిహాసముగాని పురాణము మున్నగునవిగాని లేవని అర్వాచీనులు సిద్ధాంతీకరించుచున్నారు. ఈ యుక్తి యన్నివిధముల నయుక్తముగానున్నది. ఏలనఁగాఁ బురాణము వేదముకంటె భిన్నమనునట్లుగాదని తెలిసికొనవలసియున్నది. యితిహాసచరిత్రాదులేవి వేదమునందున్నవో వానినే కదా పురాణములందు సులభముగా విశదమగునట్లు వివిధ విధములుగాఁ జెప్పియున్నారు. ఉదాహరణము! శతపథ బ్రాహ్మణమునందు జలప్లావనేతిహాసము నవతారములకథయు, తైత్తిరీయ

బ్రాహ్మణమునందు వేదము సాగ్రముగను సాంప్రదాయిక చరిత్రమును గలదు. ఈ విషయములన్నియుఁ బురాణములందు వర్ణింపఁబడినవి. పురాణోక్త కొన్ని కొన్ని గాథలందుఁ బరస్పరవిరోధములున్నట్లు కనుపించుచున్నవి, ఈ విరోధములు తాత్త్వికములు గావు. కాని భావములు పరస్పర సమన్వయమునందియున్నవి. పురాణములరసిన, భావములందు సమన్వయమగును. నానాశాస్త్రములను మూలముగాఁ దెలుపఁగలవు. దీనిబట్టి బ్రాహ్మణభాగమును పురాణముగా నాదరించి సనాతనము పురాణము లనాదరించెడి వారి బుద్ధి భ్రాంతిమూలమనుట నిక్కము. సందేహములేదు. రెండవ విషయము, బ్రాహ్మణములకును బురాణములయొక్కయు సంబంధము ఉండుటబట్టియే బ్రాహ్మణభాగము పరతఃప్రమాణము గాఁగలదని వారు సిద్ధాంతీకరించుచున్నారు. ఉపనిషత్తులన్నియు సమన్వయము. ఈ విషయము వారికి బ్రాహ్మణోపనిషత్తులో.

అస్యమహతోభూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదో
యజుర్వేదస్సామవేదోఽథర్వాంగిరస ఇతిహాసః పురాణం॥

అనియున్నది. దీనిబట్టి ఋగ్వేదాదులగు చతుర్వేదములు ఇతిహాసము, పురాణము, మొదలగునవన్నియు భగవంతుని నిశ్శ్వాసరూపములని సిద్ధాంతీకరించినది. మొదట ఋగ్వేదమొదలగు నాలుగు వేదములు, మంత్రబ్రాహ్మణాత్మకములను

నదియు ౧౧౩౦ శాఖలుగలదనుటయు సిద్ధమయియున్నదిగదా. ఎందులకన, దీని నిగమాలను ప్రత్యక్షముగా సిద్ధాంతీకరించుటకు వేఱు ప్రమాణ మేదియు లేదు. ఈ సందర్భమున ఋగాది చతుర్వేదములను కేవల సంహితగను, ఇతిహాస పురాణములనే బ్రాహ్మణముగను దలంచినట్లాయెనేగాని ఇతిహాస పురాణములు పరతఃప్రమాణములెట్లు కాఁగలవు? ఏలాగనిన! ఋగ్వేదము యజుర్వేదాదులవలె ఇతిహాసపురాణములుగూడ భగవంతుని నిశ్వాసమేయైయున్నది. ఇందులకు నాశ్రుతి. నిశ్వాసము వలననే బయలువెడలిన వేదము స్వతఃప్రమాణముగను, ఇతిహాస పురాణములు పరతఃప్రమాణములుగ నగుటకుఁ గారణమేమి? భగవంతుని నిశ్వాసమునందిట్టి భేదములుండునా? నిశ్వాస శబ్దమునందు రెండు భాగములు చెప్పఁబడియున్నవి. అందలి సంగతియేమనఁగా, నిశ్వాసమునకు స్వాభావికముగా సృష్టికిఁ బూర్వమందు వేదము, ఇతిహాసము, పురాణములెల్ల ఋషుల యుల్లములందు వెల్లివిరిసినవి. దీనిరహస్యము ఋషులచేఁ జెప్పఁబడినవి. ఇక్కారణముననే వేదము సంహితగాని శాఖలుగాని యున్న చున్నవి. దీనివలన సంహిత, బ్రాహ్మణము వేదమునందుగాని స్వతఃప్రమాణములని సిద్ధాంతమగునది. నిశ్వాసశబ్దమునకు రెండవభావ మేమనఁగా. ఈశ్వరుని నిశ్వాస మాశ్వాసము లెప్పుడు వలెనే యుండెడిని. కాన సృష్టిగానే నిత్యమగు భగవంతుని

[illegible] బ్రాహ్మణములతోఁ జేరిన వేదము, [illegible], [illegible] స్వరూపము [illegible] యున్నది. వేదములు [illegible] యుగము [illegible] [illegible] న్నది. [illegible] (సూ) [illegible] చుచున్నాడు.

[illegible] ॥

[illegible] బ్రాహ్మణములను [illegible] మహా[illegible] సంహితాభాగములను. యుగాంతమున [illegible] వేదములను [illegible]. ఇంక సంహితాస మనగా [illegible] వేదములను [illegible] చెప్పుటచేత [illegible], బ్రాహ్మణమును [illegible] వేదమనుసరించి [illegible] సిద్ధించుచున్నది. ఈ [illegible] వేదములుగా మాత్ర, బ్రాహ్మణాత్మక వేదములు [illegible] మహా[illegible] సమాధి[illegible] బ్రాహ్మణములగును. అందువలన వేదమును స్వతః ప్రమాణము [illegible]. విచారించినచో బ్రాహ్మణభాగము [illegible] చున్నవి. వాని వలన బ్రాహ్మణభాగము [illegible] స్వరూపమును [illegible] గలుగ నేరదు, [illegible] బుద్ధి [illegible], [illegible]? ఎప్పుడు వేదము [illegible], [illegible] గల్పనము గలిగిన

చుటయే, యెప్పుడు వేదమునకు వేదత్వము గలదో, ఆ వేదముల నెవ్వరతో గూడయూలనిజను సర్వజ్ఞభావమును బడినదో, యందు త్రికాలజ్ఞానమున్నదో సాటువ్యవహారము గల్గియున్న యితిహాసములు పుట్టుకగూడ వానస్త్వము గలదియున్నది. బ్రాహ్మణ భాగమునందు వైదికమును బ్రాహ్మణములయందు యుప దేశముగలదు. అందువలన దానిలో నితిహాసములు సత్యముం డుటగూడ స్వతస్సిద్ధమైనదియేయగును. కనుక స్వతఃప్రమా ణముగానేరదను నెట్టివాదమునుగూడ బ్రాహ్మణ భాగమును దాకనేరదు. ఋషులు, మునులు, రాజులు మున్నగువారి యితిహాసములున్నందువలన బ్రాహ్మణభాగము స్వతఃప్రమా ణముగాదు. ఏలయన, యెవరి యితిహాసములున్నవో యావివారు పుట్టినతరువాతగదా వ్రాయబడినవని కాదము వాదించుచు న్నారు. ఈ యుక్తివాదమునకు నెట్టిప్రామాణ్యమును నిలువలేదు. ఎప్పుడు వేదము జ్ఞానస్వరూపమైనదో యప్పుడు భూత, భవిష్య ద్వర్తమాన కాలములందలి సర్వవస్తుస్థితులు దానియందుపస్థాపింపఁబడి యుండుట వేదమునకు వేదత్వమైయున్నది. ఋషులయోగశక్తి, యందు దపశ్శక్తియందుగూడ భవిష్యత్కాలస్థితి విగతకాలము కమువలెఁ జూడఁజాలెడి ప్రభావమున్నప్పుడిఁక దేశ, కాల పాత్రాపరిచ్ఛిన్నుండగును. మహర్షులకుఁగూడ గురువగు భగవంతుని వాణీరూపమగు వేదముచేత నీ గ్రంథో యెన్నాళ్లుగో

మహాభారతము, రామాయణము, పురాణములు వివిధశాస్త్రములు కూడ తనే చెప్పుచున్నాయి. కీ [illegible] ప్రస్థానము మఱియు భగవత్ ప్రమాణత్వమును గుర్తించుటకు [illegible] సాధ్యమగునా? గలరా? పతంజలిమహర్షి [illegible] వేదవిద్యావిహీనుమన్నాడు కనుడు.

"స ఏవ సాంఖ్యయోగానాం [illegible]"

ఈ మహామహర్షి [illegible] వేదములచే ప్రతిష్ఠింపబడు [illegible] పుట్టినట్టి పురాణాదులు [illegible]. ఈ వివిధశాస్త్రములు [illegible] ప్రామాణ్యము పరతః ప్రమాణము గానేరవు. [illegible] స్వతః ప్రమాణమగు భగవత్ప్రమాణ [illegible] గలరు. ఎందులకన? అందు గూడ కొన్ని [illegible] వివిధశాస్త్రములు గలవు. ఎట్లనగా గీత, ఋగ్వేదము సాంఖ్య [illegible] సాంఖ్యసూత్రములు సునక్షత్రములు, [illegible] యుద్ధగమనము వచింపబడియున్నది. ఈ సాంఖ్యదర్శనములోని తృతీయ సూక్తమున [illegible] గజము, ఉష్ట్రము [illegible] మున్నగు పశ్వములు వివరింపబడియున్నది. [illegible] లోని [illegible] సూక్తమునందు సుదాసుడను [illegible], జతుర్థమాదులు లోని [illegible] సూక్తములను కుత్సితుని [illegible],

ఇంద్రునియొక్కయు శత్రుసంహారము లిఖింపఁబడియున్నది. కుత్సుని, ఆయు, కృష్ణదస్యుల వినాశము ప్రథమ మండలము లోని ౧౦౪ వ సూక్తమునందును, సప్తమమండలములోని ౧౯. వ సూక్తమునందును గలదు. "మార్గ్యోణి" యను పార్థివుని సంగతి, ప్రథమమండలములో ౧౫౪ వ సూక్తమునందున్నది. ఈ ప్రథమ మండలములో ౧౧౭ వ సూక్తమునందు రాజర్షి యగు తుగ్రుఁడు, తనకుమారుఁడగు భుజ్యుఁడనువానిని సైన్యముతోఁగూడ దిగ్విజయముఁ జేయుటకై పంపించినట్లు వర్ణింపఁబడియున్నది. షష్ఠమండలములోని ౨౭ వ సూక్తమునందు గుజ్జము, విల్లములు మొదలగువాని వర్ణనము విశేషముగాఁ గలదు. ఈ గజ, వాజి, ధను, ర్బాణ, నర, నగేంద్ర, రాజర్షులు మొదలగువారి యితిహాసము లిన్నింటిని ఋగ్వేదము నందుఁ జూచుటవలన, ఆ మనుష్యులు మున్నుగానే జన్మించినతరువాతనే ఋగ్వేద సంహిత సృష్టియైనట్లు సిద్ధాంతము చేయనగునా? ఎప్పటికిని జేయఁగూడదు. అట్లు సిద్ధాంతమునఁజేసి మంత్రభాగముగూడఁ బరతఃప్రమాణము ననిత్యమును గావలసి వచ్చును. మెండియు నీ మనుష్యులయు, రాజర్షులయు నామముల యర్థములను గడబిడజేసి వేఱర్థములను జెప్పుటగూడఁ గేవలము పాండిత్యాభిమానమే యగును. కాని సత్యము గానేరదు. ఇదంతయు వేదమునందలి త్రికాలదర్శిత్వము నెఱుక

పఱచబడినట్లు యున్నది. వేదమునందుఁ గల్గు, కల్పాదిగను లందలి జ్ఞానము సత్యమనుటయే ప్రాణి మనుష్యులో యట్టి దానికి భూత, భవిష్య, వర్తమాన కాలములయందలి స్థితిగతులను దెలుపునటువంటి సృష్టి, స్థితి ప్రళయముల గురించి మాత్రమును గాదు. అందువలన బ్రాహ్మణభాగ మను మానుషము నట్లు సందే హింపఁ దగదు.

జైమినిమహర్షి మంత్రము బ్రాహ్మణము అను రెండును గూడ వేదమని చెప్పియుండెను కే స్వామి దయానందుఁడు బల్కెను. ఆ మహర్షులవారు తమచే రచింపఁబడిన ఋగ్వేదాదిభాష్యభూమికా దర్శనమునగూడ మంత్రములయొక్కయు, బ్రాహ్మణములయొక్కయు లక్షణములను వర్ణించి సమగ్రముగా నిట్లు సూత్రీకరించియున్నారు.

"తచ్చోదకేషు మంత్రాఖ్యా" "శేషే బ్రాహ్మణశబ్దః"

క్రియా మహార్థ స్తుతిరూపములుగా బోధించు శ్రుతులను మంత్రమని చెప్ప మంత్రములుగాక మిగిలిన వేదభాగమును బ్రాహ్మణమని యనెను. బ్రాహ్మణము వేదము గాకపోయిన చో జైమినిమహర్షి "శేషే బ్రాహ్మణశబ్దః" అను సూత్రమును రచించియుండఁడు. కారణమేమనఁ? ఒక పదార్థముయొక్క శేష మనఁ బదార్థమునకుఁ జెందియున్నది గావలెను. దానిలోనే యంతర్భూతమై యుండును. దీనిబట్టి బ్రాహ్మణభాగము వేదము

మంత్రభాగావశిష్టాంశమైనచో యున్నదే దీనికి స్వతఃప్రమాణత్వము సిద్ధించుటకే విఘ్నమగు సందేహము నుండును. న్యాయదర్శనమును రచించిన గౌతమమహర్షి, వేదప్రామాణ్యమును గూర్చి యిట్లు కటాక్షించి యున్నాడు.

"తదప్రామాణ్యమనృతవ్యాఘాతపునరుక్తదోషేభ్యః"

అనృతము, వ్యాఘాతము, పునరుక్తము నను మూఁడు దోషము లున్నందువలన వేద మప్రామాణ్యము. ఈ న్యాయదర్శనమునకు భాష్యమును రచించిన వాత్స్యాయనమహర్షి యీ సూత్రమున కిట్లు భాష్యము వ్రాసియున్నాఁడు.

"పుత్రకామః పుత్రేష్ట్యా, యజేతేతి పుత్రేష్టౌ సంస్థితాయాం పుత్రజన్మ న దృశ్యతే। దృష్టార్థస్య వాక్యస్య అనృతత్వాత్ అదృష్టార్థమపి వాక్యమగ్నిహోత్రం జుహుయాత్ స్వర్గకామః ఇత్యాద్యనృతమితి జ్ఞాయతే"

ఎవనికిఁ బుత్రేచ్ఛ గలుగునో వాఁడు "పుత్రేష్టి" యను పేరుగల యజ్ఞమును చేయవలసినదిగా వేదము చెప్పుచున్నది. అయితే పూర్వోక్తయజ్ఞమును జేసినప్పటికిఁగూడ మనుష్యుల కనేకులకుఁ బుత్రోత్పత్తి గలుగుట లేదు. అందువలనఁ బ్రత్యక్షఫలము నందనృత మున్నట్లైనచో యదృష్టఫలము (ఉదాహరణగా అగ్నిహోత్ర మాచరించినచో స్వర్గము బొందవచ్చునని) నదియుఁ గూడ మిథ్యాత్వము గలిగి యుండునని సిద్ధాంతమగుచున్నది. ఈ వాత్స్యాయనుఁడే, వ్యాఘాతదోషమును జూపుటకిట్లు లిఖించుచున్నాఁడు.

"ఉదితే హోతవ్యం, అనుదితే హోతవ్యం సమయాధ్యుషితే హోతవ్యమితి విధాయ విహితం వ్యాహన్తి, శ్యావో౽స్యాహుతిమభ్యవహరతి య ఉదితే జుహోతి, శబలో౽స్యాహుతిమభ్యవహరతి యో౽నుదితే జుహోతి శ్యావశబలౌ వా౽స్యాహుతిమభ్యవహరతో యః సమయాధ్యుషితే జుహోతి, వ్యాఘాతాచ్చాన్యతరన్మిథ్యేతి"

వ్యాఘాతదోషమునుగూడ నుదాహరించి వేదము ప్రమాణము గాదనెను. ఎట్లన, సూర్యుఁ డుదయించిన పిమ్మట హోమము చేయవలెనని యొకస్థలమునందును, తిరిగి మఱియొకస్థలమునందు సూర్యుఁ డుదయింపకముందే హోమముం గావింపవలెనని లిఖించియున్నను. ఇట్టి యుదయకాలమందు హోమము చేసిన దోషమును, సూర్యోదయమునకుం బూర్వము ముందుగా హోమము సల్పిన దోషమును జెప్పియున్నను. ఈ రెండు మాటలు పరస్పర విరుద్ధము లగుటవలన బాధితము లగుచున్నవి. దీనినే వ్యాఘాత దోషమని చెప్పుదురు. ఈ ప్రకారముగా ననృతము, వ్యాఘాతము, పునరుక్తదోషములు వేదమందుఁ గల్గుటచే దాని కప్రామాణ్యమును జూపుటకై వాత్స్యాయనమహర్షిచే నుదితహోమము, ననుదితహోమము, నగ్నిహోత్రము, బుత్రేష్టియాగము నేకాహయజ్ఞములు దృష్టాంతములుగాఁ జెప్పఁబడినవి. యీ దృష్టాంతములన్నియు బ్రాహ్మణభాగములోనివేసుమా. కావున వాత్స్యాయనమహర్షిచేఁగూడ బ్రాహ్మణభాగము వేదమని చెప్పఁబడినట్లు సిద్ధాంతితమయినది. మఱియు నీసంగతి యీ దృష్టాంతములవలన మనువుచేతఁ గూడ నంగీకరింపఁబడిన శ్లోకములోనే వచింపఁబడినది.

"విధ్యర్థ వాదానువాద వచన వినియోగాత్"

వాత్స్యాయనమహర్షి, యీ సూత్రమునకు భాష్యము చేయు పట్టున విధి, అర్థవాదము, అనువాదములను చెప్పగల మూఁడు విధములుగానుండు వచనముల లక్షణమును వ్రాసియున్నాఁడు. మఱియునతఁడు, వానికిఁగల సంబంధమును గన్పరచి యీ వచనములను లౌకికవచనము లని మఱి బ్రాహ్మణభాగము వేదము గాదని వచించువారి వాదించుట [illegible] చున్నది. ఎందులకనఁగా? అతనిచేతఁ దాఁజెప్పిన సూత్రమునకుఁ యనేకదృష్టాంతములతో బ్రాహ్మణభాగము వేదమని చెప్పబడెను. మఱియు నీ సూత్రపుభాష్యమునకుఁ గూడ నిట్లు లిఖించెను.

"విధిస్తు నియోగోఽనుజ్ఞా వా యథా అగ్నిహోత్రం
జుహుయాత్ స్వర్గకామః"

అతఁడిట్లు చెప్పి తనచేఁ దాఁజెప్పఁబడిన యభిప్రాయమునే బలపరచుకొని యున్నాఁడు. కాని భంగించుకొని యుండలేదు. విచారణీయాంశము మఱియొకటి గలదు, వేదమెప్పుడు పూర్ణవస్తువైనదో యప్పుడు దానియందు లౌకికములు, నలౌకికములు నగు సర్వవిషయములును నుండఁగలవు. వేదమునందు లౌకికములగు పదార్థవిద్య (ఫిజిక్సు) కు సంబంధించినమాటలునుగలవు. మఱియు నలౌకికములగు బ్రహ్మజ్ఞానము

బాధించునవి వచనములనుగలవని మీమాంసకులచే చెప్పఁబడినది. దీనిం బట్టి బ్రాహ్మణభాగమునకు విధివాదము, అర్థవాదము మున్నగా గల వచనములున్నవని దానిని సాక్షిక రాజ్యమునుండి క్రిందఁబడ వేసి సాక్షిక రాజ్యములోనికిఁ దీసికొనివచ్చెడి ప్రయత్నము విచారశీలురని పనిగాని, వేదమునందలి రహస్యమును జ్ఞాన మెఱింగిన వాదియనిగాని కాఁజాలరు. ఈ కారణమువలన నిట్టి భ్రమను లోఁబడఁ దగదు. మహాభాష్యకారులవారు వేదప్రమాణమును గూర్చి దృష్టాంతములనిచ్చు సమయమునందు బ్రాహ్మణభాగమునందున నేమంత్రమును దృష్టాంతముగా నొసఁగియుండలేదు. ఇందువలన గౌ, వాజి, ప్రభృతి లౌకికదృష్టాంతములను బ్రాహ్మణభాగములోనికి లాగి దానిని వేదత్వమునుండి పడఁ ద్రోయఁబూనరాదు. కాని యీ సిద్ధాంత మత్యంత మకించిత్కరముగానున్నది. ఏమహాత్ముఁడైనను తొలుతనే ప్రతిజ్ఞగావించి దృష్టాంతము లీఁబడెను. కాని ప్రసంగమును బట్టియుఁ బ్రయోజనము ననుసరించియు నవి నచ్చుచుండును. దీనిబట్టి మహాభాష్యకారులు ప్రసంగము వెంటనుండు దృష్టాంతములవలనఁ బ్రయోజనము సిద్ధించునో యంతవఱకు మాత్రమే దృష్టాంతములిచ్చి యుండవచ్చునని తెలియుచున్నది. ఈ విషయము దవి మంత్రభాగమునుండి యిచ్చినారా? బ్రాహ్మణభాగమునుండి యిచ్చినారా? బ్రాహ్మణభాగమునుండి యీయనందున దానికిఁ

బ్రాహ్మణ్యము లేదను నిట్టిచింత నశనమగును సూనసరణి చూత్రేక. ఎందుకనగా, దృష్టాంతము సాధారణముగా సూచనద్వార నిష యక ముండినది. కాని వేదభాగమును నవి సూచించినగాదు. వెండియు గుఱ్ఱము, గోవు, మొదలగు దృష్టాంతములు బ్రాహ్మణ భాగమునందుంట గాదు. ఇట్టి యశ్వ ముష్ట్ర గోవాజి ప్రభృతి దృష్టాంతము లున్నవోయని యన్నియు బ్రాహ్మణభాగ ములోనివే కావలయునని చెప్పిన సిద్ధాంత మసంగతముగా గనుపడని దని నమ్ముడు. ఇట్లు, శ్రుతి, స్మృతి, పురాణ, దర్శన, సూత్ర భాష్యములు లోనగు నెల్ల ప్రామాణికగ్రంథములను పరిశ్ర వహించి విచారించినచో మంత్రబ్రాహ్మణములు రెండును వేదములోని భాగములే యని విశదముగా తెలియగలదు. కాబట్టి కర్మము, నుపాసనము, జ్ఞానములను నీమూడిటికి మూలమును సమస్తజీవులకు సంసారసముద్రమును దాటుటకై మంత్ర బ్రాహ్మణారణ్యకోపనిషదుగ ప్రసిద్ధముగా బ్రకాశిల్లు వేద మేకమాత్రాశ్రయస్థలముయున్నది. ఇందుసందేహములేదని తెలిసికొనుడు.

—(*) నిశ్చితసిద్ధాంతవిషయములు (*)—

ఇంతవఱకు కొనర్చిన సిద్ధాంతములనుబట్టి యీవిషయములు నిశ్చయమగుచున్నవి. వేద మనాది. వేదాపౌరుషేయ ప్రమాణము వలన వేదము భగవద్వాక్యమగుచున్నది! వేదమునిత్యము. వేదము

శాస్త్రములలోఁ జాల [illegible] గొంతవరకు. వేదప్రామాణ్య విషయమునందు [illegible] ముఖ్యముగాను. త్రిభా వాత్మకము, [illegible] వేదము భావములలోనను సాధకారములలోనను [illegible] మగుచున్నది. వేదము, నిత్యమును, నాశరహితమును నగు విషయములన్నిటిని [illegible] దెలుపును. వేదము, సంశయము విపర్యయము మున్నగు దోషములు లేనిది. వేదము, పరమేశ్వర చేత, మనుష్యులయొక్క శ్రేయస్సునకై ప్రకటింపఁ బడియుం డెను. వేదము, ధర్మము, అర్థము, కామము, మోక్షములను చతుర్విధపురుషార్థములను సమగ్రముగా నిచ్చునది. వేదము లోని మంత్రములు, [illegible] నున్నవి. పద్యరూప ముగా నున్నవి, గద్యరూపముగా నున్నవి, ఋక్కులు, యజుస్సు, సామము, అధర్వము వేదములలో నాలుగు రీతులుగా నున్నవి. ఇట్టివను వేదము శాస్త్రములకెల్ల మూలము. మహాప్రళయమునందును వేదమునకు నాశనము లేదు. మహాప్రళయానంతరము నీ వేదములు [illegible] బరమాత్మ [illegible] చేయఁబడును. సృష్ట్యాదియందు వేదము పరమాత్మ [illegible] మూలమున భాసిల్లి సృష్టినిచేయుటకు బ్రహ్మయొక్క [illegible] మహర్షుల [illegible]

ప్రకాశితమై యుండునట్టి ముఖ్యార్థములను వెల్లడించునట్టిదగు (వర్ణ) సమూహము స్వాభావికముగా ప్రకాశకమగు మన్నది. వేదము పూర్వోత్తరకాండములుగను, ప్రకరణములును వి) భాగములుగను విభజింపబడి యున్నది. జనులకు లౌకికోన్నతిని, పారలౌకికోన్నతిని సిద్ధింపజేయునట్టి సకలవిధములగు సంపూర్ణ విషయములు సర్వము నిండియున్నవి. వేదము, మంత్రభాగము, బ్రాహ్మణభాగము, ఆరణ్యకభాగము లను మూడుభాగములుగాను, కర్మకాండము, ఉపాసనాకాండము, జ్ఞానకాండము లను మూడుకాండములుగాను విభాగింపబడి నది. మంత్రభాగముగాకున్న బ్రాహ్మణభాగము, ఉపనిషద్భాగములను విభాగించి వేదమే యున్నది. సాధారణముగ నేమియు లేదు. వేదములోని యొక్కొక్క మంత్రము, ప్రయోగములతోను త్రిభాషణములతోను వ్యాఖ్యానించబడును. కాన వేదమే సర్వమును లని యనుటకును సందియము లేదు. వేదములోని యొక్కొక్క మంత్రము త్రిభావనమునకు త్రివిధార్థప్రకాశకమై యున్నది. దీని సంపూర్ణ భావార్థము ఏ భాగమునకైనను గోచరించునదిగాదు. వీనిని యోగులు, తపస్వులు మాత్రమే తెలిసికొనగలరు. శిక్ష, కల్పము, మొదలగు వేదమునకు షడంగములను వైదికములగు సప్తదర్శనములను సహస్రశాఖలతో సృష్టియను సముదాయమే యని వేద విజ్ఞాన సముదాయము

[illegible]గాఁ జెప్పఁబడు వేదార్థము [illegible] యసంభవము. ఈ
కారణముచే [illegible], వేదార్థమును గ్రహింపఁజాలరు
[illegible] ఛందస్సును, దేవతను, ఋషిని, విని[illegible]
[illegible], నా ఋషులు [illegible]
[illegible] దినములం[illegible]
తరగతులవారు [illegible]
[illegible]
లేదని [illegible] స్వర[illegible] నిన్నారు. [illegible]
[illegible] వేద [illegible]. కాని [illegible]
[illegible] వేదములను [illegible] ప్రవర్తితము[illegible].

[illegible]
[illegible]
[illegible] బ్రాహ్మణములు, [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] బ్రాహ్మణభాగములను [illegible]
[illegible] ప్రమాణమును
[illegible]భాగము, [illegible]భాగము,
[illegible]

నానియొక్క. [illegible] విస్ఫుట
విజ్ఞానవిరుద్ధము గానేరదు.

వేదాంతిదృష్టిని విజ్ఞానమును [illegible] యోగా
బడి [illegible] ది.
జ్ఞాన మాహాత్మ్యస్వరూపము. [illegible] గుండే
నిత్యతృప్తుడయినట్టి [illegible] జ్ఞానాభిదృష్టిని, [illegible] నాలుగు
దశలు గలవని తత్త్వజ్ఞానులు [illegible] నార్లు.
ఆభాసజ్ఞానము దార్శనికజ్ఞానము, [illegible] జ్ఞానము, స్వానుభవ
జ్ఞానములని నాలుగు నామములు. స్వానుభవజ్ఞానము [illegible] ముక్తి
నొసంగెడి మహావిద్యగను [illegible] జ్ఞానప్రకా
శకుడను, జ్ఞానప్రచారకుడును భగవంతుడని [illegible] పరా
శక్తిగల ప్రవక్తలు [illegible] న్నవి.
జ్ఞానమందలి [illegible] జ్ఞానముద్రప్రచా
రకులైన ఋషుల [illegible]
మంబడును. [illegible] ప్రకారము [illegible]
మునకును భగవంతునియందు [illegible]
ననసరమయినప్పుడెల్ల ప్రభావమునందు ప్రభావమున్నవో
యట్లే యజ్ఞాననివృత్తికొరకును, జ్ఞానప్రవృత్తికొరకును [illegible]
నిత్యముక్తులయిన [illegible]
సమయ సమయములందు [illegible] లుదేరుచున్నవి. ఈ ఋషులు పూర్ణ

[illegible] మన్వంతర [illegible] సమయము
మున [illegible]. ఈ సమయమునందున్న మన్వంతరముల
[illegible] ప్రకాశింపఁ జేయుటకు [illegible]
[illegible] పూర్ణావ
[illegible] స్వయముగాఁ బ్రకా
శించు [illegible] వేదములు [illegible]
గాఁ [illegible] మన్వంతరము [illegible]
[illegible]. [illegible], పర్యవ,
[illegible], నిదిధ్యాసన [illegible] వేదా
[illegible] జ్ఞానమునకుఁ దగ్గియగు మహా
[illegible] మితరమహా
[illegible] మొదలగు వేదము
[illegible]. ఇదియే వేదా
[illegible] రహస్యము. [illegible]
[illegible]
[illegible].

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీ

వేదాంగములు

శ్లో॥ షడంగ సముపేతాయ
సప్తదర్శ్యాయ [illegible]
నమః పురాణపుర్షాయ
బ్రహ్మణే వేదరూపిణే॥

(షడంగాపద్యాని)

వేదార్థము సాధారణముగా [illegible] సమాధియందున్న పురుషులే బ్రహ్మవిద్యయందు సమర్థులగుదురు. సమాధి యుక్తాంతఃకరణములుగల [illegible] వేదముయొక్క యథార్థమును సత్యమును గ్రహించగలరు. యోగిపదమును బొందిన సద్బ్రహ్మవంతుడు [illegible] నుండును

"మనుష్యాణాం సహస్రేషు, కశ్చిద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం, కశ్చిన్మాం వేత్తి తత్త్వతః"

([illegible])

వేలకొలందిగనున్న మనుష్యులలో [illegible] యోగియగుటకుఁ బ్రయత్నించుచుండును. [illegible]

[illegible] భగవత్సాక్షాత్కారమును [illegible]. వేదశాస్త్రము జ్ఞానమును, విజ్ఞానమును [illegible] మనుష్యుడు లౌకిక [illegible] యుక్తిగనో సర్వసాధార[illegible]. మరియు వేద మలౌకిక జ్ఞాన[illegible] పురుషార్థముల మూల[illegible] [illegible] యసాధారణ ప్రయత్న[illegible] సాధారణములైన [illegible] మున్నగువానిని [illegible] సర్వ సంస్కృతగ్రంథములను [illegible] కేవలము సామాన్య[illegible] [illegible].

[illegible] యోగ్యతను సంపాదింపనిదే [illegible]. [illegible] గ్రహించు[illegible]. [illegible] పురుషుని [illegible] [illegible], [illegible] భావము, చరిత్ర), మున్నగు [illegible] వలసిన యవసర[illegible]. [illegible] వలన [illegible] వీలుగల్గును. ఈ నియ

మము ననుసరించి షడంగములను సాంగోపాంగముగా నభ్యసించి నప్పుడే వేదాధ్యయనమును సులభముగను తాత్పర్యజ్ఞానముతో గ్రహిం చెడిబుద్ధి సంపాదింపఁ బడును.

"శిక్షా కల్పో, వ్యాకరణం, నిరుక్తం, ఛన్దో, జ్యోతిషమితి"

(ముండకోపనిషత్తు)

శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందము, జ్యోతిషము, లని వైదిక షడంగనామములు.

"ఛందః పాదౌ తు వేదస్య, హస్తౌ కల్పోஉథ పఠ్యతే
జ్యోతిషామయనం చక్షు ర్నిరుక్తం శ్రోత్రముచ్యతే
శిక్షా ఘ్రాణం తు వేదస్య, ముఖం వ్యాకరణం స్మృతం"

ఈ వేదపురుషునకు ఛందశ్శాస్త్రము పాదములును, కల్పశాస్త్రము (కర్మకాండగ్రంథము) హస్తములును, జ్యోతిశ్శాస్త్రము నేత్రములును, నిరుక్తశాస్త్రము కర్ణములును, శిక్షాశాస్త్రము నాసికయును, వ్యాకరణశాస్త్రము ముఖమును నై యున్నవి.

—(శిక్షా శాస్త్రము.)—

శిక్షాశాస్త్రము నాదు వేదమును బఠించుటకు [illegible]టముగానున్నది. వైదికజ్ఞానమును గడించుటకుఁ [illegible] మొదటిమెట్టు. ఈకారణముచేత శిక్షాశాస్త్రమున్ని [illegible] దొలుత నేర్వవలసినయవసరమున్నది. శబ్దములో [illegible] [illegible]వమునకు, వాచకములో [illegible] వాక్యములకును వా[illegible]

త్మ్యసమానమగును. ఇట్టిమనము సర్వశాస్త్రములచే
బాలుర బుద్ధికిని విశదీకరింపబడెను. నిత్యమగు శబ్దము తన
పూర్ణస్వరూపముతో నాద్యంతరహితమై యుత్పన్నమై శబ్దశక్తి
పూర్ణముగా ప్రకాశింపబడుచున్నది. లౌకిక శక్తిగల
వేదములోని సర్వమంత్రములను నిత్యశక్తితో
కూడిన సంగీతము స్వరములతో బాధించిన పూర్ణలాభముగలుగ
గలదు. వేదము శబ్దమయమగు బ్రహ్మము. మరియు శబ్దవిద్యాస
ములోనున్న శక్తినిక్రమమునను సరించి వేదములు బఠించుటకు
గాని గానము చేయుటకుగాని తగినపద్ధతి గాంధర్వశాస్త్రము
నందు విశదీకరింపబడినది. శబ్దము, వర్ణాత్మకము, ధ్వన్యా
త్మకము. అను భేదములతో రెండువిధములు విభజింపబడినది.
ఈ వేదప్రామాణము కేవల వర్ణాత్మక శిక్షారీతిము
ప్రాతిశాఖ్యభేదములతో వ్యాకరణశిక్షాశాస్త్రమునందు బాగుగా
పరిపాలింపబడియున్నది. మరియు ధ్వన్యాత్మకప్రకరణము "సప్తము"
మున్నగు విభాగము ననుసరించి గాంధర్వము మున్నగు నుప
వేదములందు వర్ణింపబడినవి. శబ్దబ్రహ్మయొక్క ప్రాస్వాది
విభాగమును, గానోపయోగమును సప్తస్వరవిభాగమును దాని
పూర్ణస్వరూపమును బ్రకాశింపబడగలదు. స్వరముననుప్రాస్వము
మున్నగు సమానమగు సాధారణ భేదములును, సప్తములోనగు

నే యసాధారణభేదములును గలవు, సాధారణము, అసాధారణము, ననుటం బట్టి వానిమూలమున సాధారణశక్తియు, నసాధారణశక్తియు నుత్పత్తి యగుచున్నవి. సామగానముగాను సంగీత సంబంధమున్నందున సామవేదమహిమ యన్నిటికంటెం బ్రశస్తమనవని చెప్పఁబడినది. వేదముయొక్క సాధారణశిక్షయందు నేవలము హ్రస్వములోనగు మూఁడు స్వరభేదముల వర్ణనము, పాఠశైలియు, హస్తచాలనాది బహిఃక్రియాశైలియు వచింపఁబడియున్నది. మఱియు సామవేదమునకు సంబంధించిన సంగీత శిక్షయం దీమూఁడు స్వరభేదములతో నింక నేడు స్వరముల యుత్పత్తిని జూపించి వానితో నేర్పడుచే "మూర్ఛన" యన్నగు వానిని, నసాధారణ సూక్ష్మశక్తుల యుత్పత్తిమూలమున శబ్ద విజ్ఞానమును, వెండియుఁ గొన్ని విశేషముల యలౌకికత్వమును, ప్రకటింపఁబడియున్నవి. పూజ్యపాదులగు మహర్షుల మూలమునఁ బ్రకటింపఁబడిన గాంధర్వోపవేదమును నేఁటికాలమున సంగీతశాస్త్రమును కేవల లౌకికానందకరకళయని తలంచినట్లు తలంపఁగూడదు. మన యార్యుల సంగీతవిద్య, గొప్పవైజ్ఞానిక శాస్త్రము; మఱియు నీ యలౌకికవిద్యయొక్క సహాయము చేతనే వేదమంత్రములనుండి యలౌకికశక్తు లుత్పత్తి యగుచున్నవి. పూజ్యపాదులగు నారదుఁడు లోనగు మహర్షులు రచించిన శిక్షాగ్రంథములను జదివిన యెడల హ్రస్వాది స్వర

త్రియ ప్రస్తారమువలన సప్తస్వరములును, నిరువదియొకటి మూర్ఛనలును, నిరువదిరెండు శ్రుతులును, దరువాత వీని వ్యాపకమువలన ననేక రాగములును, ననేకరాగిణులు నేర్పాట్లుద్భవించినసంగతి చక్కఁగాఁ దెలియఁగలదు. సంగీతరత్నాకరమం దిట్లు వచింపఁబడి యున్నది.

"శ్రుతిభ్యస్స్యు స్వరాః షడ్జ ర్షభ గాంధార మధ్యమాః
పంచమో ధైవతశ్చాథ నిషాద ఇతిసప్త తే॥
తేషాంసంజ్ఞాస్సరిగమ పధనీత్యపరామతాః
దీప్తా యతాచ కరుణా మృదుర్మధ్యేతి జాతయః॥
శ్రుతీనాం పంచతాసాంచ స్వరేష్వేవం వ్యవస్థితాః
తేమంద్ర మధ్యతారాఖ్య స్థానభేదాత్త్రిధామతాః॥
తఏవ వికృతావస్థా ద్వాదశ ప్రతిపాదితాః"

ఈస్వరవిభాగమువలన మనుష్యుని చిత్తమందెట్టి ప్రభావముగల్గుట సంభవించును! ఈ నరుని శరీరముగూడ నొకయల్పబ్రహ్మాండము. సృష్టిప్రకరణ మందలి యేనియమము బ్రహ్మాండమునందున్నదో యానియమమే యీశరీరమునందు గూడ నున్నట్లు కనుపడుచున్నది. ఈ సృష్టి నియమము ననుసరించి శబ్దసృష్టి, త్రిగుణభేదమువలనఁ బ్రథమస్థూలావస్థయందు హ్రస్వము మొదలగు మూఁడు భేదములతోడను, ద్వితీయ సూక్ష్మదశయందు సృష్టికి స్వాభావికములగు సప్తభేదముల మాదిరి సప్తభేదములతోఁ గూడికొన్నదియు నగుచున్నది.

ఈ రెండు భేదముల ననుసరించియే శిక్షాశాస్త్రములు రచింపఁబడినవి.

> ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థా న్మనో యుంక్తే వివక్షయా
> మనః కాయాగ్ని మాహంతి స ప్రేరయతి మారుతం॥
> మారుత స్తూరసి చరన్ మంద్రం జనయతి స్వరం॥
>
> (పాణినీయశిక్ష)

ఈ శరీరమందు స్వరసంబంధమైన సృష్టియగుచున్న సమయమునందా సృష్టి నియమము ననుసరించి తొలుత నాత్మ ప్రేరణముచే బుద్ధి, మనము, ప్రాణశక్తి, ప్రాణవాయువును క్రమముగాఁ బ్రేరేపింపఁబడి పిమ్మట శబ్దముజనించెడి సమయములో శరీరమందలి యాయా విశేషస్థానములను స్పృశించుచు శబ్దములను బ్రకటించుచున్నవి. ఒక్కొక్క స్వరముతోఁ గూడ నాత్మకుఁ దాదాత్మ్య (అభేద) సంబంధము గలదు. కాని యాత్మశక్తి, సరియైన శబ్దముయొక్క యాశ్రయముచే ధ్వనితమగుచున్నప్పుడే సంపూర్ణరూపముతోఁ బ్రకాశముగాఁగలదు. ఒక్కొక్క యధ్యాత్మ భావమునకుఁగల యధిభూతస్వరము నడుమ నున్న యాధిదైవశక్తి, కార్యకారిణి యగునప్పుడే యున్నదున్నట్లు ప్రకటనమగును. ఇఁక నేమన, పూర్వక్రమము ననుసరించి కార్యకారిణియగు నాధిదైవశక్తి యెల్లచోట్ల నిలుకడగా నుండని యెడలను, వాయువును శబ్దముగాఁ బరిణతము చేయకమునుపే బలహీనమైన యెడలను, నే స్వరమూలమున

నెట్టిశక్తి ప్రకటనమగుట కనకాశముండెడిదో యందట్టిది గలుగ నేరదు. దీనింబట్టి వేదమంత్రరూపమైన శబ్దబ్రహ్మమును నిజసంపూర్ణశక్తితోఁ గూడికొన్న భావమునందు స్థిరము చేయుటకై యీ శిక్షాశాస్త్రము రచింపఁబడినది. ఒక్కొక్క వేదమందలి యొక్కొక్క శాఖయొక్క యుచ్చారణమునకై శిక్షాగ్రంథము లుండెడివి. వీనిని "ప్రతిశాఖ" లని కూడఁబిల్చు చుండిరి. ప్రస్తుతసమయమందు సాధారణ శిక్షావిషయమై చాలఁగొలఁది గ్రంథములే చిక్కుచున్నవి. మఱియు మిక్కిలి యెక్కువగానున్న సామశిక్షాగ్రంథములు దాదాపు లోపించి పోయినవి. ఇట్లులోపించిపోవుటచే నార్యజాతికిఁ దీరనినష్టము గల్గినది. సామగాన యథార్థశైలి, ననుసంధాన పూర్వకముగాఁ బ్రకటించుట యత్యావశ్యకమై యున్నది.

—(*) కల్పశాస్త్రము (*)—

మంత్రమునకు సంబంధించిన క్రియలచే సిద్ధించిన యంశ ములంగూర్చి వర్ణించునది కల్పశాస్త్రమని చెప్పఁబడును. సరి యైనపద్ధతిలేక ప్రకాశపరుపఁబడిన శబ్దబ్రహ్మరూపములగు వేద మంత్రములు ఫలప్రదములు గాఁ జాలనియట్లే వైదికక్రియలచే సిద్ధమైన యంశమందు నొక్కొక్కక్రియ యొక్క వైదిక కర్మ యందలి విజ్ఞానానుకూలమగు సాధనయుక్తి నవలంబింపనంత వఱకు నీ క్రియాసిద్ధాంత మెన్నటికిని సంపూర్ణఫలము నొసంగఁ

జాలదు. ఈవేదాంగమునందు "అగ్నిష్టోమము" మున్నగు నానా యాగములను, "ఉపనయనము" లోనగు నానాసంస్కారము లను, బ్రహ్మచర్యము, గార్హస్థ్యము మొదలగు నాశ్రమములకు సంబంధించిన నానాకర్మములను, బహిరంగముగా సాధించెడి విధులు పరిపూర్ణముగాఁ జెప్పబడినవి. ఈ ప్రపంచము కర్మ మయము. ఇందువలన వేదములందుఁ గర్మాధికారమన్నిటి కంటె నధికకారణమగుటచేతఁ గల్పశాస్త్రముగూడ మిక్కిలి యెక్కువగానున్నది. వేదమన్ని శాఖలలో విభాగింపఁబడినదో యన్నియే స్వతంత్రములగు కల్పశాస్త్రములునుగలవు. ఈ శాస్త్రము సూత్రబద్ధమైనందున "కల్పసూత్ర" మనునామము తోఁ బ్రసిద్ధినిగాంచినది. ముఖమునుండి యెట్టి భావద్యోతక శబ్దము బయలువెడలునో యట్టిభావముతోఁ గూడిన బహిర్లక్ష ణములు గనుపరచినయెడల శబ్దమునకుఁగలశక్తి యింకనెంతో చెనధికముగుచుండుట లోకమునందుఁగూడ దృష్టిగోచరమగు చున్నది. ఫలితాంశమేమన, అంతర్జగత్తు, బహిర్జగత్తు, స్వరూ పబ్రహ్మము, శబ్దబ్రహ్మము, కారణబ్రహ్మము, కార్యబ్రహ్మ ములకుఁ దాదాత్మ్య సంబంధమున్నకారణమునుబట్టి వైజ్ఞానిక యుక్తిచే నిర్ణయింపఁబడిన కర్మకాండములోని ప్రక్రియానమూ హము వేదమందున్న యధ్యాత్మలక్ష్యమును సాధించుటకుఁ బరమావశ్యకమైయున్నది. సందియమించుకఁ బొందుపనిలేదు. వేద

ములోని ౧౧౩౧ శాఖలలో నెవరేశాఖకుఁ జెందినవారో వారు స్వశాఖలననుసరించి తమ కల్పసూత్రముల తోడ్పాటుతోఁ దమకు విహితములగు కర్మములను నియమములకుఁ లోఁబడిచేసి యభ్యుదయ నిశ్శ్రేయసములను బొందవలయునని కల్పశాస్త్ర తాత్పర్యము. నేఁటికాలమున వేదమందలి సంహితా, బ్రాహ్మణారణ్యకభాగములలో శతాంశముగూడ లభింపనియట్లే యతి విస్తృతమైన కల్పసూత్రములోఁగూడ నూఱవవంతు చిక్కుట లేదు. ప్రస్తుతముసఁ గ్రియాకాండమునందు వ్యవహారములో నున్న కల్పసూత్రములు ముఖ్యముగా మూఁడుభాగములందు విభాగింపఁబడినది. శ్రౌతసూత్రము, ధర్మసూత్రము, గృహ్యసూత్రము, లని వానినామములు. శ్రౌతసూత్రమునందు యజ్ఞయాగాదివిధులు చూపఁబడినవి. జనసంఘమెట్లు జీవింపవలసినది యెట్లు కాలయాపనము చేయవలసినది, యెన్ని నియమముల నెట్లెట్లు పాటింపవలసినది యీ మున్నగు విషయములన్నిఁటిని తెలియఁజేయు పద్ధతి ధర్మసూత్రమునందుఁ గలదు. గృహ్యసూత్రమునందుఁ బుట్టినదిమొదలు గిట్టువఱకుఁ దలిదండ్రులు, సుతులు, సతులు, పతులు, మొదలగువారినెట్లు ప్రేమింపవలయునో యెవరెవరియెడల నెట్లెట్లు ప్రవర్తింపవలయునో యెవరెవరిని నెట్లు గౌరవింపవలయునో. యేకార్యములను జేయవలెనో మున్నగు గృహ్యధర్మవిషయము

లన్నింటిని బోధించువిధులుగలవు. ఇప్పటికిని గృహ్యసూత్రము ననుసరించి జాతకర్మము, వివాహము మున్నగు నిత్యనైమిత్తికకర్మములు గావింపఁబడుచున్నవి. ఇప్పుడు చెప్పఁబడినమూఁడు కక్ష్య (తరగతి) లుగా నుండు సూత్రములకుఁ దిరిగి యనేక శాఖలున్నవి. శ్రౌతసూత్రమందలి శాఖలలోనుండి "ఆశ్వలాయన, సాంఖ్యాయన, మశక, లాట్యాయన, ద్రాహ్యాయన, బౌధాయన, భారద్వాజ, ఆపస్తంబ, హిరణ్యకేశిన, కాత్యాయనములును, ధర్మసూత్రములోనున్న శాఖలలోనుండి "వాసిష్ఠగౌతమ, బౌధాయన, ఆపస్తంబములును, గృహ్యసూత్రశాఖలలోనుండి "సాంఖ్యాయన, ఆశ్వలాయన, పారస్కర, గోభిల, మనుపేరుగలవియు నెన్నఁదగినవి. శ్రౌతసూత్రములోని యాశ్వలాయనము, సాంఖ్యాయనము లను నీరెండు శాఖలు ఋగ్వేదములోనివి. మశక, లాట్యాయన, ద్రాహ్యాయనశాఖలు సామవేదములోనివి. బౌధాయన, భారద్వాజాపస్తంబ హిరణ్యకేశినములు కృష్ణయజుర్వేదములోనివి కాత్యాయనశాఖ, శుక్ల యజుర్వేదములోనిది. మశకమను శ్రౌతసూత్రమందు భిన్నభిన్న యజ్ఞముల మంత్ర సమూహములు వ్రాయఁబడినవి. బౌధాయనాది శ్రౌతసూత్రములందుఁ గృష్ణయజుర్వేదములోనున్న యజ్ఞములక్రమము వర్ణింపఁబడినది. ధర్మసూత్రములందు మానవధర్మసూత్రములే ప్రధానము

లైయుండెను. పూర్వకాలమందు దీనికి గొప్పగౌరవముండెడిది. ఈసూత్రము లిప్పుడుగన్పట్టవు. ఐనను వాసిష్ఠ, గౌతమ, ధర్మ సూత్రములందా సూత్రములలోని యే యనేకాంశము లెత్తి వ్రాయఁబడియున్నవో యవియన్నియు నిప్పుడుగూడఁ బ్రచారము లోనున్నవి. మానవయాజ్ఞవల్క్యాది సంహితల సముదాయ మంతయు నాధర్మసూత్రములోనుండియే యుద్భవించినది. వివా హోపనయన శ్రాద్ధాది సమయములందలి యాజ్ఞిక కర్మముల న్నియు గృహ్యసూత్రముల ననుసరించియే కావింపఁబడుచుం డును. శ్రౌతసూత్ర, ధర్మసూత్ర, గృహ్యసూత్రములను నీ మూడింటిని గలిపి కల్పసూత్రమని పిలిచెదరు. ఆపస్తంబుని కల్పసూత్ర మిప్పటికిని జిక్కుచున్నది. అద్దాని మొదటి ౨౪ భాగములందు శ్రౌత (యజ్ఞయాగాది) విషయమును, దరువాతి యిరువదాఱవ, యిరువదేడవభాగములందు గృహ్య సూత్రవిషయములును, ౨౮, ౨౯ వ భాగములందు ధర్మసూత్ర విషయములును గూర్పఁబడియున్నవి. దానిముప్పదవ (సులభ) సూత్రమునందు యజ్ఞమునకు వేదిక నెట్లు నిర్మింపవలసినదియు నావిధిఁజూపఁబడినవి. దీనివలనఁ బ్రాచీనకాలమందలి యార్యుల భూమితి (జామిట్రీ) విద్యయందలి నేర్పుగూడ విశదముగాగలదు

—(వ్యాకరణశాస్త్రము.)—

శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందము, జ్యోతిషములను, నీయాఱును, విద్యార్థుల శిక్షాక్రమము ననుసరించి వరుసగా నొకటితరువాత నొకటి వ్రాయఁబడుచున్నవి. కాని వాస్తవమునకు శిక్షతోఁగూడ ఛందస్సునకు, వ్యాకరణముతోఁగూడ నిరుక్తమునకు, గల్పముతోఁగూడ జ్యోతిషమునకు గొప్ప సంబంధముగలదు. ఈషడంగములలోఁ గ్రియాసిద్ధాంశము ను విచారించుటచే శిక్షయు, నోపపత్తిక విషయవిచారణముచే వ్యాకరణమును బ్రథమమందుఁ గావలసినయంగములు. ఈయంగములెల్లను వైజ్ఞానికవిచారముతోఁబరిపూర్ణములైయున్నవి. వ్యాకరణము, శబ్దముల ననుశాసించుటకు ద్వారరూపముగానుండును. అంతర్జగత్తునకు సంబంధించిన రాజ్యములోఁబ్రవేశించుటకు యోగశాస్త్రముద్వారరూపమైనట్లును, పతంజలిభగవానులవారిచేఁ "అథయోగానుశాసన" మ్మనిచెప్పఁబడి మొదలిడఁబడినట్లును, శబ్దబ్రహ్మరూపమగు స్థూలరాజ్యమునందు యావత్పదార్థములను గ్రహించుటకొఱకు వ్యాకరణశాస్త్రము వేదమునకు ద్వారరూపమైయున్నది. మఱియు దీనినిగూడఁబతంజలి మహర్షులవారు "అథశబ్దానుశాసన", మ్మని ప్రారంభించియున్నారు. శబ్దమయమగు సృష్టిజరుగుచున్నప్పుడు భావమునుండి వృత్తికిని, వృత్తినుండి శబ్దమునకు నుత్పత్తిగల్గుచున్నట్లే యంతర్జ

గత్తునుండి బహిర్జగత్తునందు శబ్దావిర్భావము గలుగుతటి శబ్దోత్పత్తిని జేయుశక్తి, పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరులను నామములతో, నాల్గుభేదములు గావింపబడినది. ఆప్రకారమే శాబ్దికసృష్టి లయమగుసమయమున సనఁగా శబ్దమంత్రరాజ్యమందుఁ బ్రవేశించినప్పుడు శబ్దమునుండియర్థము, నర్థమునుండి భావమును బుట్టుచున్నవి. సంస్కృతభాష, తననామమునకుఁ దగినట్లు సంస్కృతమును, దన సర్వాంగములందుఁ బూర్ణమైనందు వలన సమస్త విధముల నియమబద్ధమునై యున్నది. ఈకారణమును బట్టి సంస్కృతభాష కితరభాషలకంటె వ్యాకరణమావశ్యకమైయున్నది. వ్యాకరణమూలమున శబ్దముశుద్ధముగా వ్రాయఁబడినప్పుడును, జదువఁబడినప్పుడును మాత్రమే దానినుండి చక్కనియర్థముస్ఫురించుటవలన దుర్జ్ఞేయములగునభిప్రాయముల నెఱుఁగుటకు సహాయమగుచున్నది. వ్యాకరణమునకుఁ గల ప్రత్యేకప్రభావమేమన, జ్యోతిశ్శాస్త్రముతో సమానముగా మనుష్యుల వైదిక లౌకికకార్యములందు సంపూర్ణముగా సాహాయ్యముజేయుచుండును. ఈశాస్త్రములోని యనేక గ్రంథములు గొప్పవి లోపించిపోయినప్పటికి నేవో కొన్ని యమూల్యగ్రంథము లిప్పటికిని లభించుచున్నవి.

—○(నిరుక్త శాస్త్రము.)○—

తొలుత వ్యాకరణము వలన శబ్దార్థమెఱుంగఁబడుచున్నది. అటుతరువాత నిరుక్తశాస్త్రవిజ్ఞానమూలమున వేదములోని భావార్థము బోధపడుటకు సాహాయ్యము చేకూరుచున్నది. నిరుక్తశాస్త్రమునకుఁగూడ "నిఘంటు" వనుపేరుతో నంతర్విభాగమొకటి గలదు. నిఘంటుమూలమునఁ గేవలము వైదిక శబ్దజ్ఞానము తెలిసికొనుటకు సాహాయ్యముగాఁగలదు. ఈశాస్త్రమును "వేదకోశ" మనియుఁ జెప్పెదరు. వేదమందలి వర్ణనములనువిచారించినయెడలవానియందెన్నో రకముల భావములున్నట్లును, సృష్టిలోని త్రివిధపరిణామమునను సరించియాధ్యాత్మికాధి దైవికాధి భౌతికములను నీత్రివిధ భావములకుఁ గూడ వర్ణనమున్నట్లునుగనుపడుచున్నది. వీనినన్నిటియందునున్న యపరిమితజ్ఞానము,నిరుక్తశాస్త్రమునుజక్కగానెఱింగినచోఁబ్రాప్తించుచుండును. నిరుక్తవిజ్ఞానములోని సారమేమనఁగా, వ్యాకరణశాస్త్రము, శబ్దమును నిత్యమని తలంచినట్లే నిరుక్తశాస్త్రము భావమును నిత్యమని తలంచుచున్నదని తెల్లమగుచున్నది. వ్యాకరణ విజ్ఞానమూలమున నోంకారరూపములచే వేదమునకునిత్యత్వమున్నదని తెలియుచున్నది. నిరుక్తములోని యుత్కృష్ట విజ్ఞానము వలనఁగూడ భావమయమగు నధ్యాత్మస్వరూపమునకు నిత్యత్వము సిద్ధి

యగుచున్నది. దాన జ్ఞానమయమైన వేదమునకు నిత్యత్వము నిరూపింపఁబడినది. స్థూలమగు బహిర్జగత్తు మొదలుకొని సూక్ష్మాతిసూక్ష్మమగు నధ్యాత్మపదవివఱకు నన్నియుఁగూడ భావమయములే, సృష్టియొక్క యాది మధ్యాంతములను నీ మూఁడు దశలయందు నసహాయముచు, భావమయము నగు చేతన సత్తయొకటియే, సమానరూపముతోఁ వెలుఁగుచున్నది. దీనిం బట్టి భావముచేతనే జగము జనించినదని యెల్ల తెలుంగుల నంగీకరింపఁదగియున్నది. భావము ప్రధానమైనందువలన శబ్దావలంబనముతో భావరాజ్యమందలి యథార్థభూమిలోఁ బ్రవేశింపఁ జేయుటయే యీశాస్త్రముయొక్క ఫలితాంశము తేలును. పూర్వకాలమందు నిరుక్త శాస్త్ర మత్యంతము ప్రచారములో నుండెడిది. పూజ్యపాదులగు మహర్షులీశాస్త్రమును గూర్చి లెక్కలేని గొప్పగొప్ప గ్రంథములను రచించిరి. కానియిప్పు డనేకకారణములచే నాగ్రంథములనామములను గూడగ్రహింపుట మిక్కిలి దుష్కరమైపోయినది. "చతుర్వింశతిమత" మను పేరుగలగొప్పపుస్తకములోనియేభాగముస్థానస్థానమందును గనుపడుచున్నదో దానిని బఠించుటవలననే నిరుక్తశాస్త్రము యొక్క యలౌకికత్వమును, దాని యసామాన్యవిస్తార విషయమును భావించుటకు వీలగుచున్నది. ప్రస్తుతకాలమున నిరుక్త శాస్త్రములోని యొకానొక యల్పభాగము యాస్కమునిచే

రచింపఁబడిన "షడంగనిరుక్త" మనుపేరుగల గ్రంథముగంటఁ బడుచున్నది. అది ప్రాచీనమగు నిరుక్తమనెడి కంకాళముయొక్క (చర్మమాంసములు లేని యొడలి యెముకలగూటి) ప్రతిబింబము మాత్రమైయున్నది. వేదములందు లాఘవ గౌరవము లుండుట వలన నిరుక్తశాస్త్రముయొక్క పూర్ణసహాయము లేకుండ భావము బోధయగుట యసంభవము. పూజ్యపాదులగు మహర్షులచే జెప్పఁబడిన దర్శనశాస్త్రములందు లాఘవ గౌరవముల యాధిక్యమే ప్రకారముగా నున్నదో దానిని భాష్యముల సహాయము లేకుండ దార్శనికసూత్రములను దెలిసికొనుటకై ప్రయత్నించినట్టి పండితులే స్వయముగాఁగనిపెట్టఁ గల్గుదురు. వేదము, సమస్తదార్శనికతత్వమునకును, విజ్ఞానములకును ఖనియై యున్నది. ఈకారణముచేతవానియందలి లాఘవగౌరవ విచారము పరమావధిజెందుననుటలో సందేహమేమియు లేదు. వేదములలోని యీలాఘవగౌరవవిచార మెన్నోవిధముల విభజింపఁబడినది. మొదటిది త్రిభావాత్మకము ఇదియిదివరకే యిందుఁ జెప్పబడినది. రెండవది. సప్తవిజ్ఞానాత్మకము. దీనివర్ణనము సప్తదర్శన విషయమునందు సంగ్రహించిచెప్పఁబడును. యజుర్వేద మందిట్లున్నది.

యేతే పాశా వరుణ సప్తసప్త త్రేధా తిష్ఠన్తి విశతా రుశన్తః
సినన్తు సర్వేఽనృతం వదన్తం యస్సత్యవాద్యతితం సృజన్తు

ఈత్రివిధభావములే వరుసగా జీవుని త్రివిధసుఖముల యొక్కయు, త్రివిధ దుఃఖముల యొక్కయు ననుభవమునకు హేతువగుచున్నవి. మఱియుసప్తవిజ్ఞాన మయమగు సప్తదార్శనికభూమియే సాధకునకు ముక్తిపదము బొందించుటకై సప్తనియమములకు లోఁబడిన సోపానమైయున్నది. తదతిరిక్తమైన త్రిగుణభేదముచేతసత్త్వరజస్తమోగుణముల ననుసరించియుత్తమ మధ్యమాధమాధికార రహస్యముల భేదము వేదములందుండుటయవశ్యమవసరమైయున్నది. ఎందులకనఁగా, ఆభేదము గూడఁ త్రిగుణమయమగు విశ్వములో నంతర్వ్యాప్తమగు శబ్దబ్రహ్మమే. మెఱియుఁ గర్మోపాసనాజ్ఞానములను నిమూఁడు కాండములందే యంతర్యాగ, బహిర్యాగములను రెండువిధముల యాగములగుటగూడ సర్వమాన్యమై యున్నది.

"సర్వేవేదా అంతర్యాగపరా బహిర్యాగ పరాశ్చేతి"

(ఋగ్వేద భాష్యము)

వేదముయొక్క లాఘవ, గౌరవ, విచార విషయము నందు సాధకులెంత యధికముగా ననుసంధింపఁ గల్గుదురో యంత యతిశయముగానే దాని యనంతభావములలోని యలౌకికతాప్రభావము కంటఁబడునని ఫలితాంశము. ఈవేదోక్తమగు ననంతభావరాజ్యమును ప్రకాశపఱచుటకు నిరుక్తశాస్త్రము ముఖ్యాధారమైయున్నది.

—○(ఛందశ్శాస్త్రము.)○—

ఛందశ్శాస్త్రము కొంతవిలక్షణముగానేయుండు. శిక్షా శాస్త్రము స్వరసహాయముతో వైదికములగు కర్మకాండ యం దును, నుపాసనా కాండమునందును, సాహాయ్యమెట్లుచేయుచు న్నదో యట్లే యీఛందశ్శాస్త్రముగూడ ఛందస్సునందలి విజ్ఞానముయొక్క తోడ్పాటుతో నలౌకికశక్తులఁబ్రకటించి వైదిక జ్ఞానము విస్తరింపఁ జేయుటయందును గర్మసాఫల్యము గలి గించుటయందును, విశేషముగా నుపకరించుచున్నది. స్థూలరూప మునను, సాధకరూపమునను, ధ్వనితోఁగూడ నక్షరమున కెట్లు సంబంధము గల్గుచున్నదో యానియమము ననుసరించి శిక్షా శాస్త్రసంబంధము ఛందశ్శాస్త్రమునకుఁ గలదని యెఱుఁగఁ దగినది.స్వరముతోఁగూడినధ్వని,ధ్వనిమయముమువర్ణమయము నైన రెండుభావములతోఁగూడసంయుక్తమైయుండును.అయితేయంత ర్విభాగమువలనసార్థకమగుధ్వనియందు ఛాదస్సు సంతతము నిలి చియేయుండును. ముఖమునుండి యేశబ్దముచ్చరింపఁ బడుచు న్నదో, యది యేప్రకారముగా నవశ్యము స్వరమయ మగుచు న్నదో యట్లే యది యవశ్యముగానే ఛందోమయము గూడ నగును. స్వరములోని స్వతంత్రభాగములను విచారించుట మూలముననేప్రకారముగా స్వతంత్రశక్తులు మనుష్యుని యంతః కరణమందుఁ బ్రకటమగుచున్నవో యాప్రకారము స్వతంత్ర

మఱియు ఛందోమయము విశేష ప్రతిక్రియలలోని ప్రత్యేకశక్తుల మూలమున నింకొక క్రొత్తశక్తి జీవుని యంతఃకరణమందుఁ బ్రాదుర్భవించుచున్నది. ఛందస్సమూహముగూడ విశేష శక్తితోఁ గూడి యున్నందున ఛందోజ్ఞానమును బ్రకాశ పఱచుటకై వంద్యులగు మహర్షులీ ఛందశ్శాస్త్రమును రచించిరని తెలుచున్నది. శిక్షాశాస్త్రమూలమున హ్రస్వాదులు లేక షడ్జాది స్వరములు, శ్రుతులు, మూర్ఛనలు, రాగరాగిణీ సమూహములు స్వతంత్రముగాఁ దమతమ ప్రకృతిశక్తుల ననుసరించి శాంతము, కరుణ మొదలగు రసముల నుదయింపఁ జేయుచున్నట్లే స్వతంత్రములైన ఛందస్సమూహములుగూడఁ దమతమ స్వతంత్రములైన ప్రకృతిశక్తుల ననుసరించి స్వతంత్రభావములను బుట్టించి వైదికక్రియలోని యేదో విలక్షణమైన కార్యమందే యాసక్తి గలుగునట్లు చేయుచున్నవి. ఈకారణమువలన స్వతంత్రమైన ఛందస్సు స్వతంత్రకార్యమునం దక్కఱకు వచ్చుచుండును. వేద, శాస్త్రములం దీరీతిగా ఛందోవిషయమును గూర్చి లిఖింపఁబడినది.

> త్రిష్టుభా భవత స్సేంద్రియత్వాయ గాయత్ర్యా త్విష్టకృత
> స్సం యాజ్యేకుర్వీత తేజస్కామో బ్రహ్మవర్చస్కామస్తేజో వై
> బ్రహ్మవర్చః గాయత్రీ తేజస్వీ బ్రహ్మవర్చస్వీ భవతి య ఏవం
> విద్వాన్ గాయత్ర్యౌకురుతే ఉష్ణిహావాయుష్కామః కుర్వీత

స్సులు సాధారణముగా వ్యవహారమునందుపయోగపడుచున్నవి. వృత్తము, మాత్రావృత్తము లను నీ రెండుభేదములు లౌకిక చ్ఛందస్సులోనివి. గురు, లఘు, స్వర సంఖ్యానియమము ననుసరించి వృత్తమును, కేవలము మాత్రానియమము ననుస రించి మాత్రావృత్తము ను ఛందస్సుయొక్క రచనమైయున్నది. లౌకికచ్ఛందస్సుయొక్క యెన్నిగ్రంథము లిప్పుడు ప్రచలితము లైనవో వానిలోనుండి పింగలాచార్యునిచే రచింపబడిన "ఛందోగ్రంథమును, ఛందోమంజరియు" బహుతనముగా ప్రసిద్ధికెక్కినవి. లౌకికచ్ఛందస్సున కనేక భేదములును, గావ్య శాస్త్రములలో దాని కంతులేని మాధుర్యమున్నను ఆప్త ప్రమాణములనుబట్టి విచారించినచో వైదికచ్ఛందస్సునందే యాధ్యాత్మికశక్తి యున్నదని నిశ్చయ మయినది. ఋగ్వేదీయ ప్రతిశాఖాగ్రంథములోని శేషాంశమునందు వైదికచ్ఛందో విషయమై యెన్నో యధ్యాయములున్నవి. సామవేదాంతర్గత మైన నిదానసూత్రమునందుఁగూడ ఛందస్సునుగూర్చి విచా రింపఁబడినది ఎన్నో బ్రాహ్మణములలోఁగూడ ఛందోరహస్య వర్ణనములు గన్పట్టుచున్నవి.

—(*) జ్యోతిషశాస్త్రము (*)—

సమష్టి, వ్యష్టి రూపములతో బ్రహ్మాండరూపియైన యీ ప్రపంచమును బిండరూపియైన ప్రతిమనుష్యుని దేహా

మును నేకత్వసంబంధము గలవి. ఈ కారణముంబట్టి బాహ్యబ్రహ్మాండమున దేవియున్నవో యాదేవతలు, భూతములు, గ్రహములు నక్షత్రములు, మొదలగు వాని కేంద్రము లన్నియు నీ దేహమందున్న ట్లార్య శాస్త్రములందు వర్ణించి యున్నారు.

> "దేహేస్మిన్వర్తతే మేరు,స్సప్తద్వీప సమన్వితః
> సరితస్సాగరాశ్శైలాః క్షేత్రాణి క్షేత్రపాలకాః॥
> ఋషయోమునయస్సర్వే! నక్షత్రాణి గ్రహాస్తథా
> పుణ్యతీర్థాని పీఠాని వర్తంతే పీఠదేవతాః" ఇత్యాది
>
> [శివసంహిత]

ఇట్టి సిద్ధాంతమే పాశ్చాత్య పండితులచేతఁగూడఁజేయఁ బడినది. మొత్తముమీఁద మనుష్యుఁ డనంతమైన యాకాశమును వ్యాపించిన సౌరజగత్తున కొకయల్పమైన ప్రతికృతి (మచ్చు) గా నున్నాఁడు. సౌరజగత్తులోఁగూడ నిట్లేకత్వసంబంధ ముండుటవలన సౌరజగత్తుననుసరించి దానియందు బరివర్తన మగుట యుక్తియుక్తమై యున్నది. ప్రాకృతికమగు నంతర్రాజ్యములోని మూలశక్తి, చేతనరూపము జడరూపములను రెండుభాగములందు విభాగింపఁ బడినట్లే ప్రతికృతిలోని బహిశ్శక్తియుఁగూడ సమరూపము, విషమరూపములను రెండు భాగములందు విభజింపఁబడినది. ఈ రెండురీతులుగానున్న సమ, విషమములచేఁ దాడితమగు శక్తిమూలమున రెండుప్రకా

నెమిలులకు సిగయుఁ, పాములకు మణులు, శిరస్సునఁ దనరారుచున్నట్లే వేదాంగములగు శాస్త్రములకు జ్యోతిశ్శాస్త్ర ముత్తమాంగమై విరాజిల్లుచున్నది వేదములు యజ్ఞము కొఱకుఁ బ్రవర్తిల్లినవి. యజ్ఞమో కాలముననుసరించి ప్రవర్తిల్లుచుచుండును. జ్యోతిషముకాలనిర్ణయమునుగావించెడిశాస్త్రము. ఈ శాస్త్ర మెఱింగినవాఁడే యజ్ఞముల గుర్తెఱింగి చేయఁ జాలును.

విచారింపఁగా సృష్టికి మూలకారణరూపియుఁ, గారణ బ్రహ్మయునగు విశ్వకర్త సృష్టికతీతుఁడై యున్నవాఁడు. కాని కార్యబ్రహ్మరూపియైన యీ ప్రాకృతిక బ్రహ్మాండము దేశకాలములవలనఁ బరిచ్ఛిన్నమై యున్నది. మఱియుఁ గర్మముతోఁ గూడఁ గాలమునకు సంబంధమున్న కారణముచేతఁ గర్మమును గాలమున కధీనమైన దానిగా గ్రహింపవలసి యుండును. కానఁ గాల జ్ఞానమెఱింగి చేసినకార్యములే సఫలములగును. జ్యోతిషము కాలస్వరూపమును జెప్పునది. మఱియు దాని యుత్తరాంగమగు ఫలితజ్యోతిషము, కాలములో నిమిడియున్న రహస్యములను దెలియఁ బఱచునదియైయున్నది. దీనింబట్టి వేదములోని కర్మకాండమునకు జ్యోతిశ్శాస్త్రముతోఁ మిక్కిలి దృఢసంబంధమున్నట్లు తెలియుచున్నది. ఎందులకన, కర్మము కాలాధీనమై నప్పుడు కర్మకాండము గూడ జ్యోతిశ్శాస్త్రమున

కధీనముగా నుండుట శ్రేయస్కరముగాఁ గలదు. ప్రస్తుత కాలమునం దీజ్యోతిశ్శాస్త్రమునకుఁ బట్టిన క్షీణదశగూడ మన యార్యుల సదాచారమునకుఁ గర్మకాండమునకును హాని గల్గించు ప్రధానకారణమైనది. గణితజ్యోతిషమువలన బాహ్య జగత్తునకు సంబంధించిన గ్రహములయొక్కయు, నక్షత్రముల యొక్కయు మార్పును, కాలవిభాగమును నిర్ణయింపఁబడు చున్నది. ఇంక ఫలితజ్యోతిషమూలమున గ్రహములు నక్షత్ర ములు మున్నగువానిగతుల సహాయముతోఁ జగత్తుయొక్కయు, జగమునకు సంబంధించిన మానవసృష్టి యొక్కయు మనుష్యులయొక్కయు నాంతరిక పరివర్తనములు నిర్ణయింపఁ బడుచున్నవి. జ్యోతిశ్శాస్త్రములోని యీ రెండంగములును మానవసంతానమునకు మహోపకారకములు. జ్యోతిషగ్రంథ ములం దీశాస్త్రమునకు సర్వాతిశయావశ్యకతయు, సర్వజీవ కల్యాణకారితయు, సర్వశాస్త్రప్రధానతయు వర్ణింపఁబడి యున్నది. ఇది విచారశీలురగు మనుజుల కతిశయోక్తిగా నుండ నేరదు. తొలుత జ్యోతిశ్శాస్త్రములోఁ బ్రధానములైన యార్ష గ్రంథములనేకములు లోపించిపోయెను. విచారించిచూచినచోఁ నితరములగు వేదాంగములకంటె నీ వేదాంగగ్రంథము లిప్పటికి నెక్కువగాఁ జిక్కుచున్నవి, కాని ప్రాచీన ప్రధానములగు

సిద్ధాంతగ్రంథములు జాలవఱకు లోపించినవి. రెండవది. ఈ శాస్త్రమునకు సంస్కారము చాలకాలమునుండి జరిగి యుండక లేదు. ఈశాస్త్రమునకు సంబంధ మాధిభౌతికసృష్టితో నుండుటం బట్టి ప్రకృతియొక్క స్వాభావికమును, త్రిగుణాత్మకము నగు చేష్ట ననుసరించి గ్రహములు మున్నగువాని గతులయందుం గూడ వయసగాఁ బరివర్తనమగుట స్వతస్సిద్ధమై యున్నది. ప్రతి శతాబ్దియందు గ్రహనక్షత్రముల గతులలో విపర్యయము గలుగుట సంభవించును. అట్టిదోషము దూరీకరించుటకు రెండుపాయములుగలవు. (౧) యోగదృష్టిసహాయము. (దీనివిషయము యోగదర్శనమునఁ దృతీయాధ్యాయములోఁ జక్కఁగా జెప్పఁబడినది.) (౨) లౌకికబుద్ధిమూలమున యంత్రాలయ నిర్మాణ పూర్వకమగు దృగ్గణితపు సహాయము. మొదటిదగు యోగదృష్టిసహాయ మీకాలములో బొత్తుగా లేదనియే చెప్పవచ్చును. మొట్టమొదట మనయార్యజాతియందే జ్యోతిశాస్త్రము పుట్టినది. ఇందు సందియముగూడఁ గలదా? లేదు. ఎందులకనఁగా ఇది వేదాంగమై యున్నది. మఱియుఁ బరంపరగా నీ శాస్త్రజ్ఞానము మన భరతఖండమునుండియే యితర దేశములకు వ్యాపించియున్నది. ఇప్పుడుద్యమశీలురగు పాశ్చాత్యజాతుల వారిందు విశేషోన్నతిని జూపియున్నారు. పాశ్చాత్యపండిత ప్రకాండు లీ సమయమున జ్యోతిష యంత్రాలయములను

స్థాపించెడి విషయములోను, దృగ్గణితపుసహాయమువలన గణిత జ్యోతిషమును సంస్కరించు విషయములోను మిక్కిలి వృద్ధిని బొందియున్నారు. వారిగణితము ప్రత్యక్షముగా ఫలప్రదమగుటకుఁ బ్రారంభించినది. ఆర్యజాతియం దనేక విప్లవములు, ననేక దురదృష్ట స్థితులు గలిగిన కారణముచేతఁ గొన్ని శతాబ్దులనుండి గణితజ్యోతిషమునకు సారణీసంస్కారము జరిగియుండలేదు. ఈ కారణముచేత భరతవర్షమందు జ్యోతిష యంత్రాలయములను స్థాపించి వానిమూలమున మన ప్రాచీన గ్రంథములయుఁ బాశ్చాత్యజాతులవారి నవీన దృగ్గణిత శైలి యొక్కయు సహాయముతో నీశాస్త్రము వృద్ధిజెందుటకుఁ బ్రయత్నించినచోఁ దప్పక ఫలప్రదముగాఁ గలదు. నేఁటికాలమున, జ్యోతిశ్శాస్త్రతత్వము నెఱుంగకపోవుటచే, ఫలితజ్యోతిష యాథార్థ్యమునందే మిక్కిలి సందేహములు గలుగుచున్నవి.

—○(ఫలితజ్యోతిషము సత్యమా? కాదా?)○—

కర్మమూలముననే జీవులకు సుఖదుఃఖములు గలుగుచున్న ప్పుడుజడగ్రహసంబంధ మొక దానిని బెట్టి జన్మపత్రికను వ్రాసి గృహస్థులను సుఖదుఃఖము లనెడి చిక్కులలోఁ జిక్కించుట యెందులకు? ఇట్లుచేయుటయన్నివిధములను నింద్యమైయున్నది. అను ముసుగు విశేషము లనేకములు గల్గుచున్నవి. అందువలన నీవిషయములు విచారింపఁదగినవి. గ్రహములుజడములా?

కావా? యనువిషయమును విచారింపవలసిన యవసరమిప్పట్టినఁ గన్పట్టను. అట్లయినను హిందూశాస్త్రముల మార్మిక సిద్ధాంతముల నెఱింగెడిబుద్ధిమంతులు జడపదార్థము నిష్క్రియ మనియు నత్తెఱి నీ భువనమం దెన్ని జడపదార్థములు కార్యములను జేయుచున్నట్లు కనుపడుచున్నవో వానిలో నేదో యొక చేతనసత్త యవశ్యముండితీరుననియు దానిమూలముననే దానికి నిశ్చితమైన కార్యములు జరుగుచుండుననియుఁ దప్పక యంగీకరింపఁగలరు. ప్రకృతి జడము. అట్లయినను దానియందుఁ జేతనస్వరూపమగు పరమాత్మ యుండుటచేతనే యా ప్రకృతి నియమబద్ధములగు కార్యములను గావింప సమర్థమగుచున్నది. అట్లు గానిచో సంఘగతిగాఁ గార్యములు జరుగును. మఱియు సృష్టి, స్థితి, ప్రలయముల ధారాప్రవాహము క్రమముగా నుండనేరదు. ఎట్లనఁగా, క్రమపరివర్తనమును, గార్యపరంపరయుఁ జైతన్యశక్తి యొక్క యునికినే సూచించుచున్నవి. ప్రకృతిలోఁ బరమాత్మ యుండనిచో సృష్టిపరాయణ యగు ప్రకృతి యెల్లప్పుడు సృష్టినే కావించుచుండెడిది; ఎప్పటికినిఁ ప్రలయము గాకుండెడిది; ఒకవేళ నేదోరీతిగాఁ బ్రలయము గలుగుట సంభవించినను నవిచ్ఛిన్నముగాఁ బ్రలయమే యుండెడిది. అందుఁ బరివర్తనము గలుగఁజాలదు. ఏలయన, జడశక్తి బల మంధబలము. దానియందు భావాంతరముగాని క్రమము

గానియుండఁజాలదు. ధూమశకటము (రైలు)యొక్క ప్రవర్తక (ఇంజన్) ముందు బండిని లాగెడి బలమున్నది. కాని చేతన రూపియైన చోదకుఁడు (డ్రైవరు) లేనిచో నా ప్రవర్తకము లాగుచునే యుండును. ఒకప్పుడుగూడ నా ధూమశకటము నిలువఁజాలదు. ఇట్లే యన్ని విషయములందును గ్రహింపవలయును. మఱియు నిట్టి విశ్వాసము మీఁదనే హిందూశాస్త్రములలో దైవీమహిమ ప్రతిష్ఠింపఁ బడినది. అనఁగా నెన్ని జడ పదార్థములు గలవో వానికన్నిఁటికిఁ జాలకములు (నడిపెడివి) ప్రత్యేక ప్రత్యేకముగాఁ జేతన శక్తులు కల్పింపఁబడినవి. ఈ శక్తులే దేవతలని యనఁబడుచున్నవి. అట్టి సంచాలనకారిణి యగు చేతనశక్తి మూలమున జడపదార్థములందుఁ జక్కఁగా నియమితములగు కార్యములు జరుగుచున్నవి. అట్లు లేనిచోఁ బ్రకృతి కేకార్యమునందుఁగూడ నియమము లేకుండనుండును. ఈ శక్తులన్నియు భగవచ్ఛక్తియే యని యవశ్య మెఱుంగవలెను. ఎందులకన. అతనిశక్తిగాక జడ, చేతనాత్మకమైన జగమునందు మఱియొక శక్తియుండదుగదా. ఏది సమస్త ప్రపంచమును రక్షించి నియమితక్రియలయందు సంచరింపఁ జేయుఁగలదో యట్టి భగవచ్ఛక్తియే జడపదార్థములో జడశక్తి రూపముగాను, మనుష్యులలో మానవీయ వివిధశక్తిరూపము గాను, దైవలోకమునందును, గ్రహాదికమునందును దైవత

రూపముగానో యాసురరూపముగానో, జ్ఞానరాజ్యములో నార్షశక్తిరూపముగాను, మఱియు నాధిభౌతిక ప్రకృతిలోఁ పైతృకశక్తి రూపముగాను బ్రకాశించుచున్నది. జలములోపల నే చేతనశక్తి యుండుటచేత విశ్వప్రకృతిలో నంతర్భూతమగు జలసంబంధముగల రస మెల్లయెడల మిక్కిలి చక్కఁగా నక్కఱకు వచ్చుచున్నదో దానికి "వరుణదేవుఁ" డని పేరు. వాయువునం దే చేతనశక్తి యుండుటచేత బ్రహ్మాండమును వ్యాపించెడి వాయువుమూలమున జీవులకుఁ బ్రాణరక్షణ మగుచున్నదో దానికి "పవనదేవుఁ" డని నామము. ఇట్లే భూమియం దే చేతనశక్తి యుండుటచేత నది వసుంధరయు, సుజలయు, సుఫలయు, సస్యశ్యామలయునై సర్వ ప్రపంచమం దలి జీవులను రక్షింపఁ జాలుచున్నదో దానికి "పృథ్వీమాత" యని నామధేయము. ఇట్లే యితరగ్రహములందుఁ గూడ నెఱుఁగవలెను. అనఁగా నాయాగ్రహములలోఁ జేతనశక్తి యుండుటచేతనే వానిలో నున్న జీవుల సంరక్షణమగును. అట్లు లేనిచోఁ గానేరదు. ఇదియే యాస్తికములగు హిందూశాస్త్రముల సిద్ధాంతము. దీనినింతవఱకుఁ బాశ్చాత్య పండితులు గుర్తెఱింగి యుండలేదు. ఏలయనఁగా, వారిదృష్టిస్థూలపదార్థములపై బద్ధమైయుండును. అంతర్దృష్టిగాని, యోగదృష్టిగాని వారికి లేనేలేదు. మఱియు భారతఖండమునకుఁ బట్టిన దురదృష్టము వలన మన హిందువుల

సాంతతియందుఁ గూడ నీజ్ఞానము దినదినము క్షీణించిపోవు చున్నది. ఇప్పు డీ గ్రహములతో నుపగ్రహములతో జీవుల కెట్టి సంబంధమున్నదో యది దెలుపఁబడును.

భౌతికజగత్తు (స్థూలప్రపంచము) సూక్ష్మముయొక్క విస్తారరూపమైనందువలన సూక్ష్మశక్తి ఘనీభావమే స్థూలశక్తి రూపముగాఁ బ్రకటమగుచున్నది. ఇట్టిసిద్ధాంతము పాశ్చాత్యుల చేతఁగూడఁ జేయఁబడినది. అనంతమును, శూన్యమునగు నాకాశములో విరాట్పురుషుని గర్భమం దనంతకోటిగ్రహములు నుపగ్రహములు, సూర్యచంద్రాదులు, నక్షత్రములు మున్నగు నవి తమతమ కక్ష్యలయందు నియతముగాఁ దిరుగుచుండుటలోఁ గూడ నీవిశ్వవ్యాపినియైనశక్తియే పనిజేయుచున్నది. ఒక్కొక్క గ్రహముయొక్కయు, నుపగ్రహముయొక్కయు లోపల నాకర్షణ వికర్షణములనెడి పరస్పరవిరుద్ధశక్తులు రెండున్నవి. ఆకర్షణశక్తిమూలమునఁ బదార్థములు పరస్పర మాకర్షింపఁబడుచున్నవి. వికర్షణశక్తిమూలమునఁబరస్పరము విడివడిపోవుచున్నవి. వీనిలోనొకదానివలనఁగాని యొకదాని యుద్రేకమువలననేకాని ప్రపంచమురక్షింపఁబడఁజాలదు. స్థితిదశ, రెండుశక్తులసామంజస్య ఫలమేయైయున్నది. అందువలనగ్రహములలోఁబరస్పరమాకర్షణ వికర్షణములుగలవని సిద్ధాంతమైనది. గ్రహములు, నుపగ్రహములును బరస్పర మాకర్షణవికర్షణములు గావించుచున్నప్పు

డవానిలోనున్న జీవులపైఁగూడ నాయాకర్షణముయొక్క కాని, వికర్షణముయొక్క కాని క్రియల ప్రభావము గలుగఁగలదు. ఇందు సందియమేమియులేదు. పృథివీగ్రహమునకు మధ్యాకర్షణ శక్తి గలదనియు, దానిమూలమున సమస్తజీవులను పృథ్వీమాత యాకర్షించుచున్నదనియు, నందఱెఱింగినదియే. భూమి, యొక మిక్కిలి గొప్పయయస్కాంత(సూదంటురాయి) మనితలఁపుడు. దీనిశక్తి యుత్తరపువైపునుండి ప్రసరించుచుండును. ఇట్లేయితర ములగు గ్రహములలోను, నుపగ్రహములలోను, మఱియు జ్యోతిషమునకు సంబంధించిన వివిధగ్రహాదులలోను దెలిసి కొందురుగాక. ప్రకృతిలోపల నండమువొదలుకొని బ్రహ్మాం డమువఱకు నేదిగూడ నీయాకర్షణ వికర్షణ శృంఖలనుండి తప్పించుకొనినదిలేదు. ఎందులకనఁగా? మూలమగు మహాకర్షణ శక్తి సర్వశక్తిసంపన్నుండగు భగవంతుఁడైయున్నవాఁడు. ఈ పరమాత్మ, తనవైపునకీసర్వప్రపంచము నాకర్షించుచున్నాఁడు. ఇందువలననేకదా "హరి, కృష్ణ" నామములు గలిగినవి. అతని మహాకర్షణమే ప్రపంచమందొకచో మధ్యాకర్షణముగాను, మఱియొకచోఁ జుంబకాకర్షణముగాను వేఱొకచో నాకర్షణ వికర్షణములు మున్నగురూపములుగాను బ్రచారములోనున్నది. ఈస్థూలమగు నాకర్షణవికర్షణములే సూక్ష్మరాజ్యము (మనో రాజ్యము) లోనికివచ్చి రాగద్వేషరూపముగామాఱుచుండును.

ఎందాఁక జీవుఁడు ప్రకృతికి సంబంధించిన యాకర్షణ, వికర్షణ ములలో నుండునో యందాఁక నతనికి జీవత్వమును, వైషయిక భావమును గలిగి యుండును. ఎత్తఱి జీవుఁడు ప్రాకృతిక సమస్తాకర్షణ వికర్షణముల మూలమందు భగవానుని సర్వశక్త్యాత్మకమగు మహాకర్షణశక్తిని ననుభవించునో యప్పుడే సంసారమందు విరక్తిని, బొంది భక్తిమార్గ మవలంబించి దానిమూలమున ముక్తుఁడు గాఁగలఁడు. ఈ తత్వమంతయు భక్తిశాస్త్రమునకు సంబంధించినదగుటంబట్టి భక్తిని గూర్చి వ్రాయుస్థలమందుఁ జూపఁగలము. దీనింబట్టి గ్రహములు, నుపగ్రహములు నాఱియు జ్యోతిర్మండలమం దుండు సూర్యుఁడు, చంద్రుఁడు, మొదలగువాని నన్నిఁటితో జీవమాత్రమున కాకర్షణవికర్షణసంబంధము ప్రాకృతికరూపముగాఁ గలిగియున్నదని సిద్ధాంతమైనది. ఈ యాకర్షణ వికర్షణముల తారతమ్యము గ్రహోపగ్రహముల కక్షలలో వానివానియునికి తారతమ్యము ననుసరించినదై యుండును. దీనిని దృష్టాంతరూపముగాఁ దెలిపెదము. చంద్రునితోడ భూమికిని భూమిలో నున్న యెల్ల జీవులకు నాకర్షణ సంబంధము గలదు. ఈ యాకర్షణ మెల్లప్పుడున్నను బూర్ణిమాదినమందుఁ జంద్రుఁడు మిక్కిలి దగ్గరగా నుండుటచేత నత్యంత మధికమగుచున్నది.

దానివలన సముద్రజల ముప్పొంగును. మనుష్యుల శరీరము నందును మనస్సునందును భావాంతరము గలుగును. ఈవిషయ మందు తెలిసికొనదగినదియే సుమీ. స్థూలాకర్షణము శరీరముపై నగును. అందువలనఁ బున్నమనాఁ డుపవాస వ్రతాదులను గావింపవలసినదిగా మహర్షులచే వ్రాయఁబడినది. అట్లుగానిచో రసాధిక్య యుక్తమగు శరీరముపై నాకర్షణ మున్నందు వలన మానసిక క్షేమ, చాంచల్యము, మున్నగునవి పూర్ణిమాదిన మందు స్వభావముగానే కలుగుచున్నది. ఇందుకొఱకే యధికా కర్షణప్రభావము చిత్తముపైఁబడి దాని కవనతి గలుగకుండు నట్లు వ్రతము, నియమము, భగవద్ధ్యానము మున్నగు విధు లా పున్నమనాఁడు నెరవేర్పవలసినదిగా ఋషులచే విధింపఁ బడినవి. ఇట్లే యితరములగు గ్రహోపగ్రహములతోఁ గూడ నాకర్షణ సంబంధము గలదని తెలియవలెను. ఇఁకఁ గర్మ విషయమును గూర్చి విచారింపఁబడుచున్నది.

మనుష్యుని శరీరము ప్రారబ్ధకర్మమును బట్టియే పుట్టు చున్నది. పూర్వజన్మములలోఁ జేసిన కర్మములలో నుండి బలవత్తరమును, ఫలోన్ముఖమునగు కర్మము, ప్రారబ్ధమై జీవునకు స్థూలదేహము గల్గించుచున్నది. ప్రారబ్ధకర్మము ననుసరించియే నరునకుఁ దండ్రియుఁ దల్లియు సంభవించుచుందురు. జాత్యా

యుర్భోగాదులన్నియుఁ బ్రారబ్ధ కర్మముచేఁ గలిగిన ఫలములై యున్నవి. యోగదర్శనమం దిట్లు వ్రాయఁబడియున్నది.

"సతిమూలే తద్విపాకో జాత్యాయుర్భోగాః"

ప్రారబ్ధకర్మము మూలమందుండుటవలన బ్రాహ్మణ క్షత్రియాది జాతియు, ఆయువు, భోగములును, దాని పరిణామ రూపముగాఁ గలుగుచున్నవి. ఎప్పుడు కర్మమునకు సంబంధము శరీరముతోనైనదో మఱియు నెప్పుడు గ్రహములకుఁ గూడఁ బ్రాకృతికమగు నాకర్షణ వికర్షణ సంబంధము దేహముతో నైనదో యప్పుడు ప్రారబ్ధకర్మము ననుసరించి జనుని జనన సమయమందు గ్రహములయు, నుపగ్రహములయు స్థితి సమము గానో విషమముగానో కాఁగలదు. సందియ మిందేమియు లేదు. ఎవని ప్రారబ్ధకర్మ మెట్లున్నదో వాని జన్మసమయమందు గ్రహోపగ్రహముల యనుకూల స్థితియో, ప్రతికూల స్థితియో చక్కఁగా వాని కర్మసంబంధము ననుసరించి నభోమార్గమం దుండఁగలదు. మఱియు నాకర్షణ వికర్షణ ప్రభావముగూడ నిట్లే యుండఁగలదు. ఇందు సందేహములేదు. అందువలన నెవరు కేవలము కర్మమును మాత్రమే యొప్పుకొని గ్రహోప గ్రహముల సంబంధమును ద్రోసిరాజందురో వారు ప్రమాద వశులై యున్నారు. ఎందులకనఁగా, కర్మమునే యనుసరించి జీవులతోఁ బ్రాకృతికమగు నాకర్షణ వికర్షణ సంబంధము గల్గిన

గ్రహోపగ్రహస్థితి, పుట్టినదిమొదలు గిట్టువఱకు నుండఁగలదు. వెండియుఁ గర్మపరివర్తనము ననుసరించి యా గ్రహోపగ్రహములస్థితియుండును, ప్రభావములుండును, మార్పులగుచుండును. ఎత్తఱిఁ గార్తాంతికులు గ్రహోపగ్రహ విషయము గణితవిద్యామూలమున సర్వము నెఱుంగఁ జాలుచున్నారో యత్తఱి నేగ్రహ మెచ్చట నున్నందువలన నేకర్మము ప్రబలమో, యేది దుర్బలమో యీ విషయముగూడ వారు వచింపఁ జాలుదురు. ఇందు సందేహము లేదు. ఎందులకనఁగా? కర్మముతోఁ గాయమునకుఁ, గాయముతో గ్రహములకు సంబంధమున్నది. ఇఁక నిప్పుడు గ్రహశాంతి కేమిప్రయోజనమున్నదో యేమిసంబంధమున్నదో యది దెల్పఁబడుచున్నది.

కర్మము నష్టముగాకపోయినను గూడ మంచిపనివలనఁ జెడ్డపని యణఁగఁ ద్రొక్కఁబడునను విషయము విజ్ఞానసిద్ధమైనది. అందువలన నేమనుష్యునికైన నేప్రారబ్ధకర్మమో యే చేయుచున్న ప్రబలకర్మమో చెడ్డదైనప్పుడు వాని గ్రహము గూడ నా కర్మము ననుసరించి మందముగా నుండఁగలదు. అనఁగా నేస్థానము దా గ్రహము వాని కర్మము ననుసరించి యుండునో యాస్థానమునుండి వాని శరీరముమీఁదనో మనముపైననో యాకర్షణ వికర్షణకార్యములు మందముగా నగుచుండును. ఇప్పుడు చెడ్డకర్మము నణఁగించెడి నేయనుష్ఠానమైన

నేక్రియయైన యున్నట్లైతే చెడ్డకర్మము నణఁగించినందువలన దాని గ్రహముగూడ శాంతిని బొందఁగలదనుమాట దప్పక పాటింపఁ దగినది. అనఁగా మందమగు కర్మము ననుసరించి యే గ్రహమున కాకర్షణవికర్షణప్రభావ మశుభముగా నుండునో యది చక్కఁబడఁగలదు. ఇదియే గ్రహశాంతితత్వము. ఫలిత జ్యోతిషమందలి యీ తత్వ మెఱుంగఁజాలక యజ్ఞులగు జనులు విశేషముగాఁ గోలాహలముఁజేయుచున్నారు. మఱియు వారు పాండిత్యాభిమానముచే నున్మత్తులై గ్రహముల నామములలోని ధాత్వర్థములను విపరీతము గావించి యేమేమో చేసివేయుచున్నారు. కాని పండితులై విచారించిన యెడల యథార్థతత్వము విదితముకాఁగలదు. వెండియు వేదోక్త మగు నా శాంతిపాఠమునకుఁ గాని, శాంతిక్రియలకుఁ గాని యున్న చక్కని తాత్పర్యము మనోహరముగా నుండఁగలదు. అథర్వవేదమం దిట్లు వ్రాయఁబడినది.

"శన్నో గ్రహాశ్చాంద్ర మసాశ్శాదిత్యాశ్చ రాహుణా"

"శన్నో మిత్ర శ్శం వరుణ శ్శం వివస్వాన్"

"ఆరేవతీచాశ్వయుజౌ భగంను ఆమేరయింభరణ్యా ఆవహన్తు"

గ్రహములు, సూర్యుఁడు, చంద్రుఁడు, రాహువును నాకు శాంతిప్రదాతలగుదురుగాక. మిత్రుఁడు, వరుణుఁడు, వివస్వంతుఁ డును నాకు శుభమును గల్గింతురుగాక. రేవతి, అశ్వని, భరణి

మున్నగునవి నానావిధైశ్వర్యకథనము లొసంగునుగాక. ఇటువంటి యనేక శాంతిమూలకమంత్రములు వేదమునందు లభించుచున్నవి. ఇట్లే యద్దేవతనుగురించి గూడ శాంతిగలదు. అద్దేవత దైవీజగత్తునకుఁ దామసిక శక్తులై యున్నది. ఏప్రకారముగా గ్రహములకు స్వాభావికసంబంధము జీవులతోఁగూడ నున్నదో యాప్రకార మా సర్వతామసిక శక్తుల సంబంధము తామసికకార్యసహితప్రకృతికిఁగూడ నున్నది. ఏలయనఁగా, రెండుగూడఁ దామసికములైనందునఁ బ్రాకృతికసంబంధమగును. అందువలన మనుష్యుని ప్రారబ్ధకర్మముగాని, బలవత్తరమగు క్రియమాణకార్యముగాని యసత్తైనచో (దామసికమైనచో) నా సర్వశక్తులును మనుష్యునిపై నత్యాచారములఁ జేయఁజాలును. ఈ యత్యాచారములకుశాంతి గ్రహశాంతివలె దివ్యమగు సాత్త్వికకర్మమునో, యనుష్ఠానమునోఁ చేసినందువలనఁ గాఁగలదు. ఎందులకనఁగా, ఇతఃపూర్వము వచింపఁబడిన విజ్ఞానానుసారముగా మంచికర్మవలనఁ జెడ్డకర్మ మణఁగును. చెడ్డకర్మమణఁగినందునఁ దామసికశక్తుల ప్రభావము జీవులపైఁబడఁజాలదు. ఇట్లద్దేవతా పిశాచాదులకుఁగూడ శాంతి వేదమునందు వ్రాయఁబడినది.

"నతద్రక్షాంసి నపిశాచాశ్చరన్తి దేవానామోజః ప్రథమజం హ్యేతత్ యోబిభర్తి దాక్షాయణం హిరణ్యం సదేవేషుకృణుతే దీర్ఘమాయుస్సమనుష్యేషు కృణుతే దీర్ఘమాయుః"

ఎవరు సువర్ణమును ధరించుచున్నారో వారిని రాక్షసులుగాని, పిశాచములుగాని పట్టఁజాలవు. ఈ సువర్ణము దేవతల మొదట్టి తేజమైయున్నది. ఈ "దాక్షాయణతేజము" నెవరు ధరింతురో వ్వారు దేవలోకమందును, మనుష్య లోకమందును వేయేల సకల ప్రదేశములందుఁగూడ దీర్ఘాయుష్మంతులు గాఁగలరు. ఇప్పు డీసర్వతామసిక కర్మములను దూరీకరించుటకై యేసాత్వికానుష్ఠానము గాఁదగి యున్నదో యద్దానిని జేయువారు లేకున్నప్పటికి నాచేయువారలును వంచకులో ధూర్తులో, స్వార్థపరులో, బందిపోటు దొంగలో యైనప్పటికి నీ దోషము శాస్త్రము మీఁదికి రాఁజాలదు. ప్రస్తుతకాలమందుఁ గ్రియాకాండము జేయించెడి వంచకుల దృష్టాంతములను విశేషముగాఁ జూపి శాస్త్రమును ఖండించుచున్నారు. ఇది సర్వవిధముల వారి ప్రమాదమై యున్నది. ప్రపంచమందు నాస్తికులున్నప్పటికిఁగూడఁ బరమేశ్వరుని యాస్తిక్యము నష్టముగానేరదు. వాని సత్త యట్లేనిల్చియుండును. కాఁబట్టి క్రియకుఁగాని, యనుష్ఠానమునకుఁగాని, ఫలము మంచిదిగాకపోయినను, వంచకులు ప్రపంచమును లూటీజేసి మ్రింగుచున్నప్పుడును శాస్త్రములను ద్రోసివేయక యామోసగాండ్రనుబట్టి శిక్షింపవలయును. వారిని సంఘమునుండి బహిష్కరింపవలెను. మఱియు మంచి పురోహితుల నేర్పాటు జేసికొనవలెను.

ఇదియే కర్తవ్యము. ఇట్టి వంచకుల దోషము మఱచియొకశాస్త్రముపై వేయుట బుద్ధిమంతుని లక్షణముగాని మంచి యాలోచనము గాని కానేరదు.

ఇట్లే ఫలితజ్యోతిషములోని జన్మపత్రిక మున్నగువాని ఫలములు సరిగా ననుభవములోనికి రాకపోవచ్చును. దీనిచే ఫలితజ్యోతిష మసత్యముగాఁ జాలదు. ఇట్టి సిద్ధాంత మొనర్చుటయు లేనిపోని కోలాహలమునుబుట్టించి మనుష్యుల మానసములం దజ్ఞాన ప్రభావము పడవేయుటయు భౌతిక ప్రపంచమునందుమహాపాపముసుమీ. గ్రహోపగ్రహములతో జీవునకు నట్లే ధర్మమునకు నేసంబంధమున్నదో యది యిదివఱకే చెప్పఁబడినది. దానిని విచారించిన యెడల ఫలితజ్యోతిష మందలి సత్యత బోధపడఁగలదు. ఇప్పుడు విచారణీయాంశ మేమనఁగా, గ్రహముల యాకర్షణమును, గర్మముతో నానికిఁ గల సంబంధమును జక్కఁగా నున్నప్పుడు జన్మపత్రికయందుఁ బొరపాటు రాఁగూడదుగదా. ఇఁకెందులకిప్పుడు జన్మపత్రిక యసత్య మగుచున్నదనునది. దానియందుఁ బొరపాటు బడుట కెన్నియో కారణములున్నవి. అవిచూపఁబడుచున్నవి. మొదటి కారణమేమన? నేఁటికాలమున జ్యోతిశ్శాస్త్ర మెఱింగిన యోగ్యులే మిక్కిలి తక్కువగా నున్నారు. సమర్థులుగాని పండితులవలన నిట్లు జన్మపత్రము వ్రాయించినమీఁదఁ బ్రమా

దముతే నైతీరును. మఱియు జన్మపత్రము శోకపత్రము గాఁగలదు. సందియ మిందెందులకు? ఇఁక జన్మపత్రిక వ్రాయు వారి మూర్ఖతాదోషము ఫలితదోషమున కంటఁగట్టఁగూడదు. ధూర్తులు వంచకులునగు కొందఱు జ్యోతిషజ్ఞానమనుమిషతో డబ్బు సంపాదించినట్లయితే యిప్పు డింతమాత్రముచే ఫలిత జ్యోతిషశాస్త్ర మసత్యము గానేరదు, చేయఁదగినపనియేమన, ఆవంచకుల నందఱిని బహిష్కరించి శాస్త్రమును యథార్థ విద్వాంసునకు హస్తగత మొనరించి వారిచే సర్వకార్యముల జేయింపవలెను. రెండవకారణ మేమన, జన్మకాలమం దేహోరలో నేగడియలో, నేవిగడియలో, నేలిప్తలో, నేవిలిప్తలో బాల కుఁడు భూమిపైఁ బడుచున్నాఁడో దానిని గృహస్థులు చక్కఁగా విచారించి చూడరు. కొన్ని కారణములవలన రెండు మూఁడు నిమిషము లటునిటు హెచ్చుతచ్చులయినచో గ్రహ ముల స్థానములయందు మిక్కిలి మార్పులు గలుగుచున్నవను నను, మఱియు నీ భ్రమయుక్తమైన సమయము ననుసరించి జన్మపత్రము వ్రాయఁబడుటవలనను, జన్మపత్ర మసత్యమగు చున్నది. ఈదోషము గృహస్థులది. ఫలితజ్యోతిషముది గాదు. మూఁడు నాల్గు కారణములు దొలుతనే చెప్పఁబడినవి. ఎట్లంటి రేని (మూఁడవకారణము) జ్యోతిషశాస్త్రములోని చాలగ్రంథ

ములు లోపించి పోయినవి. మఱియు లెక్క (గణితము)గూడఁ దప్పుచున్నది. (నాల్గవకారణము) ప్రాకృతికమగు పరివర్తనము ననుసరించి గ్రహములగతిలోఁగూడఁ బరివర్తనమైనది. దీనిని జక్కఁగాఁ దెలిసికొనవలయునని యిచ్ఛ యున్నచో యోగ శక్తిసాహాయ్యమో, దృగ్గణిత సాహాయ్యమో కావలయును. ఆ రెండుశక్తులు నేఁటికాలమునందు లేవు. కాఁబట్టి ఫలితజ్యోతిష ముపై దోషమారోపింపక దానిని సంస్కరింపవలయును. ధనవంతులగువారు. వ్యర్థముగా రూపాయలను వ్యయపరచక యిట్టికార్యమునం దుపయోగింపవలెను. యంత్రాలయములు మున్నగునవి స్థాపింపవలయును. పాండిత్యగర్వగర్వితులగు వారు తమ మెదడును, శాస్త్రమును బీకిపారవేయుటయందుగా వమ్ముచేయక శాస్త్రమున కిప్పుడు పట్టిన దుర్దశలను దొలఁ గించి యీ శాస్త్రము చక్కఁబడు పనియందు వినియోగింప వలెను. ఇట్లుచేసినయెడల భారతదేశభాగ్యము సుప్రసన్నము గాఁగలదు. మఱియు జన్మపత్రముగూడ శోకపత్రముగాక యథార్థజన్మపత్రము గాఁగలదు.

అపౌరుషేయంబగు వేదమునందలి గంభీరార్థము నెఱుంగుటకై ప్రకారముగా నాఱువేదాంగముల తత్వనిర్ణయమును, దాని సమ్యక్పరిజ్ఞాన మత్యంతావశ్యకములైనవి. సందేహామిందుగా లేదు. ఈ షడంగములను జక్కఁగా గుర్తెఱుంగనియెడల వేద

పారావారమునందుఁ బ్రవేశించుట యసంభవమగును. ప్రాచీన కాలమందీ షడంగములును సమానరూపముగా నుత్తమకీర్తిని బోధింపఁబడుచుండెడివి. ఇందు మన వైదికజ్ఞానలాభము గలిగించుటయందుఁ బ్రజలు సమర్థులైయుండిరి. ఇప్పుడీ షడంగముల లోని మంచిగ్రంథములు దఱుచుగాఁ జిక్కుటయే లేదు. వీని యథావచ్ఛిక్ష వేదార్థబోధ కుపయోగపడకుండుటవలన నీ సను యమునను నిలిచియున్న వేదములుగూడ మర్మైనము లగుచు న్నవి. పైనఁజెప్పఁబడిన షట్శాస్త్రములు వేదముల కంగము లని చెప్పఁబడును. మఱియు వైదికములగు సప్తదర్శనశాస్త్ర ములు వేదమున కుపాంగములని వ్యవహరింపఁబడును. వేదాం గములమూలమున వేదబహిస్స్వరూపము, వేదములోని క్రియాశక్తి, తత్క్రియాశక్తితోఁగూడ సూక్ష్మరాజ్యసంబంధ మును జూపించి వైదికజ్ఞానమును గల్గించుటయందుఁ దోడ్పాటు గాఁగలదు. మఱియు వేదోపాంగములు జిజ్ఞాసుని యంత ర్రాజ్యమును బరిశుద్ధమొనర్చి వాని బుద్ధితత్త్వమున కున్నతి గలిగించుచు నతనికి వేదోదితమగు నాధ్యాత్మికజ్ఞానలాభము చేకూర్చును. వేదాంగములను బఠింపకుండ వేదమందుఁ బ్రవే శించుట యసంభవము.

శిక్షాశాస్త్రము, స్థూలము, నక్షరమయము నైన వేద మందలి స్థూలశక్తిని నున్ననున్నట్లుగాఁ బ్రకాశపరచెడి క్రమ

మును శైలినిజూపించి యా వేదముయొక్క యథార్థస్వరూపమును బ్రకటించుటయందుఁ బరిపూర్ణముగా సహాయమొనర్చుచున్నది.

కల్పశాస్త్రము వేదోక్తమగు క్రియాకలాపముయొక్క రహస్యమును, వైదిక కర్మకాండమునందలి సక్రమపద్ధతిని నేర్పి వైదిక క్రియాశక్తికిఁ బూర్ణత్వమును గల్గించుచున్నది.

వ్యాకరణశాస్త్రము, వేదోక్తమగు నక్షరయోజనా యోజనాక్రమమును, యోజనాక్రమముచే నక్షరార్థనిర్ణయమును గావించి వేదములోఁ బ్రవేశించుటకు ద్వారముఁ దెలుచుచున్నది.

నిరుక్తశాస్త్రము, వేదోక్తశబ్దములవలన వేదసమ్మతములగు రహస్యములను జూపి శబ్దసహాయముతో ననాదియు, ననంతము, నలౌకికమునగు భావరాజ్యములో జిజ్ఞాసుని బ్రవేశింపఁజేయుచున్నది.

ఛందశ్శాస్త్రము, సాధారణముగా వేదమయములగు ఋక్కులలో నియంతర్నిహితమగు దైవీశక్తిజాడఁ గనుఁగొని దాని మూలమున దైవీకార్యములను గ్రహించుటకు శక్తిఁ జూపించి దానిని బ్రయోగించుటకు దైవీమార్గమును గన్పరచుచున్నది.

జ్యోతిషశాస్త్రము సాధకునకు జగదాధారరూపియగు కాలముయొక్క స్వరూపజ్ఞానమొనరించి కాలసేవారీతిఁ గన్పరచుచు నా వేదోక్తసాధనామలందు సఫలీకృత మనోరథుఁడగు యోగ్యతను గల్గించుచున్నది.

ఈ కారణమునుబట్టియే వేదములోని యీ యాఱంగములు లేకుండఁబూర్ణాధికారప్రాప్తియు వేదపారావారములోఁ బ్రవేశింపఁదలఁచుటయు దురాశామాత్రములని తెలిసికొందురుగాక.

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేనమార్గేణ మహీంమహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినోభవంతు॥

శ్రీచివుకుల అప్పయ్యశాస్త్రిచే రచింపఁబడిన
వేదవేదాంగచంద్రిక యను గ్రంథము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

శికిందాబాద్:—శ్రీబాలాత్రిపురసుందరీ ముద్రాలయమున ముద్రితము.

శ్రీగర్గభాగవతము

(మహాకవిశిరోమణి చివుకుల అప్పయ్యశాస్త్రి విరచితము.)

శ్రీకృష్ణుని గురువగు శ్రీగర్గాచార్యులవారిచే సంస్కృతమునందు రచింపఁబడిన గర్గసంహిత కిది యాంధ్రీకరణము. ఇందు శ్రీభాగవత, శ్రీదేవీభాగవత, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మవైవర్తాది పురాణము లందులేని యనేక మనోహరకథలు గలవు. ఆంధ్రసాహిత్యపరిషత్, భారతి, త్రిలింగ, హిందూబాంధవి, గోలకొండ, మొదలగు ఆంధ్రపత్రికలును, పండిత కవిచంద్రులును ప్రశంసించియున్నారు. నెల్లూరు జిల్లాబోర్డు, వంగోలుతాలూకాబోర్డులవారు గ్రంథాలయముల నిమిత్తమై యంగీకరించి గ్రహించియున్నవారు. ప్రతిమనుజుఁడును జదువఁదగిన గ్రంథరత్నము. క్రొత్తది. ఇందుఁ బారాయణయోగ్యమగు శ్రీకృష్ణదండకముఁ గలదు. మద్రాస్ టెక్స్టుబుక్కు-కమిటీచే అంగీకరింపఁ బడినది.

దాదాపు ౭౦౦ పేజీలు గ్లేజు, రాయల్. వెల 3-0-0

కవిపండితుల యభిప్రాయములు.

విద్వత్కవిచంద్రులగు బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిలవారు. కడియము 8-11-26

ప్రాచీనకవుల శైలిగలిగి నిర్దుష్టమై మనోజ్ఞముగా నున్నయది... సర్వదా భగవంతుఁడు మీకిట్టి మహోత్కృష్ట గ్రంథరచనకుఁ బ్రోత్సాహకుఁడై యశోభివృద్ధి కరుఁడగుఁగాక.

కావ్యస్థలి శ్రీస్థానాపతి బిరుదాంకితులును

రామాయణ భారత బ్రహ్మసంపుటాది ద్వ్యనేక గ్రంథకర్తలునగు

బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు.

మహాకవిశిరోమణీ!

కడప 7-11-1926

మీరుపంపిన శ్రీగ్రంథరాజము చేరినది. దానింగాంచి సంతసమందితిని. సర్వాంశములందలి తాత్పర్యములం గ్రహించితిని. శ్రీకృష్ణదివ్యచరిత్రామృతమును గ్రోలి పరమానంద భరితస్వాంతుండనైతిని.... మీ యాంధ్రకవిత్వము గంగాప్రవాహమువలె మనోజ్ఞముగ నున్నది. శైలి సులభతరమై సర్వజన సుబోధకముగా నున్నది. పద్యములెల్ల సహృదయ హృద్యములై యింపొసగుచున్నవి. ఏవిధమునం జూచినను మీకవిత్వము ప్రాచీనమహాకవుల కవిత్వమునువోలె పవిత్రమై మనోహరమై నిర్మలమై సొంపుగ దగియున్నవి. ఈకాలమున నిట్టి సద్గ్రంథముల నెవరును పురాణములు వ్రాయువారరుదుగ నున్నవారు. పరమభక్తిం బాల్యమునుండి యీమహోత్తర పురాణగాథలు చెవింగించి యుత్తమ కృతులల్లితిరి... పరిశీలించిచూడ మీరుప్రాచీనకవుల పంక్తిలో వ్రాయందగినవారని త్రికరణశుద్ధిగా వచించుచున్నవాడను. శ్రీకృష్ణపరమాత్మకృతిం జెలంగించి పరమేశ్వరాంకిత మొనర్చి మీజన్మమును సార్థకముగం జేసికొంటిరి. మిమ్ముల నుదాహరణముగాం గొని కవులిట్టి సద్గ్రంథముల విరచింతురుగాక. ఈ పురాణరత్నము మీయశస్సును దశదిశలనింపి తెలుంగు భాషను విఖ్యాతిగాంచ తేజరిల్లుచు మిమ్ముల నలరింపం

జేయునుగాక. భగవంతుఁడు శ్రీకృష్ణపరమాత్మ కరుణానీరధి మీ కాయురారోగ్యములఁ బ్రసాదించి యిట్టి గ్రంథరత్నముల నింకను జేయు బుద్ధిఁబుట్టించి మిమ్ముఁగాపాడుగాకయని సాంద్ర భక్తిని శ్రీపరాత్పరుం బ్రార్థించుచున్నవాఁడను. కవిలోకము మీకు "మహాకవిశిరోమణి" యను బిరుదము నొసంగి గౌరవించుగాక.

ఈబిరుదము జనగాం పౌరపండిత మహాసభలోఁ గూడ దృఢపఱుపఁబడి యొసంగఁబడినది.

అష్టావధాని అల్లాడి జగన్నాథశాస్త్రి బి. ఎ. ఎల్. టి.
రాజాస్ హైస్కూల్ హెడ్ మాస్టర్ వేంకటగిరిటౌన్.

1. శ్రీమాతయు సురనేతయు । కామేశ్వరి యంబయిష్ట కామసులిడుతన్
శ్రీచచ్చివుకుల కులాబ్ధి । సోమున కప్పయ్యశాస్త్రి శుభనామునకున్ ॥

2. సమ్మతి నంబ న్నొనత సారకవిత్వ ఘనత్వ సంపదా
ఢ్యమును తమ్మరన్ జివుకు లాబ్ధి భవాప్పయ పూర్ణచంద్రభా
గ్యమ్మను నాంధ్రవాక్ప్రియత మాభరణమ్మను గర్గసంహితా
ఖ్యమ్మగు గర్గభాగవత మారవి తారయశమ్ము శమ్మిడన్.

3. వినుమా శుకవిజ్ఞానం । బునచో తనభాగవతము ముదమిడుచుండన్
వినుమీ శుకవిజ్ఞానం । బున నూతనభాగవతము ముదమిడుగాదే॥

4. ఆర్యా! మీదగు గోపికావిరహ రాధాకృష్ణ వైవాహ మా
ధుర్యంబున్ ఖలదైత్యనాశచయ ప్రద్యుమ్నాఖిలాశా జయ
క్రౌర్యంబున్ బ్రతిఖండ మిత్తునిభమై రాజిల్ల శృంగార స
ద్వీర్యంబుల్స్మరియింపఁ జేయవె బుధుల్వేగ నప్పయ్యనన్!

5. భాగవత కవినాథ! మీపాదములకు । సద్ధిరాజునకిడెడు సర్ఘ్యంబుమాడ్కి
బద్యపంచకమిదె భక్తి వ్రాసిపంపి । నాఁడ సన్మిత్రమగు జగన్నాథశాస్త్రి॥